గత వారంరోజుల పై వెలుగులు (ఆదివారం)

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-3-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 34, పేజీలు : 12 వెల : 6.50


జకార్తాలో భారీ అగ్నిప్రమాదం 16 మంది దుర్మరణం

పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ అరెస్టుకు రంగం సిద్ధం

5లో

# పకడ్బందీగా 'దిశ' అమలు

## అత్యాచారాల నిందితులను వెంటనే అదుపులోకి..

## కఠిన శిక్షలు పడేవిధంగా 'దిశ' పరిధిలో విచారణ

## కేసుల పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు: సిఎం జగన్



**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా రక్షణకు భద్రతకు మరింత పకడ్బందీ దిశ చట్ట పరిధిలో కేసుల విచారణ చేపట్టనున్నారు.నిందితులను తక్షణం అరెస్ట్ చేయడంతో పాటు వారి విచారణను దిశచట్ట తరహాలో జరపనున్నారు.నేరస్తులపై వెంటనే చర్యలు తీసుకునేందుకు వేగవంతంగా కచ్చితమైన సాక్ష్యాధారాలు, ఇతర అంశాలతో ఎఫ్ఐఆర్‌లు, చార్జీషీట్లు ఫైల్ చేస్తారు. బాలికలు, యువతులు విధిగా దిశ యాప్‌ను తమ స్మార్ట్ ఫోన్లల్లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని తీసుకునేందుకు ఎపి ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. ఇప్పటికే ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం, అవగాహన సదస్సుల నిర్వాహణతో సుమారు రెండు కోట్ల వరకు స్మార్ట్ ఫోన్ యాప్ డౌన్‌లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు.

మహిళలకు రక్షణ కల్పించే దిశలో ఈ యాప్‌ను దాదాపు స్మార్ట్ ఫోన్ అక్కచెల్లెమ్మలు డౌన్‌లోడ్ చేసుకునే విధంగా విధిగా ప్రతిపాఠశాల,కళాశాలపై, ఆపై విద్యాసంస్థలతో పాటుగా, బస్‌స్టాప్‌లు,కీలక కూడళ్ళ,మార్కెటింగ్ సెంటరుల్లో ప్రత్యేక పోలీసు బృందాల ద్వారా చర్యలు చేపట్టాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.వర్కింగ్ ఉమెన్ నుంచి మాల్స్ పనిచేసే సెల్స్‌గరల్స్,భవన ఇతర కార్మికరంగాల్లో వున్న మహిళలకు,చిరు వ్యాపారాలు చేసే స్త్రీలకు దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని నిర్ణయించింది.ఎస్ఓఎస్ గురించి వివరించాలని నిర్ణయించింది. ఇతర మహిళా రక్షణ సదుపాయాల వివరించాలని సిఎం ఆదేశాల మేరకు చర్యలు చేపట్టింది.ఈ అంశంపై పోలీసు, స్త్రీ సంక్షేమశాఖ, సిఎంవో అధికారయంత్రాంగం అందించిన వివరాలను అనుసరించి అక్క చెల్లెమ్మల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసారు.తమ ప్రభుత్వం స్త్రీల పక్షపాత ప్రభుత్వమని,వారి రక్షణ కల్పించే విషయంలో రాజీపడేప్రస్తావనే లేదన్నారు. ఎపిమహిళ దేశానికే ఆదర్శవంతంగానిలిచే విధంగా ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందన్నారు. దిశ యాప్ మొబైల్‌యాప్‌లో ఉంటే చాలు, అక్క చెల్లెమ్మలకు అనుక్షణ ఓ అన్నయ్య తోడు ఉన్నట్లేనని వ్యాఖ్యానించారు. సిఎం జగన్ మాట్లాడుతూ దిశ పరిధిలో కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా కోర్టులు ఏర్పాటు చేయాలనుకుంటున్నామన్నారు. ఇప్పటికే ఇందుకోసం గౌరవనీయ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపేందుకు సిఎం జగన్ ఆదేశాలు మేరకు చర్యలు తీసుకున్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణాలో దిశ అనే యువతి దారుణంగా అత్యాచారానికి గురై, హత్య గురైన సందర్భంలో అటువంటి పరిస్థితి మన రాష్ట్రంలో చోటుచేసుకోకూడదనుకున్నామన్నారు. ఆ ఉద్దేశంతోనే దిశ చట్టం చేసామన్నారు. ఇది కేంద్ర,రాష్ట్రల పరిధిలోని

≫2



### డయాఫ్రం వాల్ మరమ్మతు

# ఈ సీజన్‌లోనే చేపడతాం

## పోలవరంలో మంత్రి అంబటి

**పోలవరం, మార్చి 5, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు అతి ముఖ్యమైన డయాఫ్రమ్ వాల్ పారదర్శకంగా అక్కడక్కడ మాత్రమే పోయిందని డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్ నిపుణులు తేల్చి చెప్పారని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.

ఆదివారం ప్రాజెక్టులోని డయాఫ్రమ్ వాల్ పనులను ఆయన పరిశీలించారు.అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ డయాఫ్రమ్ వాల్ గత వరదలకు ఎంత వరుకు పోయింది,లేక మొత్తం పోయిందా అనే విషయాన్ని ప్రజలు ఆసక్తికరంగా చూస్తున్నారని వారికి సామాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు.400 వందల కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన డయాఫ్రం వాల్ వల్ల 2 వేల కోట్లు నష్టం జరిగిందన్నారు. వరద సమయంలో ఎగువ,దిగువ కాపర్ డ్యాం పనులు పూర్తి చేయకుండా డయాఫ్రమ్ వాల్ కట్టడం వల్ల ఇంత నష్టం జరిగిందన్నారు.వరదల సమయంలో నీటిని దిగువకు కాపర్ డ్యాం ద్వారా తరలించే ప్రయత్నంలో డయాఫ్రం వాల్ ప్రాంతం వద్ద గుంతలు పడి ఇసుక,సమాగ్రీ అంతా కొట్టుకుపోయిందని దీని వల్ల 2 వేల కోట్లు నష్టం జరిగిందన్నారు.ఇదంతా గత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పిదమేనన్నారు.

ఈ సీజన్‌లో డయాఫ్రం వాల్ పనులు మొదలు పెట్టి ప్రతిష్టాత్మకంగా చేపడతామన్నారు.ఈ పనులకు ఇప్పటికే 48 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసర ఉండగా 28 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలించడం జరిగిందని అన్నారు.డయాఫ్రం వాల్ గ్యాప్ 2లో నాలుగు చోట్ల దెబ్బ తిన్నా ఎంత ఖర్చు అవుతుందో ఇప్పటి రేట్లును బట్టి చెప్పలేమని ఎస్టిమేషన్ వేస్తారని అది త్వరలో చెబుతామన్నారు.ఈఎంసీ పి నారాయణరెడ్డి,ఇఇ ఆదిరెడ్డి ఉన్నారు.

# 30,137 ఎకరాల చుక్కల భూములకు విముక్తి

## నిషిద్ధ జాబితానుండి తొలగింపు

### ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** నిషిద్ధ జాబితా నుంచి 30,137 చుక్కల భూములను తొలగిస్తూ ఎపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి రెవెన్యూశాఖ ఉత్తర్వులను గెజిట్ రూపంలో ఇచ్చింది.పల్నాడు జిల్లాలోని 30,137 ఎకరాల చుక్కల భూముల నిషిద్ధ జాబితా 22(1)(ఇ) నుంచి రాష్ట్ర ప్రభుతం తప్పించింది. గతంలో ఈ భూములన్ని నిషిద్ధ జాబితా పరిధిలోకి చేర్చారు.వీటితో పాటు కొన్ని ప్రభుత్వ దేవాదాయ,వక్ఫ్,సీలింగ్,ఎసైన్‌మెంట్ ల్యాండ్ సీలింగ్ భూములను ఆయా కేటగిరిల్లో కాకుండా (1),(ఇ)లో చేర్చారు.ఈ మేరకు గతంలో ఇచ్చిన జీవో సవరిస్తూ ఇప్పుడు గెజిట్‌ను విడుదల చేసారు.ఇందులో ఉన్న ప్రకారం 30,137.69 ఎకరాల చుక్కల భూములను నిషిద్ధ జాబితాలోని 1(ఇ) కేటగిరి నుంచి తప్పిస్తున్నట్లు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వం పల్నాడు జిల్లా కలెక్టరు నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి ఈ ఉత్తర్వులను ఇస్తున్నట్లు తెలిపారు.(1)(బీ)లోని 4,892.22 ఎకరాలు (1),(సి)లోని 12869.44 ఎకరాలు (1),(సి)లోని 9.80 ఎకరాలు, (1),(డి)లోని 86.76 ఎకరాలు,(1),(డి)లోని 86.76 ఎకరాలను వాటి కేటగిరిని అనుసరించి ప్రభుత్వ,ఎసైన్డ్,వక్ఫ్/ దేవాదాయ ల్యాండ్ సీలింగ్ భూముల పరిధిలోనికి తీసుకువచ్చారు. ఒక జిల్లాలో ఒకేసారి 30వేల ఎకరాలకుపైగా నిషేధిత భూముల జాబితా నుంచి తొలిగించడం చర్చనీయాంశంగామారింది. త్వరలో గుంటూరు జిల్లాలో ఉన్న చుక్కల భూములకుకుడా ఉత్వర్వులు వెలువడే అవకాశం ఉంది.

# వరంగల్లులో మహిళా కానిస్టేబుల్ అనుమానాస్పద మృతి

**వరంగల్ క్రైం ప్రభాతవార్త 05:** మహబూబాబాద్ పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న మౌనిక ఆదివారం తన స్వగృహంలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన ఉమ్మడి జిల్లాలో పోలీస్ శాఖలో కలకలం సృష్టించింది. నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేణు రావు కాలనీ తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడంపై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తన కూతురు ఆత్మ హత్య చేసుకునేంత పిరికిది కాదని తన చావుకు కారణమైన తన భర్త శ్రీధర్ ఓ ఫైనాన్సర్ అని మౌనిక చావు వెనక ఏదో బలమైన కారణం ఉందని పోలీసులు విచారణ జరిపి నిందుతునపై కఠిన చర్యలు తీపుకోవాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసిన మట్టెవాడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని విచారణ అనంతరం శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# తీరు మార్చుకోండి..



- నిరంకుశ పాలన వైపు వెళ్లడం మంచిదికాదు..
- సమాఖ్య స్ఫూర్తికి ప్రమాదం తెస్తున్న గవర్నర్లు
- విపక్షాలను వేధిస్తున్న దర్యాప్తు సంస్థలు
- ఫెడరలిజానికి వ్యతిరేకంగా కేంద్రం చర్యలు
- ప్రధాని మోడీకి ప్రధాన విపక్షాల ఉమ్మడిలేఖ
- కెసిఆర్, మమత, కేజ్రీవాల్, భగవంత్, తేజస్వి, ఫరూక్, శరద్, ఉద్ధవ్, అఖిలేష్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** ప్రతిపక్ష పార్టీల నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను పచ్చిగా దుర్వినియోగ పరచడం, భారతదేశం ప్రజాస్వామ్య నుంచి నిరంకుశ పాలన దిశగా పరిణామం చెందుతున్నట్లుగా అనిపిస్తోందని ప్రతిపక్ష పార్టీల నేతలు, విపక్షాలకు చెందిన ఆయారాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం ఇంకా ప్రజాస్వామిక విలువలను పాటించేదేశమేనని ప్రధాని నరేంద్రమోడీ అంగీకరిస్తానని తాము నమ్ముతున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ప్రధాని నరేంద్రమోడీకి ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలు సంయుక్త లేఖ రాశారు. బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు,తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు,పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత,ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు,పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆర్‌జేడీ నేత,బిహార్ డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్, జమ్మూకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత,మాజీ కేంద్ర మంత్రి ఫరూఖ్ అబ్దుల్లా, ఎన్‌సీపి అధినేత,మాజీ కేంద్ర మంత్రి శరద్ పవార్, శివసేన (యుబిటీ) పార్టీ నేత,మాజీ సిఎం ఉద్ధవ్ ఠాక్రే, సమాజ్‌వాద్ పార్టీ అధినేత, మాజీ సిఎం అఖిలేష్ యాదవ్ ఉమ్మడిగా నాలుగు పేజీల లేఖ నాలుగు పేజీల లేఖరాశారు. ఆలేఖలో రాజ్యాంగబద్ధమైన గవర్నర్ కార్యాలయాలను,కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరుస్తూ ఎన్నికలక్షేత్రానికి వెలుపల తలపడటాన్ని తీవ్రంగా ఖండిస్తు

≫6

## 'ఇప్పటం'లో పర్యటించిన నాదెండ్ల

### ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు పరామర్శ

**తాడేపల్లి, మార్చి 5,ప్రభాతవార్త :** సిఎం జగన్మోహనరెడ్డి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని జనసేన పిఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆదివారం సాయంత్రం ఇప్పటం గ్రామంలో జనసేన పార్టీ నేతలతో కలసి గ్రామ వీధుల్లో కలియ తిరిగారు.ఈ సందర్భంగా ఇళ్ల కూల్చివేతల్లో నష్టపోయిన బాధితులను వివరాలు అడిగి తెలుసుకునానరు.ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రజలు శోకంలో ఉంటే సైకో జగన్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విమర్శించారు. కావాలని సమస్య సృష్టించి రాక్షసానందంతో బతికే వ్యక్తి జగన్ అని అన్నారు.ఒక ఇంట్లో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ, మరోచోట పెళ్లి పెట్టుకున్న ఇంటిని కూలగొట్టారని అన్నారు. పాత మార్కింగ్ సమయంలో స్వచ్ఛందంగా ప్రజలే ప్రహరీ పడగొట్టుకున్నారని ఇప్పుడు కాల్వలు దాటి కొత్త మార్కింగ్

≫2

## వైజాగ్ సమ్మిట్ అంతా

# జగన్నాటకమే

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్

**పీలేరు, మార్చి 5 ప్రభాతవార్త:** గత రెండు రోజులు క్రితం వైజాగ్‌లో జరిగిన పారిశ్రామిక వేత్తల (సమ్మిట్) అంతా జగన్నాటకమేనని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా పీలేరులో ప్రవేశించి పీలేరులో జరిగిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరాచకాలకు అడ్డాగా మారిందని, గుండాగిరి, దౌర్జన్యాలతో కాలం గడుపుతున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రజలను మభ్యపెట్టడానికి ఎన్నికలు సమీపిస్తున్న విషయాన్ని గ్రహించి పారిశ్రామిక వేత్తల కాళ్ల పట్టుకుని ఇండస్ట్రీయల్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి సభ ఏర్పాటుచేయడం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆక్రమించుకున్న భూములు రేట్లు పెంచుకోవడానికే అదేవిధంగా సొంత కంపెనీలు అభివద్ధి చేసుకోవడానికి ఎత్తుగడ వేసి పారిశ్రామిక వేత్తల సభను నిర్వహించడం చూస్తే రాష్ట్ర ప్రజలను ఎంతమోసం చేస్తున్నారో గ్రహించవచ్చునని లోకేష్ అలన్నారు. టిడిపి హయాంలో రాష్ట్రంలో బడా కంపెనీలు ప్రారంభిస్తే వైఎస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉన్న కంపెనీలను తరిమివేయడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రత కల్పిస్తున్న గల్లా కంపెనీలను సైతం అనేక ఇబ్బందులకు గురిచేసి రాష్ట్రం నుంచి తరిమివేయడం కూడా ఆయన చేస్తున్న అరాచకాలకు చిరునామా అని ఆయన అన్నారు.

టిడిపి పరిపాలనలో విదేశాల నుంచి వివిధ రకాల పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి రాష్ట్రంలో ఇండస్ట్రీల్ కంపెనీలను ప్రారంభించిన ఘనత గత టిడిపిదే అనిఆయన గుర్తుచేశారు. రాబోయే ఎన్నికలలో టిడిపి విజయఢంకా మోగించడం ఖాయం అని తిరిగి రాష్ట్రంలో పేద ప్రజలకు కూడు, గుడ్డతో పాటు ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత కల్పించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

≫2

# మోడీ వల్లే విద్యాసంస్కరణలు

### వినూత్న మార్పులు తెచ్చిన ఘనత ప్రధానిదే

### రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం జరగడంలేదు

### -కేంద్రమంత్రి లోకనాథన్ మురుగన్



మీడియా సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతున్న దృశ్యం

**నెల్లూరు మార్చి 5, ప్రభాతవార్త:** ఏ దేశంలోని విధంగా మన దేశంలో విద్యారంగంలో వినూత్నంగా, పెనుమార్పులను తీసుకొచ్చిన ఘనత ఒక్క ప్రధానమంత్రి నరేంద్రమోడీకే దక్కుతుందని కేంద్ర పశుసంవర్ధక, మత్స్య, సమాచార ప్రసార శాఖామాత్యులు లోకనాథన్ మురుగన్ కొనియాడారు. ఆదివారం రూరల్ నియోజకవర్గం గాంధీనగర్ రోడ్డులో ఉన్న బిజెపి నాయకుడు, ఎమ్మెల్సీ వాకాటి.నారాయణరెడ్డి నివాసానికి లోకనాథన్ విచ్చేశారు. ఆ ప్రాంతంలో పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ఇంటింటికి ప్రచారం చేస్తూ భారతీయ జనతా పార్టీ బలపరచిన అభ్యర్థి సన్నారెడ్డి.దయాకర్‌రెడ్డిని మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. నూతన విద్యా విధానంలో మాతృ భాషకు అధిక ప్రాధాన్యం ప్రధాని ఇచ్చారని లోకనాథన్ వెల్లడించారు. అలాగే వైద్య రంగంలో కూడా విప్లవాత్మకమైన మార్పులను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోందని ఆయన వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇప్పటి ఏ పార్టీ చేయని విధంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు 10లక్షల పైచిలుకు ఉద్యోగాలను నిరుద్యోగులకు అందించి మాట మీద నిలబడిన వ్యక్తి ఏవరైనా ఉన్నారంటే అది ప్రధాని నరేంద్రమోడీకే సాధ్యమైందన్నారు. మోడీ పాలన ప్రజారంజకంగా సాగుతోందన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు 15 అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలను మోడీ నెలకొల్పారన్నారు. 2014 వరకు ఏడు ఎయిమ్స్ సంస్థలు మాత్రమే ఉండేవని మంత్రి గుర్తుచేశారు.

బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత 219 వైద్య కళాశాలలు దేశంలో ఏర్పడ్డాయన్నారు. అదే విధంగా గతంలో 16 ఐఐటిలు ఉండగా కొత్తగా ఏడు ఐఐటిలను కేంద్రం నెలకొల్పిందన్నారు. ఐఐఎంలలలో కూడా ఏడు సంస్థలను ఏర్పాటు చేసిందని మురుగన్ తెలిపారు. అలాగే క్రీడలను ప్రోత్సాహించేందుకు ఖేలో ఇండియా కార్యక్రమాన్ని చేపట్టి గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్నవారిని గుర్తించి శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయికి ఎదిగేలా చూస్తున్నామన్నారు. ప్రతి నెల రోజ్‌గారి మేళాను నిర్వహిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయకపోవడం కడు శోచనీయమన్నారు. దాని వలనే త్రిపుర, నాగాలాండ్‌లలో బిజెపి మొన్న జరిగిన ఎన్నికల్లో విజయఢంకా మోగించిందన్నారు. ఆంధ్రాకి మోడీ మత్స్య, పశుసంవర్ధక శాఖ రంగాల అభివృద్ధి కోసం అన్ని రకాలుగా సహకరిస్తూ, అనేక నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. పాడి పరిశ్రమ, విద్యారంగానికి సంబంధించి అనేక సంస్కరణలను ఏనలేనికృషి చేస్తూ, అనేకమార్పులను తీసుకురావడం

≫2



# మల్లన్న చెంత కన్నడిగుల సంబరాలకు సిద్ధం

### నల్లమలగుండా కాలిబాటన వచ్చే భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు

### ఉగాది మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి5 ,ప్రభాతవార్త:** శ్రీశైలం మల్లన్న చెంత కన్నడిగుల సంబరాలకు సన్నద్ధం అవుతున్నట్లు శ్రీశైల దేవస్థానం ఇఒ ఎస్.లవన్న తెలిపారు.ఈక్రమంలోనే ఈ నెల 19 నుండి 23వ తేదివరకు జరిగే ఉగాది మహోత్సవాలకు కర్ణాటక, మహా రాష్ట్రల నుండి తరలివచ్చే భక్తులకు అనువైన సౌకర్యాలను ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ నేపథ్యాంలోనే నల్లమల గుండా కాలిబాటన వచ్చే భక్తులకు వెంకటపురం, నాగలూటి, దామేర్లకుంట,పెద్ద చెరువు, మఠంబావి, బీముని కొలను, కైలాసద్వారం, దారివెంట చలువ పందిళ్ళు, మంచినీటి సౌకర్యం,దాతలచే అన్నప్రసాద వితరణ, ఉచిత వైద్యశిబిరాలు, భక్తులకు అనువైన మంచి దర్శన ఏర్పాట్లు, తదితర ఏర్పాట్లను చేసేందుకు గాను ఇప్పటికే తమ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగిందని వివరించారు.ఉత్సవాలలో స్వామి, అమ్మవార్లకుజరిగే ఆయా కైంకర్యాలన్ని ఎలాంటి లోపం

≫2



రాష్ట్రపతి ముర్ము ఆహ్వానంతో ఆదివారం 'అమృత్ ఉద్యాన్'ను సందర్శించిన ఢిల్లీ హైకోర్టు సిజె, జడ్జిలు

# 'ఇప్పటం'లో పర్యటించిన నాదెండ్ల

పెట్టడం దుర్మార్గమని అన్నారు.జనసేన సభకు పొలాలు ఇచ్చారని కక్ష కడతారా అని ప్రశ్నించారు.మాకు సహకరించిన ప్రజలకు మేము అండగా ఉంటామని అన్నారు.మరోసారి అధికారులు ఇక్కడ పాదమిడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు.మచిలీపట్నం సభకు ఆటంకాలు కలిగించేందుకు ఇక్కడ ఇబ్బంది పెడతారా అని మాపార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి జగన్‌కు పిచ్చెక్కిందని అన్నారు.రోజు కూలీ చేసుకునే వారిపై ప్రతాపం చూపించడం మంచి పద్ధతి కాదన్నారు.151మంది ఎమ్మెల్యేలను ఇచ్చిన ఈలాంటి దాడి చేయమని ఇంకా 175ఎమ్మెల్యేలను మీకిస్తే ప్రజలను బతకనిస్తారా అని ఎద్దేవ చేశారు.దమ్ముంటే అంటున్నారుగా...వైఎస్సార్సీ నాయకులు ఇక్కడికి రండి...వీళ్లని చూడండి అధికారులకు కూడా తప్పు చేస్తున్నామని అర్ధం అయ్యింది.మా ఆధీత బాధ్యతగా ఇక్కడకు వచ్చాం.దుంతాలు,విధ్వంసాలు చేయడమే జగన్ పాలన అని విమర్శించారు.పేదల కన్నీటిని చూసేందుకు జగన్ పాలన చేస్తున్నారని పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మా పోరాటం కొనసాగుతుందన్నారు.ఈ సైకో సియం వచ్చే ఎన్నికల తర్వాత తప్పకుండా ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు.పర్యటనలో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్,జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు,కృష్ణజిల్లా నాయకులు పోతిన మహేష్,మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు,రావిరమ, బడే కోమలి,తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు,చవ్వాకుల కోటేష్‌బాబు,తదితరులు పాల్గొన్నారు.

# హిప్నాటిజంలో కెసిఆర్ దిట్ట: పొంగులేటి

**తిరుమలాయపాలెం, మార్చి 5, ప్రభాతవార్త:** అమలుకాని హామీలతో ప్రజలను మభ్యపెట్టడంలో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మించిన మాంత్రికుడు మరొకరు లేరని ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన కాంగ్రెస్, బిజెపిలను కాదని ప్రజలు రెండుసార్లు బీఆర్ఎస్‌కు పట్టం కడితే బంగారు తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం సమీపంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ప్రజల నుద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. రాష్ట్రం సుమారు రూ. 5లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మనిషిపై రూ.1,35,000 అప్పు ఉందన్నారు. స్వరాష్ట్రం సాధించుకున్న సమయంలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం ఇప్పుడు అప్పులలో ఉందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో భారీ ప్రాజెక్టుగా చెప్పుకుంటున్న సీతారామ ప్రాజెక్టు నీళ్లతో పాలేరు ప్రజలు కాళ్ళు ఎప్పుడు కడుగుతారో చెప్పాలని అధికార పార్టీ నేతలను ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభల్లోనూ అసెంబ్లీ సాక్షిగా చేసిన వాగ్దానాలు అమలు కాలేదన్నారు. కేసీఆర్, కేటీఆర్‌ను నమ్మి టీఆర్ఎస్‌లో చేరానని, ఆ తర్వాత చెప్పిన మాటలు విని తనను ఇబ్బందులకు గురి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే దానికి సమాధానం చెబుతారని తెలిపారు.

# 'దిశ' అమలు

అంటంగా ఉంటున్నారు. ఈ చట్టానికి కేంద్రం నుంచి అనుమతి రావాల్సి వుందన్నారు.అయితే రాష్ట్రంలో దిశ పరిధిలో మహిళలకు రక్షణను కల్పించే చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇందులో భాగంగానే దిశ యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.దీనికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో పాటుగా నాలుగు అవార్డులు లభించాయన్నారు.ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే యువతులు,మహిళలకు ఆపదలో ఉన్నామని భావించినప్పుడు దీని ద్వారా పోలీసులతో పాటుగా ఐదుగురు కుటుంబ సభ్యులు,స్నేహితులకు సమాచారం వచ్చే వెసులుబాటు కల్పించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రయాణ సమయాల్లో రక్షణ మార్గనిర్దేశం కోసం 'ట్రాక్ మై ట్రావెల్' ఆప్షన్ ఏర్పాటు యాప్‌లో ఉందన్నారు. తాము చేరాల్సిన గమ్యస్థానాన్ని అందులో నమోదు చేస్తే అనుక్షణం ట్రాకింగ్ జరుగుతుందన్నారు. ప్రయాణిస్తున్న వాహనం దారి తప్పితే వెంటనే ఆ సమాచారాన్ని దిశ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు, వారి బంధుమిత్రులకు చేరవేసి రక్షణ కల్పించే అవకాశం ఉందన్నారు. దిశ యాప్‌తో డయల్100, డయల్ 112 నంబర్లతో పాటుగా పోలీసు ఉన్నతాధికారులు, సమీపంలోని పోలీసు స్టేషన్లు, ఆసుపత్రులు, మెటర్నిటీ(ప్రసూతి కేంద్రాలు) సెంటర్లు, అత్యవసర వైద్యసేవలను అందించే ట్రామా కేర్ సెంటర్లు, బ్లడ్‌బ్యాంకులు, మందుల దుకాణాల వివరాలను సైతం తెలుసుకునేందుకు ప్రత్యేక ఆప్షన్ల అందుబాటులో ఉంటాయన్నారు.పోలీసు ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోలు సెంటరు పరిధిలో పుష్‌బటన్ ఆప్షన్ ఉంటుందన్నారు.ఈ ఆప్షన్ ద్వారా పోలీసులు యాప్ వినియోగదారులకు ఏకకాలంలో సూచనలు,సలహాలు అందించి,వారిని జాగురూకతో ప్రమాదాల గురించి అప్రమత్తం చేసే ఏర్పాటు ఉంటుందన్నారు.దిశ యాప్ పరిధిలో ఉన్న ప్రతి సదుపాయాన్ని ప్రయోజనాన్ని గ్రామవాలంటరీలు,గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు,పోలీసు మిత్రులు విస్తృతంగా ఇంటింటికి తిరిగి అవగాహన కలిగించాలన్నారు.ప్రకాశం బ్యారేజీ వద్ద జరిగిన సంఘటన గమనించినప్పుడు ఎంతగానో బాధకలిగిందన్నారు.ఒక అమ్మాయి ఏ ట్రైలర్‌లోనూ బయటకు వెళ్లినప్పుడు అనుకోకుండా ఏదైనా సంభవించవచ్చన్నారు.జనసందోహం లేనప్పుడు వాళ్ళ పరిస్థితి విపులనేవారికి నిదర్శనం తాడేపల్లి సంఘటన అన్నారు.విజయవాడ,గుంటూరులో యువతులను ప్రేమ పేరిట కామోనా మృదుల దాడి చేసిన ఘటనల్లో నిందితులను వెంటనే అదుపులో తీసుకుని,క్రిమినల్ చర్యలు తీసుకున్నా మన్నారు. ఇటువంటి నేరాలు మనం ఎలా ఆగగలమనే ఆలోచన నుంచి దిశ యాప్‌ను అభివృద్ధి చేసా మన్నారు. అలా అభివృద్ధి చేసిన ఈ దిశయాప్‌ను ఎంత ఎక్కువమంది అక్కచెల్లెమ్మలు డౌన్లోడ్ చేయించగలిగితే అంత ఎక్కువగా అక్క చెల్లెమ్మలకు సహాయం చేయగలుగుతామన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో స్మార్ట్ ఫోన్ వాడుతున్న ప్రతి అక్క,చెల్లెమ్మ వాళ్ళందరి ఫోన్లో దిశయాప్ డౌన్‌లోడ్ కావాలని ... మన ప్రభుత్వంలో ప్రతి అడుగు కూడా అక్కచెల్లెమ్మలకు మేలు చేసే విషయంలో ఎక్కడా కూడా వెనకడుగు వేసే ప్రసక్తి ఉండకూడదని సీఎం జగన్ స్పష్టంచేశారు.900 మొబైల్ పెట్రోలింగ్ ద్విచక్ర మోటారు వాహనాలు ఇటీవల అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఈ వారంలో మరిన్ని వాహనాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.దీని ద్వారా మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అరికట్టే దిశలో మరింత నిఘాను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

అట్టడుగు వర్గాల్లో తమ ప్రభుత్వం అత్యంత విశ్వసనీయతను కలిగిస్తోందన్నారు.ఈ రాష్ట్రంలో హోంమంత్రి ఒక దళితురాలన్నారు.తన చెల్లెలన్నారు. అట్టడుగు వర్గాల్లో విశ్వాసం కలిగించేందుకు తాను ఈ విషయాన్ని చెప్పాల్సి వుందన్నారు.అట్టడుగు వర్గాల్లో కూడ తమకు పోలీసుల దగ్గరకు వెళ్లితే న్యాయం కలుగుతుందనే విషయాన్ని తెలియచేయడానికి ఈ ప్రస్తావనన్నారు. పోలీసుల దగ్గరకు వెళ్లడానికి భయపడాల్సిన అవసరం లేదు, పోలీసులు మనకు మేలు చేసే అప్తులు అనే సందేశం పోవడానికి ఈ విషయం ఉపయోగపడుతుం దన్నారు. ఈయాప్‌ను అభివృద్ధి చేసే విషయంలో సుచరితమ్మ కూడా కీలక పాత్రను పోషించారన్నారు. దిశను సంబంధించిన ఇద్దరు మహిళా అధికారులను నియమించామన్నారు.పోలీసు నుంచి ఐపీఎస్ అధికారి దీపిక పాటిల్, మహిళా సంక్షేమం నుంచి ఐఎఎస్ అధికారి కృతికా శుక్లా వీరిద్దరిని నియమించామన్నారు. ప్రత్యేకంగా దిశను సంబంధించిన కార్యక్రమాల పైనే వీరు పనిచేస్తున్నారన్నారు. అక్కచెల్లెమ్మలు భద్రతకు సంబంధించి అధిక ప్రాధాన్యతనిచ్చే విషయంలో ఎక్కడకూడా జాప్యం లేకుండా అడుగులు వేస్తున్నామ న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13జిల్లాల్లో జిల్లాకొకటి తక్కువగా కాకుండా 18 దిశ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసామన్నారు.వీటిలో పోలీసు ఉద్యోగులందరు మహిళలేనన్నారు. ఎవరికైనా సైబర్ క్రైమ్‌గాని, ఎటువంటి సమస్యఉన్నా అక్కడికివెళితే సిబ్బంది అంతా మహిళలుకాబట్టి మనస్ఫూర్తిగా ఫిర్యాదిదారులతో మాట్లాడుతూ వారి సమస్యలు వింటారన్నారు.ఫిర్యాదును స్వీకరిస్తారన్నారు. దిశ కేసులను ప్రత్యేకంగా చూడ్డానికి ప్రతి జిల్లాలోను మహిళా పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించామన్నారు.మహిళ రక్షణ కోసం ప్రభుత్వ కట్టుబడి వుందని స్పష్టంచేసారు.





ప్రెస్ అకాడమీ నిర్వహించిన సభలో మాట్లాడుతున్న మంత్రి అంబటి

# నిజాన్ని ఎంతో కాలం తొక్కిపెట్టలేం

## నిజం నత్తలా నడుస్తుంది, అబద్ధం మెరుపువేగంతో పరుగులుదీస్తుంది: మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** నిజం నత్తలా నడిస్తే అబద్ధం మెరుపు వేగంతో పరుగులుదీస్తుందని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు.మీడియా రాసే,చెప్పే కథనాలు నిజానికి నిలువుటద్దంగా ఉండాలన్నారు. వాస్తవాలకు ప్రాధన్యత నిచ్చినప్పుడు పాత్రికేయం ప్రజాహితమవుతుందన్నారు.సామాజిక మాధ్యమాలు మంచి సాధనాలైనప్పటికి సత్యశీలతను కాపాడుకోలేని పరిస్థితుల్లో ఉంటాయన్నారు. సత్యశోధన జర్నలిజానికి మూలమన్నారు. ప్రతికూలతతో ఆలోచించే కన్నా సానుకూలతతో వాస్తవాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రజాస్వామిక విలువలు పెంచే దిశలో జర్నలిస్టులుండాలన్నారు. జర్నలిజం మౌలిక సూత్రాలు-ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మీడియా అంశంపై ఆదివారం ఆర్టీసీ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అంబటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేయడంలో పత్రికలు,ప్రసార మాధ్యమాలు ప్రధాన పాత్ర వహిస్తున్నాయని కొనియాడారు.కొన్ని పత్రికలు నిజాన్ని తొక్కి పెట్టి వక్రీకరణతో వార్తలు రాస్తున్నాయన్నారు. అబద్ధం ఎంతో కాలం ఆగదని, నిజం తెలిసినప్పుడు ఆ పత్రికలు విలువలు కోల్పోతాయన్నారు.ఇటీవల కొన్ని సంఘటనల్లో వాటి నిజస్వరూపం బయట పడిందన్నారు.నిష్పక్షపాత జర్నలిజానికి ఎప్పటికి ఆదరణ ఉంటుందన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సైనికుడి చేతిలో గన్ను లాంటిది విలేకరి చేతిలో పెన్ను అన్నారు.విలేకరుల రాసిన పుస్తకాలను గ్రంథాలయాల కోసం కొనుగోలు చేస్తామని రాష్ట్ర గ్రంథాలయ సమితి అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు తెలిపారు.అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి,విజయబాబు,ఎంఎల్ఏ మల్లాది విష్ణు,ఎన్నార్జీఎస్ చైర్మన్ మేడపాటి వెంకట్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:05/03/23

DAY - SINGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 859493
2nd Prize Rs.7000/- 24729
3rd Prize Rs.3500/-
22422 22795 35712 48081 48337
54791 55204 62437 70184 92522
4th Prize Rs.200/-
2765 3742 4326 4701 5914 6216 8552
9115 9503 9702
5th Prize Rs.100/-
0008 0803 3603 3908 4533 4897 6460
8139 8779 9464
6th Prize Rs.50/-
0002 1365 3347 4464 5987 7377 9172
0194 1617 3376 4565 5989 7437 9180
0253 1721 3380 4622 6285 7526 9258
0400 1781 3412 4711 6363 7543 9297
0421 2082 3636 4747 6373 7738 9325
0463 2308 3642 4752 6429 8074 9539
0472 2310 3757 4810 6433 8277 9613
0600 2358 3780 4850 6687 8370 9813
0611 2425 3787 5224 6713 8432 9933
0680 2488 3833 5231 7103 8536 9941
0709 2649 3861 5305 7119 8605
1003 2764 3885 5565 7142 8862
1094 3133 4029 5628 7297 9056
1120 3175 4119 5886 7299 9084
1231 3177 4362 5890 7362 9090

DAY - KUIL SERIES Dr No:176
1st Prize Rs.100000/- 325486
2nd Prize Rs.7000/- 38111
3rd Prize Rs.3500/-
01706 08565 22375 41523 56648
64842 76438 79922 94630 96181
4th Prize Rs.200/-
0625 1130 2714 3197 3221 4196 4987
5452 5581 7362
5th Prize Rs.100/-
1383 3703 5245 6255 7244 7699 7857
8618 9699 9979
6th Prize Rs.50/-
0040 1390 2585 3827 5552 7645 9103
0111 1414 2752 4177 5630 7681 9244
0158 1501 2904 4181 6056 7739 9339
0236 1521 2948 4353 6500 7743 9476
0294 1589 3044 4381 6522 7762 9581
0345 1694 3045 4515 6582 7863 9814
0481 1707 3139 4619 6619 7995 9816
0530 1864 3146 4625 6646 8132 9924
0565 1922 3158 4872 6833 8144 9947
0581 1986 3165 4879 6841 8188 9975
0593 2016 3167 4898 6934 8422
0894 2169 3356 5016 7010 8541
1037 2268 3416 5041 7160 8950
1070 2401 3581 5331 7178 9034
1140 2525 3684 5353 7318 9085

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:05/03/23

DAY - ROSA SERIES Dr No:176
1st Prize Rs.100000/- 994539
2nd Prize Rs.7000/- 10451
3rd Prize Rs.3500/-
01683 24387 25303 27855 28085
36471 52082 53499 57834 99059
4th Prize Rs.200/-
0899 0995 2123 3998 5508 7115 7563
7770 7974 9902
5th Prize Rs.100/-
2002 3115 3152 3873 4039 4867 6749
8804 9296 9514
6th Prize Rs.50/-
0144 1161 2594 4235 6096 7783 9065
0216 1217 2693 4431 6119 7838 9162
0406 1282 2711 4521 6271 8024 9200
0495 1349 2742 4609 6378 8125 9387
0510 1493 2841 4647 6582 8238 9415
0544 1501 2975 4768 6614 8271 9444
0618 1548 3166 4784 6672 8279 9530
0680 1639 3190 4935 6713 8459 9856
0746 1671 3225 4995 6780 8571 9917
0759 1679 3485 5472 6812 8601 9960
0800 1829 3643 5713 7247 8630
0817 1991 3671 5810 7373 8645
0838 2065 3723 5814 7424 8664
1011 2279 3773 5948 7758 8703
1129 2315 4176 5984 7766 9050

DAY - DEAR SERIES Dr No:176
1st Prize Rs.100000/- 762954
2nd Prize Rs.7000/- 41897
3rd Prize Rs.3500/-
06297 06347 21073 37164 63400
78073 80077 80972 88943 90258
4th Prize Rs.200/-
0768 1289 1907 2675 4338 7049 7710
8773 9079 9501
5th Prize Rs.100/-
0949 2841 3647 4195 4329 5754 6185
7026 8957 9483
6th Prize Rs.50/-
0118 1841 3415 4268 5924 7046 9154
0147 1859 3451 4539 6072 7283 9179
0177 2140 3558 4555 6150 7351 9346
0282 2279 3559 4706 6178 7378 9347
0494 2383 3576 4766 6228 7706 9477
0510 2729 3692 4880 6318 7963 9485
0698 2731 3758 4923 6325 8251 9518
0785 2932 3895 5066 6406 8309 9522
0810 3107 3897 5124 6487 8533 9662
0951 3131 3976 5168 6659 8760 9761
1025 3196 3987 5200 6676 8815
1082 3204 4042 5302 6705 8831
1404 3332 4153 5739 6864 8833
1430 3363 4163 5743 7010 8879
1833 3380 4258 5749 7018 9040

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:05/03/23

DAY - THANGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 162125
2nd Prize Rs.7000/- 82649
3rd Prize Rs.3500/-
06657 07607 35644 53357 55256
56103 71869 90769 91944 94359
4th Prize Rs.200/-
3070 3383 4181 4192 4547 4751 6873
7060 7182 9087
5th Prize Rs.100/-
0152 0520 0894 2406 2696 3256 3465
5765 7577 8233
6th Prize Rs.50/-
0027 1109 2869 4297 5795 7421 8889
0057 1260 3001 4317 5801 7535 8960
0067 1384 3066 4557 5949 7551 8971
0376 1637 3114 4600 6028 7642 8988
0398 1800 3135 4650 6077 7676 9049
0427 1812 3257 4670 6126 7721 9364
0459 2088 3525 4922 6260 8047 9466
0595 2168 3577 5065 6424 8125 9738
0705 2349 3645 5070 6588 8325 9828
0755 2360 3646 5076 6751 8328 9868
0798 2475 3714 5232 6903 8360
0805 2532 3883 5249 7147 8508
0855 2620 4056 5646 7183 8587
0891 2798 4109 5673 7215 8686
1085 2829 4254 5783 7298 8837

DAY - VAIRAM SERIES Dr No:35
1st Prize Rs.50000/- 328247
2nd Prize Rs.7000/- 37128
3rd Prize Rs.3500/-
31903 35124 41105 64325 64581
71002 71695 77820 91305 98422
4th Prize Rs.200/-
0054 0469 1705 3744 5465 5581 6444
7129 8006 8629
5th Prize Rs.100/-
0419 0914 2238 4981 5438 6682 7319
7571 9045 9407
6th Prize Rs.50/-
0124 1709 3071 4232 5957 7374 9077
0509 1773 3116 4271 5985 7514 9273
0531 2060 3130 4287 6077 7597 9495
0534 2206 3136 4444 6128 7668 9557
0577 2405 3263 4564 6233 7860 9606
0605 2451 3316 5264 6284 7909 9749
0684 2469 3449 5408 6400 8222 9779
0746 2492 3564 5446 6477 8266 9792
0760 2554 3675 5490 6526 8270 9804
0860 2707 3698 5607 6624 8293 9894
0931 2743 3716 5659 6912 8675
1030 2759 3968 5662 6931 8792
1043 2794 4023 5742 6991 8895
1176 2992 4035 5882 7106 8918
1445 3052 4163 5950 7143 9058

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:05/03/23

DAY - NALLANERAM SERIES Dr No:176
1st Prize Rs.50000/- 965271
2nd Prize Rs.7000/- 45377
3rd Prize Rs.3500/-
00850 17257 20173 28390 28484
43244 75292 83079 88465 89653
4th Prize Rs.200/-
0198 4221 4606 5054 5627 5981 6087
7829 8837 9761
5th Prize Rs.100/-
0250 1033 1777 1815 2294 2554 5232
5246 6022 8303
6th Prize Rs.50/-
0060 2342 3241 4382 6028 7674 9284
0291 2400 3340 4468 6342 7702 9289
0319 2423 3412 4553 6383 7760 9366
0389 2424 3563 4721 6465 8001 9370
0417 2446 3598 4918 6580 8137 9402
0664 2517 3686 5104 6800 8356 9551
0669 2626 3727 5193 6857 8401 9696
1007 2628 3845 5331 6899 8478 9709
1426 2680 3867 5334 6948 8599 9720
1752 2736 3902 5636 7111 8792 9856
1795 2760 3974 5675 7247 8885
1843 2899 3981 5838 7325 9002
2156 2978 4025 5878 7378 9091
2266 3114 4081 5938 7389 9110
2273 3147 4306 5982 7491 9127

DAY - MANI SERIES Dr No:35
1st Prize Rs.50000/- 151581
2nd Prize Rs.7000/- 27864
3rd Prize Rs.3500/-
13586 24916 35505 42809 58407
63425 69118 84245 94076 98138
4th Prize Rs.200/-
0161 0702 1103 2186 3629 4000 5237
5301 7553 8076
5th Prize Rs.100/-
1901 3560 5455 5926 6408 7110 7984
8757 9083 9897
6th Prize Rs.50/-
0032 1978 3490 4771 5801 7098 8341
0190 2019 3561 4804 5824 7106 8374
0313 2056 3695 4821 5872 7210 8534
0325 2178 3746 4822 6074 7216 8535
0819 2199 3759 4896 6203 7316 8698
0857 2431 3791 4951 6306 7378 8971
0892 2498 4079 5051 6356 7453 9229
1071 2558 4116 5112 6373 7758 9390
1213 2730 4170 5215 6392 7789 9544
1309 2814 4273 5265 6453 7809 9790
1380 2912 4367 5500 6475 7878
1550 2994 4489 5598 6720 7993
1618 3240 4562 5681 6792 8073
1746 3337 4615 5734 6833 8106
1935 3428 4658 5752 6847 8190

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:05/03/23

DAY - KUMARAN SERIES Dr No:176
1st Prize Rs.50000/- 235787
2nd Prize Rs.7000/- 84974
3rd Prize Rs.3500/-
02483 08536 11036 31140 55201
61821 64141 71786 78785 93697
4th Prize Rs.200/-
0582 1535 1811 2446 3478 3782 3878
5127 6288 6638
5th Prize Rs.100/-
2233 2870 4949 5449 5450 5581 5593
6173 7458 8551
6th Prize Rs.50/-
0228 2272 4087 5749 6765 7607 8836
0443 2366 4100 5959 6828 7736 8924
0485 2508 4301 5981 6886 7951 9070
0644 2515 4327 6061 7008 7965 9117
0731 2741 4459 6123 7117 8043 9190
1253 2991 4619 6281 7133 8239 9357
1458 3083 4701 6302 7295 8268 9388
1482 3301 4709 6338 7318 8311 9479
1680 3342 5056 6500 7393 8372 9680
1710 3370 5112 6555 7455 8520 9740
1832 3376 5116 6562 7459 8537
1850 3426 5143 6633 7475 8602
1909 3551 5348 6748 7482 8608
1964 3614 5490 6756 7512 8686
2062 3998 5550 6762 7525 8803

DAY - VISHNU SERIES Dr No:176
1st Prize Rs.50000/- 538334
2nd Prize Rs.7000/- 48895
3rd Prize Rs.3500/-
19672 32999 37496 40595 51085
66647 74062 85151 87141 92173
4th Prize Rs.200/-
0527 1301 1580 2653 3249 5398 5826
9509 9573 9727
5th Prize Rs.100/-
0966 2939 3472 4444 5356 6133 6930
7591 7787 9880
6th Prize Rs.50/-
0088 1692 3234 4902 6767 7521 9157
0146 1948 3449 5075 6798 7679 9158
0188 2016 3480 5507 6938 7691 9200
0208 2161 3551 5591 6940 8102 9223
0234 2200 3612 5737 6973 8144 9289
0258 2257 3644 5745 7043 8162 9432
0416 2315 3904 5766 7056 8241 9576
0578 2322 4250 5881 7103 8404 9622
0682 2714 4363 6067 7148 8579 9769
0699 2841 4433 6074 7175 8697 9914
1149 2932 4472 6330 7268 8789
1224 2966 4518 6597 7311 8825
1287 3010 4586 6656 7457 8955
1496 3043 4728 6705 7501 8993
1587 3109 4869 6741 7517 9058

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:05/03/23

SWARNALAXMI SERIES Dr No:176
1st Prize Rs.50000/- 863129
2nd Prize Rs.7000/- 74345
3rd Prize Rs.3500/-
17533 28756 39615 41302 41902
52754 63501 74895 85478 96832
4th Prize Rs.200/-
0764 2156 2193 3254 3614 4600 5903
7178 7343 8847
5th Prize Rs.100/-
1004 1243 2094 2680 3785 4403 5750
7875 8380 9040
6th Prize Rs.50/-
0131 1267 3109 4719 5746 6780 8610
0207 1270 3260 4866 5800 7036 8886
0236 1279 3481 4877 5856 7049 8974
0259 1309 3604 4899 5887 7374 9022
0265 1417 3626 4936 5930 7421 9138
0452 1459 3781 4992 6019 7476 9139
0462 1730 3998 4997 6068 7596 9626
0538 1843 4023 5038 6087 7615 9693
0600 2019 4087 5248 6170 7922 9811
0604 2259 4180 5286 6201 7962 9998
0606 2651 4374 5288 6356 8014
0759 2722 4426 5315 6435 8457
0851 2834 4503 5424 6609 8478
1230 2866 4627 5511 6635 8520
1253 2910 4714 5711 6763 8549

DAY - LION SERIES Dr No:35
1st Prize Rs.50000/- 795233
2nd Prize Rs.7000/- 51744
3rd Prize Rs.3500/-
16706 27433 27993 38275 49310
51230 62556 73558 84133 95333
4th Prize Rs.200/-
0074 0627 1257 2986 4586 5267 7476
7691 7822 8818
5th Prize Rs.100/-
0187 3817 3999 5836 7013 7117 7546
8144 9606 9621
6th Prize Rs.50/-
0194 1210 3025 4121 5502 7792 9361
0200 1538 3033 4462 5512 7829 9397
0277 1735 3059 4468 5653 7832 9499
0362 1757 3167 4494 5790 7866 9519
0453 1936 3272 4502 5965 8313 9522
0607 2014 3345 4523 6066 8450 9627
0652 2127 3414 4577 6169 8523 9804
0658 2259 3491 4623 6747 8552 9825
0686 2344 3766 4726 7151 8648 9881
0714 2492 3770 4760 7565 8729 9985
0760 2634 3909 4813 7616 8754
0869 2643 3981 4890 7673 8809
0990 2718 3995 4936 7701 8982
0997 2720 4059 5187 7723 9161
1031 2737 4101 5428 7737 9257

# కన్నడిగుల సంబరాలకు సిద్ధం

లేకుండా పరిపూర్ణంగా జరగాలని పూజాదికాలన్ని నిర్దేశించిబడిన సమాయానికంతా ప్రారంభిచడం జరుగుతుందని వివరించారు.క్యూలైన్లలో వేచివున్న భక్తులకు నిరంతరం మంచినీరు,అల్పాహారాన్ని అందజేసే విధంగా సిబ్బంది పనిచేయడం జరుగుతుందని చెప్పారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఏర్పాట్లు చేసినట్లుగానే భక్తులు సేద తీరేందుకు ఉగాది మహోత్సవాలలో కూడా పలు చోట్ల చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వ్యాక్యనించారు.భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని అందుకు అనుగుణంగా నీటిసరఫరాకు అవసరమైన చర్యలను ప్రణాళికను రూపొందించి సాక్షిగణపతి, హాఠకేశ్వరం, శిఖరేశ్వరం, మరియు కైలాసద్వారంతో పాటు క్షేత్రంలో భక్తులు బసచేసే పలు ప్రదేశాలకు కూడా ట్యాంకర్ల ద్వార మంచినీటి అందించడం జరుగుతుందని అదే విధంగా క్యూలైన్లలో కూడా నిరంతరం మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు.భక్తులకు సేవలందించేందుకు కర్ణాటక,మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన స్వచ్ఛందసేవకుల సహకారాన్ని తీసుకొవడం జరుగుతుందని పేర్కొన్నారు.శ్రీశైలక్షేత్ర పరిదిలో పలుచోట్ల భక్తులకు అన్నదానం చేసే దాతలకు దేవస్థానం నుండి అవసరమైన సహయ సహకారాలను అందించడం జరుగుతుందని చెప్పారు.భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని శ్రీశైలమంతటా పలు ఆరుబయలు ప్రదేశాలలో లైటింగ్ ఏర్పాట్లు వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో తాత్కలిక లైటింగును ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.లక్షాలాది సంఖ్యాలో భక్తులు వస్తున్నకారణంగా అవసరానికి సరిపడ మేరకు దేవస్థానం వైద్యశాలలో అవసరమైన మేరకు ఔషదాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని చెప్పారు.పారిశుద్ధ్య నిర్వహాణకు గాను కార్యచరణ ప్రణాళిక రూపోందించి ఆ దిశలో చర్యలు తీసుకొవడం జరుగుతుందని పేర్కన్నారు. భక్తులకు సమాచారాన్ని తెలియజేసేందుకు అవసరమైన అన్నిచోట్ల కూడా కన్నడబాషలో విసృతంగా సూచికబోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఉత్సవాలలో భక్తులను అలరింపజేసేందుకు కన్నడ భక్తి సంగీతవిభావరి,కన్నడ ప్రవచనాలు,భక్తినాటకాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.ఉత్సవాలలో భక్తుల సౌకర్యార్ధమై నందిసర్కిల్, కల్యాణకట్ట, పాతళగంగ మెట్లమార్గం, సాక్షిగణపతి,హేమారెడ్డి మల్లమ్మ మందిరం,యజ్ఞవాటిక,దేవస్థానం వైద్యశాల మొదలైన చోట్ల తాత్కలిక సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు.ఉత్సవాలలో భద్రత పరమైన అంశాలపై కర్ణాటక ప్రభుత్వం సకారంతో పోలిస్ బలగాలను ఎక్కువ మంది విధులను నిర్వర్తించేందుకు అవకాశం కల్పించేందుకు సహకారం కొరడం జరుగుతుందని అన్నారు.అదే విధంగా నంధ్యాల జిల్లా యంత్రాంగం,స్థానిక యంత్రాగం సహకారం,సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని విదాలుగా సహకారం తీసుకోవడం జరుగుతుందని వ్యాక్యనించారు.ఉగాది మహోత్సవాలకు తరలివచ్చే భక్తులందరు శ్రీస్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులవుతూ దేవస్థానంకు సహకరించాలని చెప్పారు.

# ఈశాన్య రాష్ట్రాలను మోడీ అష్టలక్ష్మి రాష్ట్రాలుగా అభివృద్ధి చేస్తున్నారు: బిజెపి ఎంపి డా. లక్ష్మణ్

**హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** దేశంలో ఈశాన్య రాష్ట్రాలను ప్రధానమంత్రి నరేంద్రమోడి అష్టలక్ష్మి రాష్ట్రాలుగా అభివృద్ధి చేస్తున్నారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. కానీ కాంగ్రెస్ సర్కార్ మాత్రం చిన్నచూపు చూసిందన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగ అస్సాం రాజధాని గుహవటిలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాల నుంచి తీవ్రవాదాన్ని తొలగించి, వెనుకబాటు తనాన్ని తొలగించి అభివృద్ధిని కొత్త పరుగులను పెట్టిస్తున్నారన్నారు. అందుకే త్రిపుర, నాగాలాండ్, మేఘాలయా రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలకు బిజెపికి బ్రహ్మరథం పట్టారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏలినంత కాలం మాఫియా, గుండాయిజం రాజ్యామేలితే హిమంత బిశ్వశర్మ వచ్చిన తరువాత దేశభక్తి, అభివృద్ధి కనిపిస్తుందన్నారు.

# మోడీ వల్లే విద్యాసంస్కరణలు

జరిగిందన్నారు. నేడు దేశంలో ప్రతి పేద విద్యార్థి చదువుకుంటున్నాడంటే అది మోదీ తీసుకొచ్చిన మోడీ తీసుకొచ్చిన మార్పుతోనేనన్నారు. జగన్ పాదయాత్రలో నిరుద్యోగులకు ప్రతి ఏడాది ఉద్యోగాలను ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పాడన్నారు. జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేస్తానని చెప్పి భారీఎత్తున ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని కల్లబొల్లి మాటలు, అబద్ధాలతో అధికారంలోకి వచ్చాడన్నారు. జగన్ రాష్ట్రంలోని నిరుద్యోగులను నిలువునా ముంచేసి జాబ్ క్యాలెండర్‌ని అడ్రస్సు లేకుండా చేశాడని దుయ్యబట్టారు. ప్రతి ఏడాది కేంద్రం జాబ్ క్యాలెండర్‌ని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ద్వారా ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్న ఘనత మోదీకే దక్కుతుందన్నారు. అంతేకాక పదవీ విరమణ వయస్సును చంద్రబాబునాయుడు 60 ఏళ్లకు పెంచితే జగన్ 62కు పెంచి యువతకి అన్యాయం చేశాడని విమర్శించారు. గత 9సంవత్సరాల్లో దేశం అన్ని రంగాల్లోత ముందుకు సాగుతోందనడంలో ఏలాంటి అతిశయోక్తి లేదన్నారు. తెలుగురాష్ట్రాల్లో అభివృద్ధి తిరోగమనంలో ఉందని, ఈ ముఖ్యమంత్రులు మాటల్లో తప్ప చేతల్లో చేసింది శూన్యమని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సన్నారెడ్డి.దయాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి.సురేష్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి. అధికార ప్రతినిధి కర్నాటి. ఆంజనేయరెడ్డి, గుండ్లపల్లి. భరత్‌కుమార్‌యాదవ్, కందుకూరు. సత్యనారాయణ, కాకు.విజయలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి. మండ్ల.ఈశ్వరయ్య, గడ్డం.విజయకుమార్, విజయభాస్కర్‌రెడ్డి, యర్రబోలు. రాజేష్, కుడుముల.సుధాకర్‌రెడ్డి, వంశీధర్ రెడ్డి, యశ్వంత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాటకమే

గతంలో ప్రభుత్వం ఇండస్ట్రీల్‌ను ఏర్పాటుచేసేందుకు వేల ఎకరాల కొనుగోలు చేసిన భూములలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పీలేరు నియోజకవర్గంలో కంపెనీలను ఏర్పాటుచేసి నియోజకవర్గ నిరుద్యోగ సమస్యను పూర్తిగా తీరుస్తామని కిషోర్‌కుమార్‌రెడ్డితో కలిసి పీలేరు నియోజకవర్గంలో పూర్వవైభవం కల్పిస్తామని అన్నారు.

## వారం - వర్జ్యం

**6-3-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాభాద్ర
చతుర్దశి మ.03-55; మఖ రా.11-56
వర్జ్యం ఉ.10-42 ల 12-27
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. అధికారుల ఒత్తిడి.

**వృషభం:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** ఖర్చులుంటాయి. శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.

**కర్కాటకం:** ఆందోళన చెందుతారు. మిత్రులతో మనస్పర్థలు.

**సింహం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక ఒత్తిడి ఉంటుంది.

**కన్య:** వాహన ప్రాప్తి. వ్యాపారులకు స్వల్ప నష్టాలుంటాయి.

**తుల:** వ్యాపారులకు బాగుంటుంది. ముఖ్యమైన విషయంలో సందిగ్ధత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** వృత్తి ఉద్యోగాల్లో ఉన్నవారికి ప్రతికూల వాతావరణం ఉంటుంది.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు అధిక శ్రమ ఉంటుంది.

**మకరం:** సామాన్య ధన లాభాలుంటాయి. కుటుంబ సౌఖ్యం.

**కుంభం:** సంతాన ప్రాప్తి. వ్యాపారులకు బాగుంటుంది. ధన లాభ సూచన.

**మీనం:** వాహన యోగం. వ్యాపారాభివృద్ధి ఆశాజనకంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# టిడిపి నేత రాజా కన్నుమూత

## ప్రభుత్వ వేధింపులే రాజా మృతికి కారణం: చంద్రబాబు నాయుడు



వరుపులరాజా మృతిదేహం వద్ద నివాళర్పిస్తున్న్న జాతీయ అద్యక్షలు నారాచంద్రబాబునాయడు

**ప్రత్తిపాడు, మార్చి5 ,ప్రభాతవార్త:** జనహృదయనేత ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ వరుపుల రాజామృతిని నియెజకవర్గ టిడిపి శ్రేనులు జీర్ణించుకోలేకపొతున్నారు. చక్కని చిరుహసంతో ప్రతిఓక్కరిని పేరుపేరునపలకరించే నేత, ఇకలేరు అని తెలిసి నియజకవర్గ వ్యాప్తంగానే కాకుండా జిల్లా వ్యాప్తంగా గల రాజా అభిమానులు, టిడిపి కార్యకర్తలు భారీగా ప్రత్తిపాడు తరలివచ్చారు. సాలూరు, బోబ్బిలి నియెజకవర్గాలలో ఉత్తారాంధ్రా ఏమ్మెల్సే ఎన్నికల పరిశీలకుడిగా నియమించడంతో గత నాలుగురోజులుగా అయ నియెజకవర్గ ఇంచార్జులతో కలిసిప్రచారంలో జోరుగా పాల్గొన్నారు. శనివారం ప్రత్తిపాడు చేరుకోని కుటుంబీకులు కార్యకర్తలతొ ముచ్చటించారు.అనంతరం గుండెల్లో అస్వస్దతతగా ఉండటంతో హుటాహుటినా కాకినాడ సూర్యగ్లోబుల్‌కు తరలించారు. కోన్ని వైద్యపరిక్షల అనంతరం అపోలో అసుపత్రికి తరలించారు.

అపోలో వద్ద కారుదిగగానే కుప్ప కూలారని రాజావెంట ఉన్నవారు తెలిపారు.అపోలో వైద్యబృందం స్పందించి గంటకు పైగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించిన తరువాత మృతదేహాన్ని ప్రత్తిపాడులొ కార్యకర్తల సందర్శనార్ధం ఉంచారు.

### శోకసంద్రంలొ ప్రత్తిపాడు టిడిపి కార్యకర్తలు

### అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

అశేషంగా తరలివచ్చిన కార్యకర్తలతొ రాజా స్వగృహం ప్రాంతం నిండిపోయింది.విషయ ం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ జాతీయ అద్యక్షలు నారాచంద్రబాబునాయడు ప్రత్యేక విమానంలో రాజమండ్రి చేరుకోని అక్కడనుండి రోడ్డుమార్గంలో ప్రత్తిపాడు వచ్చారు.వరుపులరాజా మృతదేహంపై పార్టీ జెండాకప్పి ఘన నివాళర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగడసంతాపం వ్యక్తంచేసారు, మృతి వివరాలు రాజా తాత మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావుని అడిగి తెలుసుకున్నారు. ఏ విషయంలొ నైనా అండగా ఉంటానని రాజా భార్య సత్యప్రభ,కుమార్తె మాధురి,కుమారుడు తర్షిత్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

ఈ సంద ర్భంగా చంద్రబాబునాయడు మాట్లాడుతు పార్టీ అదేశించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేవాడని, ప్రతికార్యక్రమంలోను చురుగ్గా పాల్గోనే జనహృదయనేత రాజా మృతి పార్టికి తీరని లొటున్నారు, ప్రభుత్వ వేదింపులే రాజా మృతికి కారణంఅని,అక్రమకేసులతొ రాజా ఎంతొ ఒత్తిడికి లొనయ్యరని, అక్రమంగా 12 కేసులు పెట్టారని, టిడిపి నేతలపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని చంద్రబాబు అరోపిం చారు. అయన వెంట రాష్ట్రపార్టీ అధ్యక్షలు కింజరపు అచ్చెన్నాయడుజిల్లా పార్టీ అధ్యక్షలు జ్యోతుల నవీన్‌కుమార్, మాజీమంత్రి యనమల రామకృష్ణుడు, పెద్దాపురం శాసనసభ్యుడు నిమ్మకాయల చిన్నరాజప్ప, జ్యోతుల నెహ్రు యనమల కృష్ణుడు, వర్మ,జిల్లా టిడిపి నాయకులు పర్వత సురేష్ పోల్నాటి శేషగిరి టిఎన్‌టియసి ఉపాధ్యక్షలు వెన్నాశివ,నియెజకవర్గయవత అధ్యక్షడు కీర్తి సుభాష్, మండలపార్టీ అధ్యక్షడు అమరాది సత్యన్నారాయణ,బద్దిరామారావు తదితరులు ఉన్నారు.

**నివాళులర్పించిన అధికారపార్టీ నేతలు**

ప్రత్తిపాడు నియెజకవర్గ టిడిపి ఇంచార్జ్ వరుపుల రాజా మరణవార్త తెలుసుకున్న జిల్లా వైఎస్సార్సీ నాయకలు తీవ్ర సంతాపం వ్యక్తంచేసారు. రోడ్డు భవనాల శాఖామంత్రి దాడిశెట్టి రాజా ప్రత్తిపాడు చేరుకోని వరుపులరాజా మృతిదేహం వద్ద నివాళర్పించారు.అదేవిదంగా జిల్లా వైఎస్సార్సీ అద్యక్షలు కాకినాడరూరల్, ప్రత్తిపాడు, పిఠాపురం, కాకినాడ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, పర్వత పూర్ణచంద్రప్రసాద్, పెండెం దోరబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, కాకినాడ ఎంపి వంగాగీత తదితరులు రాజా మృతదేహనికి పూల మాలలు వేసి నివాళర్పంచారు.

**పెదశంకర్లపూడిలొ అంత్యక్రీయలు:**

వరుపులరాజా పార్ధవదేహాన్ని ప్రత్యేకవాహనంపై ఉంచి వందలాది వాహానాల ర్యాలీగా పె ప్రత్తిపాడు,రాచపల్లి,ఒమ్మింగి,ఉత్తరకంచి,లంపకలొవ,మిదుగా పెదశంకర్లపూడిలోగల రాజా వ్యవసాయక్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రల్లో అడుగడుగునా అయన పార్ధవ దేహంపై పూలు జల్లి కన్నీటి పర్యంతమయ్యారు.



## కనువిందుచేసిన మలయప్ప దర్శనం

### శ్రీదేవిభూదేవిసమేతుడై తెప్పపై విహారం

**తిరుమల,మార్చి 5ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో పవిత్ర పుష్కరిణిలో ఏడుకొండల వేంకటేశ్వరునికి సాయం సంధ్యవేళ జరుగుతున్న సాలకట్ల తెప్పోత్సవాల్లో మూడవరోజు సాయంత్రం ఆదివారం రాత్రి మలయప్పస్వామి శ్రీదేవిభూదేవి సమేతుడై తెప్పపై వేంచేపుచేసి పుష్కరిణిలో విహరించారు. ఆదివారం సాయంత్రంవెంకన్న ఉత్సవమూర్తి మలయప్ప స్వామి ఉభయ దేవేరులతోకలసి ఆలయం వద్ద నుంచి మాడ వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ,ఛత్రచామరలతో పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. రాత్రి 7గంటలకు తెప్పపై ఆశీనులైన ఉత్సవమూర్తి ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చరణల నడుమ కర్పూర హారతులు అందుకున్నారు.భక్తులు ఏడుకొండలవాడా గోవిందా అంటూ రెండుచేతులెత్తి తమను ఆశీర్వదించాలని మొక్కారు. పుష్కరిణి చుట్టూ దశావతారాలా విద్యుత్‌దీప కటౌట్లు భక్తులను ఆకట్టుకున్నాయి.ఈ తెప్పోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ పెట్టుబడులన్నీ అంకెల గారడీనే

### జనసేన నేత మనోహార్ నాదెండ్ల



**విజయవాడ,మార్చి5,ప్రభాత వార్త ప్రతినిధి:** విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ గ్రాండ్ సక్సెస్ అంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ మనోహార్ నాదెండ్ల వ్యాఖ్యానించారు.ఆ మేరకు జనసేన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదలయింది.విశాఖ పెట్టుబడుల సదస్సు ఓ అంకెల గారడీ అన్నారు. అంతా అభూత కల్పన న్నారు. రాష్ట్రానికి రూ.13లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయంటూ అబద్దాలు చేబుతున్నారన్నారు. ఇప్పటికే ప్రారంభమైన కంపెనీలను మళ్లీ ప్రారంభిస్తున్నట్లు కాగితాలపై చూపించాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిన్న చేసిన 14 ప్రారంభోత్సవాల్లో 8 శ్రీసిటీలోనివేనన్నారు.కృష్ణపట్నం వద్ద స్టీల్ ప్లాంట్ కోసం గతంలోనే ఎంఒయు చేసుకుందన్నారు. ఇప్పుడు మరో దాన్ని మరోసారి చూపించారన్నారు. తిరుపతి,విశాఖలో ఓబరాయ్ సంస్థకు గతంలోనే భూములు కేటాయించగా, నిర్మాణాలు కుడా జరిగాయన్నారు.ఇప్పుడు విశాఖలో ఎంవోయూ చేసుకున్నారన్నారు.రూ.30వేల కోట్ల పెట్టుబడులు అంటూ ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి రాజధాని లేదని, సరైన నాయకత్వం కుడా లేదని,ఇలాంటి ప్రభుత్వంపై పెట్టుబడిదారుల్లో ఎలా నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రభుత్వం పెట్టుబడిదారుల సదస్సు పేరిట రెండు రోజుల్లో రూ.175 కోట్లు ప్రజాధనాన్ని తగలేసిందని విమర్శించారు. రాష్ట్ర ఐటీ మంత్రి కోడిగుడ్డును ఇంకా మర్చిపోలేక పోతున్నారని ఏద్దేవా చేసారు. వారి శాఖ విడుదల చేసిన ప్రకటనలు సీఫుడ్ కోడిగుడ్లునుకుడా కలిపేసారని ఆరోపించారు. సీఫుడ్ అంటే చేపలు రొయ్యలు అని తెలుసని,మరి కోడి గుడ్డు ఆ జాబితాలోకి ఎలా చేరిందని నాదెండ్ల ప్రశ్నించారు.దేశంలోనే సీఫుడ్ ఎగుమతుల్లో రాష్ట్రం నెంబరు వన్ స్థానంలో ఉందని అసత్యాలు చెబుతున్నారన్నారు.ఇటువంటి మంత్రులు శాఖల్ని ముందుకు తీసుకుని వెళ్తున్నారని ఏద్దేవా చేసారు.



## వెంకన్న ఆశీస్సులందుకున్న జస్టిస్ విక్రమ్‌నాథ్

**తిరుమల, మార్చి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న జస్టిస్ కుటుంబానికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న న్యాయమూర్తి కుటుంబం తొలుత ధ్వజస్తంభానికి మొక్కరు. ఆనందనిలయంలోనికి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్, ఆలయ అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి చిత్రపటం బహూకరించారు.

## కాణిపాకంలో ఘనంగా మహాపూర్ణాహుతి

**కాణిపాకం, మార్చి 5 ప్రభాతవార్త:** సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీస్వయంభు శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో ఈనెల 3 నుండి 5 వరకు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న లక్షమోదక లక్ష్మీ గణపతి హావనము మహాయఙ్ఞం కార్యక్రమంను చివరి రోజు ఆదివారం మహాపూర్ణాహుతి కార్యక్రమంను శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. లోక క్షేమం కోరుతూ దేశం సుభిక్షంగా వుండాలని రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కాణిపాకం ఆలయంలో లక్షమోదక లక్ష్మీ గణపతి హావనమును విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి, పీఠం ఉత్తరాధికారులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానంద్రేంద్ర సరస్వతి స్వాముల వారి పర్యవేక్షణలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, ఋత్వికులు మూడు రోజుల పాటు జరుగనున్న లక్షమోదక లక్ష్మీగణపతి హావనము మహాయఙ్ఞంను శుక్రవారం నుండి నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈమేరకు చివరి రోజు ఆదివారం యాగశాలలో స్వామీజీల ఆధ్వర్యంలో మహాపూర్ణాహుతి కార్యక్రమంను నిర్వహించారు. ఉదయం స్వామీజీలు స్వామివారిని దర్శించుకున్న అనంతరం యాగశాలకు చేరుకుని యాగశాలలోని స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక హారతి కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా ఋత్వికులు, అర్చకులు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ గణపతిపూజ, మణ్టపారాధన, మూలమన్త్ర జపము, మోదకహావనము, మహాపూర్ణాహుతి, మహా నివేదన, నీరాజనం కలశోద్వాసన పూజా కారక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వమించారు. యాగశాలలో స్వామీజీల ఆధ్వర్యంలో మహాపూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించిన అనంతరం యాగశాలలోని ప్రధాన కలశాన్ని మంగళవాయిద్యాల నడుమ ప్రధాన ఆలయంలోకి తీసుకువెళ్ళి స్వామివారి మూలమూర్తికి అభిషేకించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజావరోహణం కార్యక్రమం నిర్వహించారు. అలాగే అతిథిలకు మహదాశీర్వచనం, పూజలను దిగ్విజయంగా నిర్వహించిన పండితులు, అర్చకులు, ఋత్వికులకు ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులకు స్వామీజీలు లక్ష మోదక లక్ష్మీగణపతి హావనము విశిష్టత గురించి వివరించి దివ్య ఆశీస్సులు అందజేశారు.

## 'దేవాంగులకు నామినేటెడ్ పోస్టు కేటాయించాలి'



**విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఆ సమావేశములో రాష్ట్ర అధ్యక్షుడు దేవాంగ కర్ణ నాగరాజు మాట్లాడుతూ వస్త్ర రంగంలో ప్రధానమైన చేనేత కులంలో మొత్తం 19వర్గాల్లో ముఖ్యమైన ఎస్.టి.డి (సాలి, తొగట, దేవాంగ) కులముల్లో శాలీలు, తొగటలకు నేటి ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవులు ఇచ్చింది. మరి దేవాంగులకు ఎందుకు గుర్తించలేదు. పార్టీలలో సేవలందిస్తున్న మమ్మల్ని విస్మరించడం మీకు తగదు. తక్షణమే ఒకఎమ్మెల్యే నామినేటెడ్ పోస్టును దేవాంగులకు కేటాయించాలన్నారు. రాబోవు 2024 శాసనసభ ఎన్నికల్లో అన్ని పార్టీలు మా దేవాంగు లకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించి, చీరాల, రాజ మండ్రి, పెద్దాపురం, పుట్టపర్తి మొదలగు నాలుగు నియోజకవర్గాల్లో మాకు అవకాశం కల్పించాల న్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హిందు పురం స్థానం దేవాంగులకే కేటాయించాలన్నారు. దేవాంగులకు ఉచిత పిజివిద్యతోపాటు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. చేనేత ప్రధానవృత్తి కావడం వలన చేనేతలకు నూలు కొనుగోలు దగ్గర నుండి వస్త్రం అమ్మకం వరకు పలుమార్లు దశల వారీగా జిఎస్టీ అమలు చేయడం వల్ల చేనేత నడ్డి విరుస్తున్నానన్నారు. చేనేత వస్త్రాలపై నేత ముడి సరుకులపై జిఎస్టీని ఎత్తి వేయాలన్నారు. అర్హత ఉన్న చేనేత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని, ప్రభుత్వమే చర్యలు తీసుకొని సాంకేతిక కారణాలను సరిచేసుకొని అందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుచ్చల రామకృష్ణ, కోశాధికారి ఉప్పు కనకరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, దేవాంగ కుల శ్రేయోభిలాషులు, ప్రతినిధులు రాష్ట్ర నలుమూలల నుండి హాజరయ్యారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యలపై వినతులు



వైజాగ్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర యూనియన్ అద్యక్షుడికి వినతిపత్రం ఇస్తున్న సచివాలయ ఉద్యోగులు

**రాజవొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త:** సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ ఆదివారం విశాఖపట్టణంలో జరిగిన ఆత్మీయ సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఉద్యోగుల సంఘ అద్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డికి అల్లూరి జిల్లా యూనియన్ జనరల్ సెక్రటరీ చెక్కా రమేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వినతిపత్రంలో సమస్యలు ఇలా ఉన్నాయి. సెల్ సిగ్నల్ సరిగాలేని కారణంగా బయోమెట్రిక్, ఫేసియల్ హాజరు మినహాయింపు, ఎన్నికల బియల్‌ఓల విధుల్లో మినహాయింపు, గ్రేడ్.5 పంచాయతీ కార్యదర్శికి డిడిఓ హోదా, స్పష్టమైన ప్రమోషన్ ఛానల్ కల్పించడం, ఏరియల్, ఇంక్రిమెంట్లు, బదిలీలు కల్పన, సిగ్నల్ లేని సచివాలయాలకు బియస్ఎన్ఎల్ సిగ్నల్ ఏర్పాటు, మహిళా పోలీసులకు రాత్రి విధుల్లో మినహాయింపు, రాజకీయ ఒత్తిడులు, దాడులు లేకుండా చూడటం, కారుణ్య నియామకాలు, రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకుని వారిని సర్వీసు రెగ్యులర్ చేయాలని వంటి సమస్యలను ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా యూనియన్ జనరల్ సెక్రటరీ చెక్కా రమేష్, వర్కింగ్ ప్రసిడెంట్ సోముల కిషోర్‌కుమార్, వైస్ ప్రసిడెంట్ పొట్టబోయిన శ్రీనివాస్‌దొర, సింహాద్రి, రామరాజు, గంగవరం, చింతూరు మండలాల సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో ఎంపి కేశినేని

**తిరుమల,మార్చి5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం ఎంపి కేశినేని నాని కుటుంబంతోకలసి వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**తిరుమల,మార్చి5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతామంచి జరగాలని ప్రార్థించినట్లు వైఎస్సార్సీ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### అనధికారిక కౌంటర్లకు అడ్డులేదు

# దేవస్థానం కౌంటర్లకు దిక్కులేదు



పాతాళ వినాయక ఆలయం ఎదురుగా రు.8.5లక్షలతో నిర్మించిన రాహుకేతుదోషనివారణ పూజల సామగ్రిని ప్యాకింగ్ చేసే భవనం

### ప్రారంభోత్సవాలకు నోచుకోని భవనాలు

**శ్రీకాళహస్తి,మార్చి 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం వ్యాపారసంస్థగా మారిపోతుంది. ఇక్కడ అనధికారిక కౌంటర్లు యుద్ధ ప్రాతిపదికపై వెలుస్తాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా కొంత కాలంగా ఆలయానికి సంబంధించిన స్థుపద మండపం ఆవరణ అంతా వ్యాపారసంస్థలకు దేవస్థానం అనుమతించటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.ఇక్కడ దేవాదాయశాఖ అనుమతి లేకుండా అనధికారికంగా కౌంటర్లు వెలుస్తున్నాయి.అయితే దేవస్థానం లక్షలకు లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాల ప్రారంభోత్సవానికి సుమూహూర్తమే లేదన్నట్లు మారింది.ఈ గందరగోళ పరిస్థితి ఏమిటన్న చర్చచోటు చేసుకుంది.

**దేవస్థానం భవనాల ప్రారంభోత్సవం ఎప్పుడు?**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజల సామగ్రిని ప్యాక్ చేసే మండపం రాహుకేతుదోష నివారణ పూజలు రూ.750లు నిర్వహించే మండపం పక్కన ఉంది. అలాగే రాహుకేతుదోష నివారణ పూజాల టిక్కెట్లు (రూ.500లు, రూ.750ల)విక్రయించే కౌంటర్లు ఇక్కడే ఉన్నాయి. ఈ పూజా సామగ్రి స్టోర్స్‌కు పంపటానికి రూ.750ల పూజల మండపం ఎదురుగా ఉన్న క్యూలైన్లను దాటుకొని రావాల్సి ఉంది. దాంతో ఈ సమస్యలను గుర్తించిన దేవస్థానం అధికారులు, ఇంజనీరింగ్ శాఖ మంచినిర్ణయం తీసుకున్నారు. పాతాళ వినాయక ఆలయం ఎదురుగా రూ.8.5లక్షలతో ఓ భవనం నిర్మించారు. అలాగే మరో రూ.2.7 లక్షలతో రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు విక్రయించే కౌంటర్లను ఏర్పాటు చేసారు. నిర్మాణాలు పూర్తిఅయి నెలలు గడుస్తున్నా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు.పాలకులు పట్టించుకోరు.అధికారులు స్పందించరు. సమస్యను గుర్తించిన అధికారుల స్పందన మంచిదే కానీ అమలు చేసిన నిర్ణయాన్ని అమలు చేయటంలో ఎందుకు మీన మేషాలు లెక్కిస్తున్నారో అర్ధం కావటం లేదు.

**అనధికారిక కౌంటర్లు యుద్ధ ప్రాతిపదికపై:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇ టీవల కాలంలో అనధికారిక కౌంటర్ల ఏర్పాటు చకచకా సాగిపోతుంది.కానీ అధికారిక కార్యక్రమాలు అమలులో జాప్యం చోటు చేసుకుంటుంది. మహాశివరాత్రికి గతంలో ఎన్నో ప్రారంభోత్సవాలు ఏర్పాటు చేసేవారు.అయితే ఈ ఏడాది ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమలులోకి రావటంతో ప్రారంభోత్సవాలు అమలు జరగలేదు. దాంతో పలు ప్రతిష్టాత్మక నిర్మాణాలకు పూజలు నిర్వహించి చేతులు దులుపుకున్నారు. స్థుపద మండపం, 2,3వ గేట్ల వద్ద దుకాణాలు ఇబ్బడిముబ్బడిగా ప్రారంభమౌతున్నాయి. కానీ దేవస్థానం లక్షలకు లక్షలు వెచ్చించి చేపట్టిన నిర్మాణాలు మాత్రం ప్రారంభోత్సవాలకు నోచుకోవటం లేదు.

**ఇఒ వివరణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్మించిన పాతాళ వినాయక ఆలయం ఎదురుగా ఉన్న కొత్త నిర్మాణాలకు సంబంధించి ఇఒ మురళీధర్‌రెడ్డిని వివరణ కోరగా నాలుగైదు రోజుల్లో ప్రారంభోత్సవం చేస్తామని వివరణ ఇచ్చారు.మహాశివరాత్రికి ముందే ప్రారంభించాలని భావించామని కానీ సాధ్యం కాలేదన్నారు.

## ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేయలేదు, విజ్ఞప్తి చేసాం

### ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర ప్రభుత్వంపై తాము రాష్ట్ర గవర్నర్‌కు ఎటువంటి ఫిర్యాదు చేయలేదని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ మీడియాకు తెలిపారు.ప్రభుత్వం తమను తప్పుగా అర్థం చేసుకుందన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు,పెన్షనర్లు ఫించనులు మొదటి తారీఖునే ఇవ్వాలని తాము గవర్నర్‌కు విజ్ఞాపన పత్రం అందజేసాం.అయితే ప్రభుత్వం ఆ పత్రాన్ని ఫిర్యాదుగా భావించిందని విచారం వ్యక్తం చేసారు. గవర్నర్‌ను తాము కలుసుకున్న తరువాత తమ సంఘం గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదని నోటీసులు జారీ చేసారన్నారు.ఎసిబి కేసులు ఎదుర్కొంటున్న వారిని విచారణ అధికారిగా పేర్కొన్నారని వ్యాఖ్యానించారు.కింది స్థాయి ఉద్యోగులను సస్పెండ్ చేసారని ఆవేదన వ్యక్తం చేసారు.తాము ప్రజాస్వామిక హక్కులను అనుసరించే గవర్నర్‌ను కలిసామన్నారు. జీతాలు,పెన్షనులు సకాలంలో చెల్లించే విధంగా చట్టం చేయాలని విజ్ఞప్తి చేసామన్నారు.

ఇందులో తప్పేమీ ఉందో ఆలోచించాల న్నారు. ప్రభుత్వ వ్యవస్థలో ఉన్నప్పుడు జరుగు తున్న అంశాలపై గవర్నర్‌కు తెలియజేయడంలో తప్పులేదన్నారు.ఈ అంశంపై న్యాయపోరాటం జరుగుతుందన్నారు.సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్లు తప్పించి ప్రభుత్వంతో తమకు ఎలాంటి వైరుధ్యాలు లేవన్నారు.ఉద్యోగులు తమ విధుల విషయంలో రాజీపడరన్నారు.అయితే సమస్యల పరిష్కారం కోసం కార్యచరణ తప్పని సరిగా ఉంటుందన్నారు.

వార్త

ప్రభుత్వ చర్యలు తాత్కాలికం. ప్రజల మధ్య సంబంధాలు శాశ్వతం-జాన్ రస్కిన్

-సమ్మర్‌వెల్స్

# మారని పుతిన్ ధోరణి!

ఉక్రెయిన్‌పై తన దండయాత్రను నిరాఘాటంగా కొనసాగిస్తున్న పుతిన్ ఇంతటి భారీస్థాయిలో ప్రతిఘటనవస్తుందని తొలినాళ్లలో ఊహించలేదు. ఏడాది పూర్తయిన తర్వాత కూడా ఉక్రెయిన్‌ను తన దారికి తెచ్చుకోలేకపోయామని, ఇందుకు గల కారణాలను అన్వేషించుకోవడంలోనే నిమగ్నం అయ్యారు. ఇపుడు కొత్తగా ఆత్మాహుతి దాడులకు కొత్త ఎత్తుగడ వేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే వాగ్నార్ వంటి తిరుగుబాటుదారులున్న అత్యంత క్రూరమైన ప్రైవేటు ఆర్మీ ఉక్రెయిన్‌లో ఉంది. సుమారు 50వేలమంది వరకూ ఈ ప్రైవేటు సైన్యం ఓపక్క యుద్ధంలో పాలుపంచుకుంటోంది. మరోవైపు నుంచి రష్యా సైనికబలగాలు,యుద్ధట్యాంకులు, వైమానిక దాడులు ఉక్రెయిన్‌పై రష్యా దారుణ మారణహోమం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఏదిఎలాఉన్నా యుద్ధం ముగించేందుకు మాత్రం పుతిన్ అంగీకరించడంలేదు. ఉక్రెయిన్ స్వాధీనంతోనే యుద్ధవిరమణ అన్నట్లుగా తన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి సైతం ఈ యుద్ధ విరమణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, యుద్ధం వెంటనే నిలిపివేయాలని కోరుతూ తీర్మానాలు చేయడం, మానవహక్కుల ఉల్లంఘనలపై హెచ్చరికలు చేయడం వంటివి చేసినా ఎక్కడా పుతిన్‌లక్ష్యపెట్టలేదు. దీనికితోడు నాటో సైనిక దళాలనుంచి భారీఎత్తున ఉక్రెయిన్‌కు ఆయుధ సాయం అందుతుండటంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తొలిసారి ఉక్రెయిన్‌లో పర్యటించడం, బ్రిటన్‌ప్రధాని రిషిసునక్ కూడా ఉక్రెయిన్‌లో పర్యటించి అన్నివేళల్లోను అండగా ఉంటామని ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మద్దతు ప్రకటించడం వంటి సంఘటనలను పుతిన్ ఎంతమాత్రం జీర్ణించుకోలేకపోయారనే చెప్పాలి. యుద్ధం కారణంగా సాయుధగ్రూపుల ప్రాబల్యం పెరిగిపోయింది. వాగ్నార్ వంటిప్రైవేటు కంపెనీలతోపాటు అనేక ప్రాంతీయ బెటాలియన్లను పుతిన్ ఉక్రెయిన్‌కోసం ఏర్పాటు చేసుకున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విరమించేది లేదని, పాత రష్యా కూటమి ఆవిర్భావమే తన లక్ష్యం అంటూ ముందుకుపోతున్న పుతిన్ యుద్ధానికి అమెరికా, ఇతర పాశ్చాత్యదేశాలే కారణమని ప్రత్యారోపణలు చేస్తూ వచ్చారు. ఎలాంటి ప్రతిఘటన ఎదురయినా సరే ఎంత దూరం అయినా పుతిన్ మొండిగా వెళతారని ఆయన సన్నిహితులే చెపుతున్నారు. సైనిక ప్రతిఘటన తప్ప వేరే ఏదీ కూడా పుతిన్‌ను ఆపలేదని అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడంలో తన తప్పు ఎంత మాత్రం లేదని, కేవలం అమెరికా ఇతర పాశ్చాత్య దేశాలే కారణం అని వాదించారు. రష్యా, అమెరికా మధ్య అమలులో ఉన్న అణ్వాయుధ నియంత్రణ చిట్టచివరి ఒప్పందం రద్దుచేసుకోవాలని భావిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇదే జరిగితే అణుయుద్ధం ముప్పు సైతం పొంచి ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. పైగా ఈనిర్ణయం యుద్ధాన్ని ఆపాలన్న ఆలోచన కూడా పుతిన్‌కు లేదని తెలియజేస్తున్నట్లుగా ఉంది. రష్యాపై ఎనలేని ఆంక్షలు విధించడానికి కారణం ఆయన అనుసరిస్తున్న వైఖరే కారణమని పాశ్చాత్యదేశాలు భావిస్తున్నాయి. పుతిన్ అన్ని ఒప్పందాలను ఉల్లంఘించారని, రష్యా ఉక్రెయిన్ మధ్య ద్వైపాక్షిక ఒప్పందం, కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ ఏర్పాటుపై ఒప్పందం వంటివి అన్ని ఉల్లంఘించారని వాదిస్తున్నాయి. యుద్ధంచేస్తున్న ఉక్రెయిన్‌తో ఉన్న అంతర్జాతీయ సరిహద్దు ఒప్పందం, యుఎన్ ఛార్టర్, 1975నాటి హెల్సింకి చట్టం, బుడాపెస్ట్ ఒడంబడిక, ఇలా అన్నీ ఆయన ఉల్లంఘించినవేనని అమెరికా వంటి దేశాలు ఆరోపిస్తున్నాయి. పైగా నాటోకూటమి తూర్పు వైపు విస్తరించరాదన్న 1990నాటి ఒప్పందానికి కట్టుబడి లేవని కూడా ఇపుడు పుతిన్ ఆరోపిస్తున్నారు. అధ్యక్ష పదవికి వచ్చిన తొలినాళ్లలో నాటోను పెద్ద ముప్పుగా చూడని పుతిన్ ఉక్రెయిన్‌పై స్పందించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తన ప్రతిభ, ప్రతిష్ట అంతరించిపోకుండా చూసుకునేందుకే ఇపుడు పుతిన్ పాత యుఎస్‌ఎస్‌ఆర్ కూటమిని తెస్తానని చెపుతున్నట్లుగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అదేవిధంగా చైనా అధ్యక్షుడి తరహాలోనే రష్యాకు శాశ్వత అధ్యక్షుడిగా కొనసాగేందుకు రాజ్యాంగాన్ని సైతం మార్చే యత్నంచేసిన పుతిన్ ఇపుడు ఉక్రెయిన్‌పై జరుగుతున్న యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి ఎంత మొత్తుకున్నా నిలిపివేస్తారని భావించడం అర్థరహితమేనని చెప్పకతప్పదు. పైగా ఇపుడు రానున్న ఎన్నికల కోసం ఆయన ఒక వేదికను కూడా సిద్ధం చేసుకుంటున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని భూతద్దంలో చూపిస్తున్నాయంటూ పాశ్చాత్య దేశాలపై ఎదురుదాడికి దిగుతున్నారు. యుద్ధం ప్రారంభించినప్పటి నుంచి లక్షలమంది రష్యన్లు దేశం వీడివెళ్లిపోయారు. యువకులు, నిపుణులు, మేధావులు, విద్యావంతులు ఎంతోమంది వీరిలో ఉన్నారు. వీరందరి వలసల కారణంగా ఆర్థికవ్యవస్థ కొంతమేర దెబ్బతింటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. సేవల రంగం అడుగంటుతుంది. రష్యా ఆర్థికవ్యవస్థ మరింతగా క్షీణించిందనే చెప్పాలి. వీటికితోడు యుద్ధం మాటున రష్యాలో ఇపుడు సాయుధ గ్రూపుల ప్రాబల్యం పెరిగిపోయింది. రష్యారక్షణ మంత్రిత్వశాఖకు ఇక్కడి ప్రైవేటు గ్రూపులతో ఒక విధంగా అంతర్యుద్ధమే నడుస్తున్నదని చెప్పాలి. దేశసుస్థిరతకు, అభివృద్ధికి ఈ ప్రైవేటు సైనికముఠాలు అడ్డంకులుగా మారతాయన్నది అక్కడి ప్రజల వాదన. ఎన్ని విమర్శలు వచ్చినా సరే ఇపుడు ఉక్రెయిన్‌తన దారికి తెచ్చుకోడానికే పుతిన్ మొగ్గుచూపుతున్నాడు. అందుకోసమే ఇపుడు ఆత్మాహుతి దాడులకు కొత్త కుట్రలు పన్నుతున్నట్లు బయటపడింది. అదే జరిగితే ఉక్రెయిన్ మరింత విధ్వంసానికి లోనవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

బలహీనమైన, వివేకరహితమైన ప్రభుత్వానికి పరిపాలించే హక్కు ఉండదు. అట్టి ప్రభుత్వం వెంటనే ఆ స్థానాన్ని ఇతరులకు వదిలేయాలి.



మహాత్మాగాంధీ

పర్వతం ప్రదేశాన్ని మార్చిందంటే నమ్మవచ్చునేమో కాని, మనిషి తన ప్రవర్తనను మార్చుకున్నాడంటే మాత్రం నమ్మశక్యం కాదు.



మహామెట్

# ప్రజావాక్కు



## ఓటు వాక్కు దుర్వినియోగం చేసుకోవద్దు!

రాష్ట్రంలో ఒకమంత్రికి ఆదాయం పన్నుశాఖబినామీ లావాదేవీలను ధృవీకరిస్తూ నోటీసులు జారీ చేసింది. మరో మంత్రికి, మాజీ మంత్రికి న్యాయస్థానాలు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీచేయడం చూశాం. అంటే పాలకులు,ప్రభుత్వం, అధికారులు చట్టాలపై ఏమాత్రం గౌరవం భయం లేకుండా పాలన కొనసాగిస్తున్నారు. ఈ విపరీత పోకడలతో న్యాయస్థానాల్లో కేసులు పెరిగిపోవడం, పరిష్కారానికి నోచుకోని దుస్థితి. కొద్ది రోజులక్రితం కేంద్ర న్యాయశాఖమంత్రి కేసులు పెరిగిపోవడానికి జడ్జీల తప్పుకాదు. వ్యవస్థల తప్పు అని చెప్పారు. నిజానికి వ్యవస్థల కంటే కూడా ఈ దుస్థితికి ప్రజలనే తప్పుపట్టాలి. ప్రలోభాలకు లొంగి ఏమాత్రం చట్టాలపై గౌరవం, భయం, వ్యక్తిత్వంలేని వారికి ఓట్లు వేసి అధికారం అప్పగించడం వలన వస్తున్న దుష్పరిణామాలపై అసలు కారణం. ఈ పోకడలతో భావితరాల ముందు దోషులుగా నిలబడక తప్పదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## కొడిగట్టిన దీపంలా ప్రభుత్వ విద్య

ప్రాథమిక విద్యారంగాన్ని సముద్ధరించాలన్న సంకల్పం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలనుంచి గట్టిగా వినవస్తున్నా, ప్రభుత్వ పాఠశాలలో దశాబ్దాల తరబడి తిష్ట వేసిన మౌలిక సమస్యలు ఈ యేడాది వెంటాడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 28 లక్షల మంది,ఆంధ్రప్రదేశ్‌లో 37లక్షలమంది విద్యనభ్యసిస్తున్నారు. ఎప్పటిలాగే ఈ చదువులు వానాకాలం చదువులుగా సాగుతున్నాయనడంలో సందేహంలేదు. రాశిలోతప్ప వాసిలో ఎంతో వెనుకబడినదృశ్యమే.మన విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతున్నది. ప్రాథమికస్థాయి ఉపాధ్యాయ శిక్షణను మెరుగుపర్చడం,పిల్లల్ని కేంద్రీకృత బోధనవైపు మళ్లించడం సంస్థాగత లోపాలుఅనేకం. ప్రైవేట్‌పాఠశాలల్లో నాల్గవవంతుసీట్లను పేద పిల్లలకోసం కేటాయించాలనే నిబంధన అమలు కావడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్,శ్రీకాకుళం

## ర్యాగింగ్ నివారణ కమిటీలు అవసరం

రాష్ట్రంలోనిప్రతివిద్యాసంస్థలలో ఇంటర్మీడియేట్,డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్, యూనివర్సిటీలలో,మెడికల్ కాలేజీలలో ఇంజినీరింగ్ కళాశాలలో తప్పనిసరిగా ర్యాగింగ్ నివారణ కమిటీలు ఏర్పాటుచేయాలి.రోజురోజుకు ఉన్నత విద్యాసంస్థలలో విద్యార్థులపై యాసిడ్ దాడులు,అత్యాచారాలు, వేధింపులు జరుగుతున్నాయి.విద్యార్థి సంఘాలు,లెక్చరర్స్,ప్రొఫెసర్స్, విద్యాశాఖ, పోలీసు శాఖ, మహిళా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## భద్రతా పర్యవేక్షణ ఏది?

రాష్ట్రంలో పలుకర్మాగారాల్లో ప్రమాదాలుచేసుకోంటున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. ఈ ప్రమాదాల్లో ఎంతోమంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. వారి మీద ఆధారపడిన కుటుంబాల పరిస్థితి దయనీయం. మరోవైపు ఇలా ప్రమాదాలు జరిగిన కర్మాగారాలు మూతపడటం, ఉత్పత్తి నిలిచిపోవడంతో ప్రభుత్వానికి పన్నులరూపంలో రావాల్సిన ఆదాయం లేకుండా పోతుంది. సమస్యకు మూలకారణం ప్రభుత్వం ఆయా కర్మాగారాల్లో భద్రతాచర్యల పర్యవేక్షణకు తగ్గినంత మంది సిబ్బందిని నియమించకపోవడం. ప్రమాదాలు జరిగిన తర్వాత కూడా నామమాత్రపుకంటితుడుపుచర్యలతో సరిపెడుతున్నారు. మౌలిక సమస్యలపై దృష్టిపెట్టకుండా పెట్టుబడులనుఆహ్వానించడం వల్లపెద్దగా ప్రయోజనంఉండదని పాలకులు తెలుసుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ఎన్నికల కమిషన్

ప్రధానఎన్నికల అధికారి,మిగతా ఎన్నికల అధికారుల నియామకంపై సుప్రీంకోర్టు మంచిసూచన చేసింది. ఇంతవరకూ జరుగుతున్నట్టు ఇకపైప్రభుత్వం సిఫార్సు మేరకు వారిని నియమించడం కాకుండా ఒక ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సు మేరకు నియమించాలని చెప్పింది. ఆ ఉన్నతస్థాయి కమిటీలో ప్రధాని, పార్లమెంటులో ప్రతిపక్షనాయకుడు, ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉంటారు. ఒకవేళ ప్రతిపక్ష నాయకుని హోదా ఏ పార్టీకి దక్కకపోతే ప్రతిక్షానికి చెందిన నేత సభ్యునిగా ఉంటారు. ఈ ప్రక్రియ ద్వారాప్రభుత్వం పాత్ర కుదించబడి, నియమించబడ్డ అధికారిపై ప్రభుత్వపు నీడపడడం తగ్గుతుంది. ఆయన తమని నియమించిన వారిపట్ల కృతజ్ఞత, రుణభారం తగ్గిస్వతంత్రంగా వ్యవహరించే వీలుంటుందన్నది న్యాయపాలిక భావన. ఇది మంచి ఆదేశం. ఈ ఆదేశాన్ని ప్రభుత్వం చట్టం రూపంలోకి తీసుకురావాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## నిధులు లేని కేటాయింపులు ఎందుకు?

రాష్ట్ర బడ్జెట్‌లో అనేకశాఖల్లో కేటాయింపులు జరిగినా పనులకు మోక్షం లభించని దుస్థితి. కారణం ఆర్థికశాఖ నిధులు విడుదల చేయకపోవడం! మరోవైపు చేసిన పనులకు చెల్లింపులు జరగక బకాయిలు పెరిగిపోతున్నాయి. పదకొండు నెలలు గడిచినా నిధులు విడుదల చేయలేని పరిస్థితి అంటే ఇక కేటాయింపులు ఎందుకు?అప్పుతెచ్చుకోవడానికా?మరలలెక్కకుమించి అప్పులు చేస్తున్నారు. ఈ డబ్బంతా ఎక్కడికిపోతుంది? పాలనలో పారదర్శకత, నిజాయితీ పూర్తిగా లోపించాయని చెప్పాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కార్పొరేట్ చదువులకు బలవుతున్న విద్యాకుసుమాలు

**ప్రధానంగా ఇంటర్మీడియేట్ నుండి విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. విద్య అనేది భవిష్యత్తుకు కీలకం. దాంతో ఇంటర్మీడియేట్ విద్యార్థులపై ఒత్తిడి తీవ్రంగా ఉంటోంది. లేలేత నూనూగు మీసాలతో పలు విషయాలపై అయోమయంలో పడే వయస్సు అది. దేనిమీద కూడా స్పష్టత వచ్చే వయస్సు కాదు.పైగా బాహ్య ప్రపంచం అనేది లేకపోవడం. ఇతరులతో సామాజిక సంబంధాల్లోకి వచ్చే వెసులుబాటు లేకపోవడం వారిని అంతర్ముఖులుగా తయారు చేస్తోంది. చదువులో పోటీపడలేని నిస్సహాయ స్థితికి విద్యార్థులు చేరుకుంటున్నారు. విద్యాసంస్థలు, తల్లిదండ్రులు వారికి చాయిస్ లేకుండా చేస్తున్నారు.చదవడమో, చావడమో అనే అంతిమస్థితికి వారిని నెట్టేయడమే అసలు కారణం.**

**ఎం. సోమేశ్వరరావు**

తెలుగు రాష్ట్రాల్లో కార్పొరేట్ కళాశాలల ధనదాహానికి ముక్కుపచ్చలారని విద్యార్థుల జీవితాలు బలైపోతున్నాయి. తమ పిల్లలు ఉన్నతంగా చదువుకోవాలన్న తల్లిదండ్రులకు చివరకు పిల్లలే లేకుండాపోతున్నారు. కార్పొరేట్ కళాశాలల్లో సెంట్రల్ జైళ్లను తలపించే విధంగా విద్యావ్యవస్థ ఉండడంతో మానసిక ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నారు. విద్యార్థులు హాయిగా చదువుకోవాల్సిన సమయంలో తమ జీవితాలను అర్థాంతరంగా ఆర్పేసుకుంటున్నారు. ఇలాంటి విద్యార్థుల బలవన్మరణాలకు కొన్ని కళాశాలలు అడ్డాలుగా మారుతున్నాయి. అయినా విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కార్పొరేట్ కళాశాలలంటే మార్కులు,ర్యాంకులేకాదు ఆత్మహత్యలు, విద్యార్థుల మరణాలు కూడా వినిపిస్తాయి. చదువుల తల్లి సరస్వతి కొలువై ఉండాల్సిన కళాశాలల్లో మరణ మృదంగాలు మోగుతున్నాయి. తీవ్రమైన ఒత్తిడిని తట్టుకోలేక భవనాలపై నుంచి దూకి చనిపోయే విద్యార్థులు కొంత మందైతే, ఫ్యాన్లకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంటున్న విద్యార్థులు మరికొంత మంది. ఇరుకిరుగు గదుల్లో చాలీచాలని అన్నం పెడుతూ రోజుకు 12గంటలు, 13 గంటలు చదివించేలా తయారైన కార్పొరేట్ కళాశాలల టైంటేబుల్ చూస్తే అమ్మో అనిపిస్తుంది.ఇటు వారిటైం టేబుల్‌కు అనుగుణంగా చదవలేక,అటు ఆ విషయాలను తల్లిదండ్రులకు చెప్పలేక చాలామంది విద్యార్థులు వారిలో వారే కుమిలిపోతున్నారు. మరికొంత మంది ఈ మానసిక ఒత్తిడి నుంచి విముక్తి కలిగించుకోవడం కోసం ప్రాణాలను తీసేసుకుంటున్నారు.ఒకటి కాదు రెండు కాదు తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా కార్పొరేట్ కళాశాలల్లో విద్యా విధానం మాత్రం మారడం లేదు. మార్కుల వేటలో చివరకు తమ ప్రాణాలను బలిపెడుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే విద్యాలయాలు కాస్త స్మశానాలుగా మారే పరిస్థితి ఉంది. ఎంతో మంది భావితరాల పౌరులు తమ భవిష్యత్తును కోల్పోయే పరిస్థితి నెలకొంటోంది. ఇప్పటికైనా ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకోకపోతే ఇంకా చాలామంది పిల్లలు తమప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం అయిన గుంటూరు, విజయవాడ,విశాఖపట్నం లాంటిచోట్ల మొత్తం కూడా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు దండిగా వచ్చాయి. వాటి మధ్య పోటీ కూడా పెరిగింది. ఆ కాలేజీలకు ర్యాంకులు వస్తున్నాయనే ఉద్దేశంతో వాటినే తల్లిదండ్రులు ఎంచుకుని తమపిల్లలను వాటిలో చేరుస్తున్నారు. అయితే ఫలితాల కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీలు విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెడుతున్నాయి.పుస్తకాలు పట్టుకుని చదువుతూ ఉండడం,రోజువారీ లేదా వారంవారీ పరీక్షలు రాయడం మాత్రమే వారి జీవితంగామారిపోయింది.బాహ్య ప్రపంచంతో దాదాపుగా సంబంధాలు, ఓ నిర్బంధ జీవితాన్ని గడుపుతున్న పరిస్థితి ఉంది. దాంతో విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు.ఈ ఒత్తిడివల్ల విద్యార్థులు కోల్పోతున్న మానసిక స్థైర్యాన్ని అటు తల్లిదండ్రులు కానీ, ఇటువిద్యాసంస్థలు కానీ పట్టించుకోవడం లేదు. అలా ఒత్తిడికి గురవుతున్న వారికి కళాశాలలో సైకాలజిస్ట్‌తో అవగాహన సదస్సు కార్యక్రమాలు విద్యాసంస్థలు నిర్వహించడం లేదు. తమ పిల్లలు డాక్టర్ కావాలని, ఐఐటి సీటు రావాలని ఆశతో తల్లిదండ్రులు కార్పొరేట్ కాలేజీల వైపు మొగ్గుచూపుతున్నారు. ఇంతకముందు ఇంజినీరింగ్ చదువులపై మోజు చూపేవారు. కానీ ఇంజినీరింగ్ విద్య మామూలు డిగ్రీ విద్యాస్థాయికి దిగజారిపోయింది. లెక్కకు మించి ఇంజినీరింగ్ కాలేజీలు రావడంతో మామూలు విద్యార్థి కూడా ఎలాగో ఇంజినీర్ అవుతున్నాడు. దాంతో నిరుద్యోగం కూడా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్‌ను పీడిస్తోంది. దీంతో తల్లిదండ్రులకు డాక్టర్ చదువుపై మక్కువ పెరిగింది. అదేవిధంగా ఐఐటిపై కూడా మోజు ఉంది. తమ పిల్లల స్థాయిని అంచనా వేయకుండా వారి ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తల్లిదండ్రులు కార్పొరేట్ కాలేజీల్లోకి తమ పిల్లలను నెడుతున్నారు. పిల్లల అభిప్రాయాలను కూడా తల్లిదండ్రులు వినడానికి సిద్ధపడడం లేదు.దీంతో విద్యార్థులకు మరోదారి లేక తనువు చాలిస్తున్నారు. ప్రతిభ గల విద్యార్థులతో తమ పిల్లల



ను పోల్చుకోవడం కూడా తల్లిదండ్రులు చేస్తున్నారు. ఐఐటి వచ్చిన పిల్లను లేదా మెడిసిన్‌లో చేరిన పిల్లలను చూపించి తమ పిల్లలపై ఒత్తిడి పెంచుతున్నారు. ఇతరపిల్లలకు వచ్చేమార్కులను చూపించి తమ పిల్లలను తల్లిదండ్రులు నిలదీస్తున్నారు.దీంతో పిల్లలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇతరులతో పోల్చడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. మార్కులు సాధించకపోతే జీవితమే లేనట్లుగా తల్లిదండ్రులుభావిస్తున్నారు.దాంతో తమ పిల్లలను 24 గంటలు పుస్తకాలు ముందు పెట్టుకుంటే తప్పవారు శాంతించడం లేదు. టీవీలను, క్రీడలను అటకెక్కిస్తున్నారు. ఇది పిల్లలకు తల్లిదండ్రుల పట్ల వైముఖ్యాన్ని కూడా పెంచుతోంది. ఇందులో తల్లుల ఆగ్రహానికి పిల్లలు తీవ్రంగా గురవుతున్న విషయం కూడా కాదనలేం. కార్పొరేట్ విద్యాసంస్థలు పెట్టె ఒత్తిడివల్ల చాలా మంది పిల్లలు వ్యతిరేకిస్తున్నారు.ఆటలు, పాటలు,సరదాలు అన్నీదూరం. ప్రధానంగా ఇంటర్మీడియేట్ నుండి విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. విద్య అనేది భవిష్యత్తుకు కీలకం. దాంతో ఇంటర్మీడియేట్ విద్యార్థులపై ఒత్తిడి తీవ్రంగా ఉంటోంది. లేలేత నూనూగు మీసాలతో పలు విషయాలపై అయోమయంలో పడే వయస్సు అది. దేనిమీద కూడా స్పష్టత వచ్చే వయస్సు కాదు.పైగా బాహ్య ప్రపంచం అనేది లేకపోవడం. ఇతరులతో సామాజిక సంబంధాల్లోకి వచ్చే వెసులుబాటు లేకపోవడం వారిని అంతర్ముఖులుగా తయారు చేస్తోంది. చదువులో పోటీపడలేని నిస్సహాయ స్థితికి విద్యార్థులు చేరుకుంటున్నారు. విద్యాసంస్థలు, తల్లిదండ్రులు వారికి చాయిస్ లేకుండా చేస్తున్నారు.చదవడమో, చావడమో అనే అంతిమ స్థితికి వారిని నెట్టేయడమే అసలు కారణం.వారికి నచ్చినరంగంలో కాలు పెడితే ఆ రంగంలో పిల్లలు తమప్రతిభను ప్రదర్శించి ఆరంగంలో ఎదుగుతారనే భావన తల్లిదండ్రుల మనసుల నుంచి దాదాపుగా తొలిగిపోయింది. తమ పిల్లల అభిరుచిని బట్టి, చదువులో వారి స్థాయిని బట్టి కోర్సులను ఎంచుకోవాలనే వివేకం పూర్తిగా నశించింది.అందరూ డాక్టర్, ఇంజినీర్లో, కాలేరనే వివేచనా శక్తిని కోల్పోతున్నారు. అందుకే కార్పొరేట్ కాలేజీల వెంటపడుతున్నారు. ఈ విద్యాసంస్థల్లో కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీ జరుగుతున్నా సరైన నిబంధనలను పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోకపోవడం, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్, ఐఐటి లాంటి పేర్లతో తల్లిదండ్రులని మభ్యపెట్టి వారిదగ్గర నుండి లక్షలాది రూపాయలు దండుకుంటున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. దీనితో విద్యార్థులకు ఈ పరిస్థితి నెలకొంది. ఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి వాటిపై ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు జరిగిన సంఘటనలపై అనేక మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కూడా ఈవిద్యాసంస్థల పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వల్ల వారికి మరింతగా ఆజ్యంపోస్తున్నారు.విద్యార్థులు జీవితాలతో చెలగాటం ఆడే విద్యాసంస్థలపై అధికారులు కఠినమైనచర్యలు తీసుకున్నప్పుడుమాత్రమే ఇవి సాధ్యం.గతంలో విద్యాసంస్థలకు విశాలమైనఆటస్థలంఉండేది. క్రీడాపరికరాలు విద్యాసంస్థల్లో ఉండేవి. ఓ ఆటల పీరియడ్ కూడా ఉండేది. దానికో టీచర్ కూడా ఉండేవాడు.జనవరి 26 వస్తుందంటే సాంస్కృతి కార్యక్రమాల సందడి ఉండేది. వ్యాసరచన పోటీలు, వక్తృత్వపోటీలుండేవి. ఆటల పోటీలు ఉండేవి. ఇవన్నీ విద్యార్థులు ఆయా రంగాల్లో జాతీయ స్థాయిలోనో, అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధిస్తారని కాదు.పిల్లలు మానసికంగా ఆరోగ్యంగా ఎదగడానికి పనికివస్తాయని మాత్రమేఉండేవి.కానీ ఇప్పుడు అపార్టుమెంట్లలో కూడా విద్యాసంస్థలు నడుస్తున్నాయి. గాలీ వెలుతురు సోకని ఇరుకు గదులు. పిల్లలకు ఏ రకంగానూ ఊపిరాడని వాతావరణం ఉంటోంది. ఏం మాట్లాడితే ఏ ముప్పు వస్తుందో అనే భయం మధ్య విద్యార్థులు చదువుకొంటున్నారు. రేపు తమ తల్లిదండ్రులు కోరుకున్నట్లు సీట్లురాకపోతే తాము ఎదుర్కోబోయే పరిస్థితి ఏమిటనే భయాందోళనలకు గురవుతున్నారు. ఎదురు మాట్లాడడం కాదు, తమ అభిప్రాయాలను వెల్లడించడానికి కూడా అవకాశం లేని నిర్బంధ స్థితిని కార్పొరేట్ విద్యాసంస్థలు తయారు చేశాయి. గతంలో పదో తరగతి తర్వాత ప్రభుత్వ కాలేజీల్లో సీటు వస్తే అదృష్టంగా భావించేవారు. ఎయిడెడ్, ప్రభుత్వ కళాశాలలో సీటు వస్తే గోల్డ్‌మెడల్ సాధించినట్లుఉండేది. ప్రభుత్వ పాఠశాలల్లోనూ కాలేజీల్లోనూ చదివినవారు చాలామంది ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నారు. పెద్దగా డబ్బులు ఖర్చు కాకుండా గ్రామాల్లో ఉన్నా ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కళాశాలల్లో చదివినవారు సమాజంలో ఉన్నతస్థాయికి చేరుకున్నవారు చాలా మందే ఉన్నారు. తమ పిల్లవాడు చదువులో రాణించలేకపోతున్నాడని భావించినప్పుడు తల్లిదండ్రులు వేరేరంగానికి పంపించేవారు.కానీ ఇప్పుడు కార్పొరేట్ భూతం ఆవహించిన పాడుకాలం దాపురించింది. దీన్ని గుర్తించి తమ పిల్లలను సంఘజీవులుగా మలుచుకోవాలనే కోరిక తల్లిదండ్రులకు కలగకపోతే పరిస్థితి మరింత విషమిస్తుంది. ●

# ఎన్ని చట్టాలున్నా మహిళకు భద్రత కరవే!

**డాక్టర్ ముచ్చుకోట సురేష్‌బాబు**

చట్టాల గురించి కనీస అవగాహన దేశంలో ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యం. మహిళలపై దాడులు, లైంగిక హింసలు, వేధింపులు, భౌతికంగా నిర్మూలించడంలాంటి అఘాయిత్యాల నిరోధించడానికి ఇండియన్ పీనల్ కోడ్‌తోసహా ఎన్నో చట్టాలు ఉన్నాయి. కానీ అనునిత్యం దేశంలో ఎక్కడో ఒక చోట వారి మాన ప్రాణాలను నిలువరించలేకపోతున్నాయి. చట్టాలు ఎంత పటిష్టంగా ఉన్నా ఉన్మాదం వంద రెట్లు అధికంగా ఉంది. గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, సతిసహగమన చట్టం, పోక్సో యాక్ట్, నిర్భయ చట్టం, దిశా, అశ్లీలత వ్యతిరేక చట్టాలు ఎన్నివచ్చినా అమ్మాయిలపై అఘాయిత్యాలను, ప్రేమోన్మాదుల దాడులను, ఆసిడ్, లైంగిక దాడులను నివారించలేకపోయాయి.ఇప్పటికైనా లోపం ఎక్కడుందో గ్రహిస్తే మంచిది.రోజురోజుకు పేట్రేగిపోతున్న అశ్లీల సినిమాలు, సాహిత్యం, ప్రకటనలు,కట్టడి చేయలేని ప్రభుత్వాలు అనవసర విషయాల పట్ల శ్రద్ధ చూపించడం, కేవలం ప్రచార ఆర్భాటాలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు తప్ప చేసిందేమి లేదు. దిశ చట్టం అమలులోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే దాదాపు ఇరవై మంది అమ్మాయిలు హత్యకుగురయ్యారు. అంటే వార్తలకందని, నిరక్షరాస్యులైన అబలలు ఎందరో? 'నాకు దక్కనిది మరెవ్వరికి దక్కొద్దు అనే ధోరణి ఇప్పుడు యువతలో బాగా పెరిగిపోతోంది. అదో హీరోయిజంలా ఫీలవుతోంది. శ్రద్ధగా చదువుకొని లైఫ్‌లో సెటిల్ అవ్వాల్సిన వయసులో చెడు ధోరణిలో పయనిస్తోంది. తాము ఏం చేసినా పెద్దగా శిక్షపడేదేమీ ఉండదన్న ఆలోచనలో ఉన్నట్లుగా అర్థమవుతోంది. ముఖ్యంగా ఈ ధోరణి దేశంలోని యువతలో బాగా కనిపిస్తోంది. దేశంలో పెడతోవ పట్టిన యువకుల మైండ్‌లో ఇది బలంగా స్థిరపడిపోయినట్లుగా కనిపిస్తోంది.అందుకే ప్రేమ పేరిట అమ్మాయిలపై నిత్యం దాడులకు పాల్పడుతూనే ఉన్నారు. ఇటువంటి వారిపట్ల సంఘటనలు జరిగినప్పుడే సీరియస్‌గా పరిగణిస్తోంది ప్రభుత్వం. ఏదో కొద్ది రోజులు హడావిడి చేసి వదిలేస్తుండడంతో యువతలో ఆ పెడ ధోరణి నానాటికీ పెరుగుతోంది.తాజాగా ప్రేమోన్మాదానికి మరో యువతిబలైంది. తనకు దక్కని ప్రేమ ఇంకెవరికి దక్కకూడదన్న ఉన్మాదంతో తెలుగు రాష్ట్రాల్లో హింసాప్రవృత్తి నానాటికీ పెరిగిపోతోంది. పరువు, ప్రతీకారం అంటూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని హత్యలకు పాల్పడటం సర్వసాధారణమైంది. మనదేశం సామాజికంగా ఇంకా వెనుకబడే ఉంది. చదువు,సంపాదన కోసం ఆడపిల్లలను కుటుంబాలకు దూరంగా పంపడం, తమకు నచ్చని ప్రేమ వివాహాలు చేసుకున్న వారిపై హత్యాయత్నాలు చేయడం దారుణం. ప్రభుసంక్షేమ పథకాల భారాన్ని మద్యం అమ్మకాల ద్వారా పూడ్చుకోవాలని చూస్తుంటే విచ్చలవిడితనం, నేరప్రవృత్తి పెరుగుతుంది. ప్రభుత్వం తరపున ఇదే నిర్లక్ష్య ధోరణి కనిపిస్తే భవిష్యత్తులో మరిన్నిహత్యలు తప్పవేమో.ఇప్పటికైనా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని స్పందించాల్సిన అవసరంఎంతైనా ఉందని దేశ ప్రజలు కోరుతున్నారు. మానవత్వం మరిచి క్రూరంగా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. ప్రభుత్వం ఎన్ని కఠినమైన చట్టాలు చేసినా,చుట్టూ ఉన్న సమాజం మనుషులలో మార్పురానిది ప్రయోజనం లేదు. ●

# సామాజిక మాధ్యమాల విషవలయంలో సమాజం!



మేకిరి దామోదర్

ఆధునిక సాంకేతికపరిజ్ఞానం అందుబాటులోకి వచ్చాక సామాజిక మాధ్యమాలు ఆరంభంలో స్వేచ్ఛాయుత భావ ప్రకటన సాధనాలుగా ప్రాచుర్యం పొందినాయి. ప్రజలమధ్య స్నేహ సంబంధాల నిలయంగా గుర్తింపు పొందినాయి. కానీ వాటిలో నేడు కుప్పలు తిప్పలుగా పొంగిపొర్లుతున్న అర్థసత్యాలు, అసత్యాలు, తప్పుడు, అభ్యంతరకర సమాచారం, దృశ్యాలతో మురికి నీటి గుంటలను తలపిస్తున్నాయి. అంతేకాదు రాజకీయ ప్రేరేపిత పుక్కిటిపురాణాలు, కుల, మత, ప్రాంతాల మధ్య విద్వేష వ్యాఖ్యానాలు రాజ్యాంగ వ్యవస్థలను కూడా వదలకుండా విలువ, స్వయం ప్రతిపత్తి తగ్గించే ఉద్దేశపూర్వక వ్యాఖ్యానాలకు వేదికలవుతున్నాయి. ప్రజాసంఘాల మధ్య వైషమ్యాలు ఏర్పడేలా నకిలీవార్తలు, మహిళా అల్పసంఖ్యాక వర్గాల జీవన, గౌరవ భద్రతలకు ప్రమాదం ఏర్పడేలా సందేశాలు సామాజిక మాధ్యమాల్లో నిత్యం స్వైరవిహారం చేస్తున్నాయి.రాజకీయ వర్గాలు వారి ప్రభావం కోసం, పాలకవర్గాలు అసమ్మతి స్వరాలను అణచివేయడానికి నిఘా నేత్రాలు, వేధింపులు, బూటకపు కథనాలను చూస్తున్నాం. సామాజిక మాధ్యమాలు ఏవైనా సరే వ్యక్తిగత గోప్యతకు తిలోదాకాలిస్తూ కట్టుతప్పుతున్న మాధ్యమాలను నియంత్రించడం అత్యావశ్యకమైంది. సామాజిక మాధ్యమాల ప్రవాహంలో నేటితరం స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లు,కంప్యూటర్ల వినియోగంలో అత్యధిక సమయం అంటే రాత్రి పగలు అనే తేడా లేకుండా ఎక్కువ కాలం గడుపుతుండడంతో మానసిక రుగ్మతల పాలవుతున్నారు. విచక్షణ కోల్పోయి హింసాత్మక సంఘటనలకు వెనుకాడడం లేదు. అంతేకాదు సాంకేతిక పరిజ్ఞానంతో సామాజిక మాధ్యమాల మూలంగా మనుషుల మధ్య, కుటుంబాల మధ్య అంతరాలు పెరిగిపోతున్నాయి. ఈ సమస్య ఎంత తీవ్రతరమైందంటే పొద్దస్తమానం వాటిలోనే తలమునకలై వాటికి బానిసలవుతున్నారు. దాని ఫలితంగా బంధాలు, అనుబంధాలు విచ్ఛిన్నమవుతున్నాయి. విఘాతం ఏర్పడుతుంది. చిన్న,పెద్ద, ఆడ,మగ అనే తేడా లేకుండా అనారోగ్యం, మానసిక రుగ్మతలు, చదువులో ఆసక్తితగ్గి విలువైన భవిష్యత్తును కోల్పోతున్నారు. ముఖ్యంగా యువత వారి లక్ష్యాన్ని, వ్యక్తిగత కుటుంబ బాధ్యతలను విస్మరిస్తున్నారు. తమ అత్యంత విలువైన జీవితాలను వారిచేతుల్లో లేకుండా, సామాజిక మాధ్యమాల చక్రబంధంలో బంధీలవుతున్నారు.వాస్తవానికి ప్రజా సమూహాలు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండలేరా? విజ్ఞతతో ఆలోచించండి. మన చేతుల్లో మనం ఉన్నామా? ఒకసారి సమీక్షించుకోవాలి. వాటి భ్రమలో పడిపోయి విలువైన కాలాన్ని వృధా చేయడం వల్ల ఏం సాధించగలుగుతున్నాం ఆలోచించండి. వాటిలో పడిపోవాల్సిన అవసరంలేదు. వాస్తవాలు ఏమిటి అని విచక్షణతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. నేటితరం సమాజం మీ



చేతుల్లోనే మీరున్నారా!ప్రశ్నించుకోండి?రోజురోజుకు పెరిగిపోతున్న డిజిటల్ ఉపకరణాల వినియోగం మూలంగా సమాజానికి మంచి కన్నా చెడునే ఎక్కువగా అంటగడుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. సామాజిక మాధ్యమాలకు, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలవుతున్న పిల్లలు,యువత వాస్తవ ప్రపంచానికిదూరంగా, బంధాలను బాధ్యతలను విస్మరిస్తున్న తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అలాగే వారిలో సహజసిద్ధ సృజనాత్మకత, వినూత్నత, క్రియేటివిటీ తగ్గిపోతుంది. చదువుల, కెరియర్‌పట్ల ఆసక్తి సన్నగిల్లుతుంది.అంతేకాదుమానసిక ఒత్తిళ్లు, చికాకులు, ఆందోళనలు వంటి మానసిక రుగ్మతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. తన యూట్యూబ్ ఛానల్‌కు వ్యూస్ పెరగలేదని, లైకులు, షేర్లు పెరగలేదని మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు వింటుంటే ఈ సమాజం ఎటుపోతుందని బాధేస్తుంది. ఏమి చేయలేమా? ఇంత తీవ్రంగా పెరిగిపోతున్న స్మార్ట్ తరగతులు పరాకాష్ఠకు చేరి నగరాలు,పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండాపోతుంది. నేటితరాన్ని వీటి భారీనుంచి కాపాడుకోవడానికి కొన్ని నగరాల్లో, పట్టణాల్లో ప్రత్యేకంగా స్మార్ట్‌ఫోన్ డి అడిక్షన్ సెంటర్లు పెట్టుతున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో ఆలోచించాల్సి ఉంది.సామాజిక మాధ్యమాలు స్మార్ట్‌ఫోన్లు, యాప్‌ల పుణ్యమా అని విపరీతమైన సమాచారం కుప్పలు తెప్పలుగా వచ్చిపడుతుంది. అందులో నిజమేదో, అబద్ధం ఏదో, పనికొచ్చేది ఏదో, పనికిరానిదేదో తెలుసుకోలేకపోతున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ ఒక దాంట్లోనుంచి ఇంకా అకౌంట్లోకి సమాచారాన్ని తోసేస్తూ పనిని,సమయాన్ని వృధా చేస్తున్నారు. ఆ మాధ్యమాల వలలోపడి విలవిలాడుతున్నారు. సమాజమా మీచేతుల్లో మీరు ఉన్నారా! సామాజిక మాధ్యమాలలో బంధీ అయ్యారా ఆలోచించుకోండి. వీటిలోని సమాచారం ఏది మనకు ముఖ్యమో, ఏదికాదో దేనికి స్పందించాలో దేనికి స్పందించకూడదో తెలుసుకోవాల్సిందే మనమే. కనపడిన ప్రతిదాన్ని నమ్ముకుంటూ పోవడం కాదు. ఏది సత్యమో ఏది అసత్యమో తెలుసుకొని మసులుకోవాలి.మన చేతుల్లో మనం ఉన్నామా,మనం ఇంకొకరి చేతిలో కీలు బొమ్మగా మారినామా ప్రశ్నించుకొని పయనించాల్సి ఉంది. యుద్ధంలో వేలమంది వీరులను హతమార్చే వాడికన్నా తన మనసును తానుజయించే ఆధీనంలో ఉంచుకునేవాడే నిజమైన వీరుడు. తనను తాను వశపరుచుకోగలిగిన మనిషిని శత్రువులుసైతం ప్రభావితం చేయలేరు. అంతేకాదు అలాంటి వ్యక్తి విజయాలను అపజయాలుగా మార్చనూలేరు. కాలాన్ని వృధా చేయడమంటే నిన్ను నువ్వు దోపిడీ చేసుకోవడమే అనేవాస్తవాన్ని నేటితరం గ్రహించాలి. కట్టుతప్పుతున్న సామాజిక మాధ్యమాలను కఠిన చట్టాలతో నియంత్రించాలి. సమాజం ఆ మాధ్యమాల విషకౌగిలోంచి బయటపడి, విలువైన కాలాన్ని సద్వినియోగపరుచుకోవాలి. నేనెందు ఓడిపోతున్నాని మనిషి అడిగిన ప్రశ్నకు కాలంచెప్పిన సమాధానం. ఎండా, వాన, కాలరాత్రి, కఠినమైన పరిస్థితి. ఏదైనా రానీ నేడు ఆగక నడుస్తూనే ఉంటాను.అందుకే నేనెప్పుడూ ఓడిపోను. నువ్వు కూడా నాతో నడిచి చూడు ఎప్పటికీ ఓడిపోవు. అన్నదట కాలం. నిర్లక్ష్యంగా కాలాన్ని వృధా చేసే నేటితరమా ఒక్కసారి విచక్షణతో ఆలోచించండి. రాజుకైనా పేదకైనా, ధనవంతుడికైనా దరిద్రుడికైనా కాలం రోజుకు 24 గంటలే. దానిని సద్వినియోగపరుచుకోవాలి. అనవసర సామాజిక మాధ్యమాల విషకౌగిట్లో కాలాన్ని కరగనివ్వకండి. మీ విలువైన జీవితాలకు సార్థకత చేకూర్చండి. ●

## శ్రీ సోమాలమ్మ దేవతను దర్శించుకున్న జిల్లా కలెక్టర్

# డా. మాధవీలత దంపతులు

రాజమహేంద్రవరం మార్చి 5, ప్రభాత వార్త బ్యూరో : రాజమహేంద్రవరం నగరంలో కొలువై ఉన్న శ్రీ సోమాలమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత పేర్కొన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం గాంధీపురంలో కొలువైవున్న శ్రీ సోమాలమ్మ జాతర మహోత్సవాల సందర్భముగా జిల్లా కలెక్టర్ మాధవీలత దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

8 లో..





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## జనహృదయనేత రాజాకు

# ఘన నివాళులు



- మెడికల్ క్యాంపుల వైద్య దాత ఇక లేరు
- శోకసంద్రంలో నియోజవర్గ టిడిపి
- తరలివచ్చిన ఉమ్మడి జిల్లా ప్రముఖులు
- ప్రభుత్వ లాంఛనాలతో దహన సంస్కారాలు
- రాజా పై అక్రమ కేసులు బనాయించారు..చంద్రబాబు









శంఖవరం/ రౌతులపూడి/ ప్రత్తిపాడు, మార్చి 5 ప్రభాతవార్త : ప్రత్తిపాడు నియోజవర్గ జన హృదయ నేత వరుపుల రాజాకు రాష్ట్ర,జిల్లా,నియోజవర్గ,మండల, గ్రామ స్థాయి నుండి తరలివచ్చిన నాయకులు,కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. కాకినాడ అపోలో ఆసుపత్రిలో శనివారం రాత్రి గుండెపోటుతో రాజా హఠా మరణం చెందారు. ఆయన మృతదేహాన్ని ప్రత్తిపాడు తన స్వగృహానికి తీసుకొచ్చారు. ఆయన మరణ వార్త విని మంత్రులు, మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు,కార్యకర్తలు ప్రతిపాడు తరలివచ్చి ఆయన పార్థివ దేహం పై పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

- మిగతా 8 లో..

## వరుపుల రాజా మృతి పార్టీకి తీరని లోటు..

- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి



కాకినాడ రూరల్ , ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): మాజీ డిసిసిబి చైర్మన్ , పత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వరుపుల రాజా మృతి పార్టీకి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారా యణమూర్తి అన్నారు. రాజా హఠాన్మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం రూరల్ నియోజకవర్గం పరిధిలో నడకుదురు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వపాలనలో ప్రజలకు సంతోషమే కరువైందని ఒక్క చాన్స్ అని అధికారంలోనికి వచ్చిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని 50 ఏళ్ళు వెనక్కి నెట్టారన్నారు.

- మిగతా 8లో..



## ఎంజాయ్ కోసం 'గంజాయి' కి అలవాటు పడుతున్న

# యువత

అయినవిల్లి, మార్చి 5 ( ప్రభాత వార్త ) :

ఎంజాయ్ కోసం యువత గంజాయికి అలవాటు పడుతోంది. గతంలో సిగరెట్, మద్యం సేవించడం ఫ్యాషన్‌గా ఫీల్ అయ్యేవాళ్లు. ఇప్పుడు ఆ రెండింటిని దాటి గంజాయికి అడిక్ట్ అవుతున్నారు. ఎక్కువగా ఇంజినీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్, మెడిసిన్ విద్యార్థులు గంజాయి మత్తులో మునిగి తేలుతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గుట్టుగా గంజాయి దందా సాగుతోంది.గంజాయికి అలవాటైన యువకులకు నిత్యం సరఫరా చేసేందుకు కొందరు ముఠాగా ఏర్పడ్డారు. నిషేధిత గంజాయిని అరికట్టాల్సిన పోలీసులు ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో జిల్లాలో చాపకింద నీరులా దందా సాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. గంజాయి వాడుతున్న వారిలో అత్యధికంగా మైనర్లు ఉన్నట్లు తెలుస్తోంది. తొలుత హీరోయిజంగా ప్రారంభమై చివరకు గంజాయి లేకుంటే పిచ్చెక్కిపోయే స్థాయికి యువకులు చేరుకుంటున్నారు.

**అందుబాటులోనే..**ప్రతి ఒక్కరికీ గంజాయి అందుబాటులో ఉండడంతో దీని వినియోగం రోజు రోజుకూ పెరుగుతోంది. సిగరెట్‌తో మొదలై.. గంజాయికి అలవాటు పడుతున్నారు. పట్టణ , మారుమూల గ్రామాల్లోని శివారుల్లో నిర్మానుష్య ప్రదేశాలను డెన్‌లుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ప్రతిరోజు సాయంత్రం, రాత్రి వేళల్లో గంజాయి సేవించడానికి ప్రత్యేక సమయాన్ని కేటాయించి మత్తులో మునిగి తేలుతున్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంతో పాటు అయినవిల్లి, అల్లవరం, రావులపాలెం, అంబాజీపేట మండలాల్లో కొంతమంది యువకులు నిత్యం గంజాయి సేవిస్తున్నట్లు తెలుస్తోంది.

**ఓసీబీ స్లిప్‌లకు డిమాండ్..**సాధారణ సిగరెట్లలో మాదిరిగానే ఓసీబీ స్లిప్‌లో గంజాయి పెట్టి కాల్చుతున్నారు. గంజాయిని చేతిలో వేసుకుని



నలిపిన తర్వాత దాన్ని ఓసీబీ స్లిప్‌లో చుట్టి సిగరెట్ తరహాలో కాలుస్తారు. మామూలు కాగితం మంట అంటుకుంటే వేగంగా కాలిపోతుంది. ఈ ఓసీబీ స్లిప్ ప్రత్యేకమైన కాగితం కావడంతో గంజాయి నింపినప్పుడు సిగరెట్ తరహాలో ఆరిపోకుండా వెలుగుతాయి.

- మిగతా 8లో..



అభివృద్ధి నిధులు వెనుకకు మళ్లడంపై ఆగ్రహం... పిడబ్ల్యుడి ఇంజనీర్ల వైఖరి

# మార్చుకోవాలి

సాగు, తాగు ఎద్దడినివారణకు చర్యలు : పుదుచ్చేరి ఎస్ఇ భాస్కరన్

- మిగతా 8 లో..

## అయ్యప్ప సేవలు అభినందనీయం : నాదెండ్ల

6 లో..





## ఏడాదికాలపు విద్యుత్తు

# చౌర్యానికి చెక్.!

- ఓఎన్జీసీ వాహనాల వద్ద లైట్లకోసం అక్రమ కనెక్షన్లు
- విజిలెన్స్ దాడుల్లో అధికారుల ఉదాసీనత బట్టబయలు..

అల్లవరం, మార్చి 05, ప్రభాతవార్త: వడ్డించేవాడు మనవాడ్కైతే.. సామెత విన్నారు కదా.. అచ్చం ఈ సామెత సరిపోయేలా ఏడాది కాలంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ స్థానిక అధికారుల అండదండలతో విద్యుత్ శాఖ ఆదాయానికి గండికొట్టారు టాటా సంస్థ ప్రతినిధులు.. ఎట్టకేలకు ఓ అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో విజిలెన్స్ అధికారులు వచ్చి ఏడాది కాలంగా బహిరంగంగా సాగుతోన్న అక్రమ విద్యుత్తు చౌర్యపు తీగల్ని తెంచారు.. అంతేకాదు సదరు సంస్థ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. దాదాపు ఏడాది క్రితం ఓడలరేవు ఓఎన్జీసీ టెర్మినల్ కోసం భారీ సామాగ్రితో భారీ వాహనాలు పేరూరు వై.జంక్షన్ వద్దకు చేరాయి.

- మిగతా 8లో..





## జలుబు, దగ్గు, జ్వరాల బారిన పడకుండా చిన్నారులకు అవగాహన

**ఆత్రేయపురం, మర్చి 5( ప్రభాతవార్త) :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి సరైన అవగాహన ద్వారా జలుబు,దగ్గు, జ్వరాల బారిన పడకుండా ఉండవచ్చు అని ప్రముఖ ఇంద్ర జాలికుడు, మనస్తత్వ వేత్త,ఉపాధ్యాయుడు శ్యామ్ జాదూ గర్ అన్నారు. శ్యామ్ జాదూ గర్ మాయ ఈ బడి ఆధ్వర్యంలో స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద సొంత ఖర్చులతో శ్యామ్ చిన్నారులకు మాస్క్ లు మరియు సీజనల్ వ్యాదులు రాకుండా ఉచిత హెూమియో మందులు ల పంపిణీ ప్రారంభ కార్య క్రమం లో చిన్నారులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహణ కల్పించి మాస్క్ లను హెూమియో మందుల ను పంపిణీ చేశారు. కార్య క్రమం లో బాల ఇంద్ర జాలికుడు రుషిత్ పాల్గొన్నాడు.

## కొండెవరంలో రాష్ట్ర స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు



**యు.కొత్తపల్లి, మార్చి 5 (ప్రభాత వార్త)** మండలంలోని కొండెవరంలో పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహెూత్సవాలలో భాగంగా రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు శనివారం రాత్రి నుండి ప్రారంభమయ్యాయి. కొత్తపల్లి మండల ఎంపీపీ కారే సుధా శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో వింజనంపాడుకు చెందిన స్నేహ ఆర్ట్స్ వారి కొండంత అండ, జనసేన పార్టీ నాయకుడు వెంకటాద్రి హేచరీస్ అధినేత ఆర్థిక సహాయంతో తొలి తిరుపతికి చెందిన శ్రీ శృంగార వల్లభ ఆర్ట్స్ వారి కబ్జా నాటికలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో పెన్నలు పూజ

విద్యార్థులకు పంపిణీ చేసిన శ్రీ వాసు దేవనంద భారతి స్వామి



**అంబాజీపేట, మార్చి 05, ప్రభాతవార్త :** విద్యతో పాటు అన్ని రంగాలలోనూ ముందుండేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు వారి తల్లిదండ్రులకు ఉంటుందని శ్రీ వాసు దేవనంద భారతి స్వామి అన్నారు. మండలంలోని వక్కలంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మి గణపతి స్వామివారి ఆలయంలో అర్చకులు హనుమాన్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సమకూర్చిన పెన్నలకు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ వాసు దేవనంద భారతి స్వామి మాట్లాడుతూ సంవత్సర కాలంగా ఎంతో ఇష్టంగా ఉపాధ్యాయుల బోధన,తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విద్యనభ్యసించిన విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు దైవత్వం కూడా తోడుండాలన్నారు. ప్రాథమిక విద్యా స్థాయి నుండి ఉన్నత విద్యా స్థాయికి ఎదిగేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. అనంతరం భారతి స్వామి విద్యార్థులకు పెన్నలను పంపిణీ చేసి,ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వాసంశెట్టి రేవతి,ఎంపీటీసీ సభ్యురాలు పిల్లి సత్యవేణి, ఏఎంసీ మాజీ చైర్పర్సన్ వాసంశెట్టి వరలక్ష్మి, శేఖర్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ పితాని సూరిబాబు, వాసంశెట్టి పెద్దబాబు, పిల్లి సూరిబాబు, మట్టపర్తి వెంకటేశ్వరరావు, యనమదల రాజబాబు, మట్టపర్తి ధనలక్ష్మి, కొప్పిశెట్టి శ్రీనివాస్, బచ్చు నాగం మాస్టారు, శ్రీకాకుళపు సత్తిబాబు, వాసంశెట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరుపుల మృతికి సంతాపం

**కాట్రేనికోన మార్చి 5 ప్రభాతవార్త :** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్, పత్తిపాడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ వరుపుల రాజా ఆకస్మిక మరణానికి చింతిస్తూ కాట్రేనికొన మండల తెలుగు దేశం పార్టీ సంతాపం తెలిపింది. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,మాజీ జెడ్పీటీసీ నాగిడి నాగేశ్వర రావు మాట్లాడుతూ చిన్నతనంలో ఆయనకు గుండెపోటు రావడం ఎంతో బాధాకరంగా ఉందన్నారు. ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు నాయకులు సూడా బాబురావు, త్సవటపల్లి నాగు ఆకాశం శ్రీనివాస్,చెల్లి సురేష్, మండల యస్ సి సెల్ అధ్యక్షులు జొన్నాడ రాజారావు ,జనిపెళ్ళ సోమన్న , విత్తనాల వెంకట రమణ,దండు ప్రోలు సత్యం,కముజు లక్ష్మి రమణ రావు,మేకల చంటి , జంగా శ్రీనివాస్,ఇసుక పట్ల వేంకటేశ్వర రావు, రంబాలా దొరబాబు ,నంద్యాల వేంకటేశ్వర రావు, నామా వెర్రిబాబు, సత్తాల ప్రసాద్ , బీర అంబేత్కర్ , తదితరులున్నారు.

# తృటిలో తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం

### ప్రాణాలతో బయట పడ్డ విశాఖపట్నం వాసులు





**గండేపల్లి మార్చి 5 (ప్రభాతవార్త):** 16 వ నెంబరు జాతీయ రహదారిపై గండేపల్లి మండలం మల్లేపల్లి శివారులో ఇండియన్ ఆయిల్ బంకు ఎదురుగా రోడ్డు ప్రమాదం జరిగింది. ముందుగా వెళ్తున్న ప్రైవేట్ బస్సు వెనుక వస్తున్న క్రేటా కారు స్లో అవుతున్న క్రమంలో కారు వెనుక వస్తున్న ఐచర్ వ్యాన్ వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. దీంతో కారు ముందు భాగం బస్సులోకి దూసుకుపోయింది. కారు ముందు వెనుక భాగాలు నుజ్జునుజ్జాయ్యాయి.స్థానికులు బస్సు కింద ఇరుక్కున్న కారుని చాకచక్యంగా బయటకు లాగి క్షతగాత్రులను అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. కారులో ప్రయాణిస్తున్న విశాఖపట్నం కి చెందిన భార్యా ,భర్తతో పాటు చిన్న పాప ఉన్నారు. వారికి గాయాలు కాగా కారును ఢీకొన్న వ్యాను డివైడర్ పైకి దూసుకుపోయింది.వ్యాన్ డ్రైవర్ పరారీ కాగా గండేపల్లి ఎస్ఐ గణేష్ కుమార్ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ నియంత్రణ చేసి సహాయక చర్యలు చేపట్టారు.

### మహిళా సైకిల్ త్రొక్కు

# ఆరోగ్యంగా జీవించు

### డిఆర్ఓ సత్తిబాబు

**అమలాపురం కలెక్టరేట్, మార్చి 5, ప్రభాతవార్త :** కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సూచనల మేరకు మహిళలు ఆరోగ్య, మానసిక ఉల్లాసంగా ఉండేందుకు సైకిల్ ఫర్ హెల్త్ అనే స్లోగన్ తో కలెక్టరేట్ నుండి గడియారం స్థంభం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు అన్నారు. ఆజాద్ కా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా భారత ప్రభుత్వం, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఆదేశానుసారం ఆదివారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ నందు ఆయన సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్య కరమైన మహిళ ఆరోగ్యకరమైన భారతదేశం అనే నినాదంతో ఈ ర్యాలీని నిర్వహించామని డి ఆర్ ఓ సత్తిబాబు తెలియజేశారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎం దుర్గారావు దొర మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యం గా



ఉంటుందన్నారు. శారీరక, మానసిక శ్రేయస్సు, పర్యావరణ అనుకూలమైన రవాణాను ప్రోత్సహించడానికి సైకిల్ ర్యాలీ నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కూనాటి కళాదర్, నోడల్ అధికారి డా. పీ. సూర్య నగేష్, వైద్య సిబ్బంది వైద్య పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సేవలు అభినందనీయం : నాదెండ్ల





**కడియం, మార్చి5(ప్రభాతవార్త):** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గానికి సంబంధించి అత్యధికంగా 1450 జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదుకు విశేషంగా పాటుపడిన రత్నం అయ్యప్ప కృషి అభినందనీయమని జనసేన పార్టీ పి.ఏ.సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. మండలంలోని బుర్రిలంక గ్రామంలో రత్నం అయ్యప్ప కు చెందిన ఏ.కే.ఎస్.వి నర్సరీ నందు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ అధ్యక్షతన ఆదివారం జరిగిన జిల్లా సమావేశంలో నాదెండ్ల ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జనసైనికులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక క్రియాశీలక సభ్యులు కలిగిన జిల్లాగా తూర్పుగోదావరి జిల్లా మొదటి స్థానంలో నిలవడం అత్యంత విశేషంగా భావిస్తున్నామన్నారు. కందుల దుర్గేష్ సారథ్యంలో పార్టీని మరింత అభివృద్ధి ప్రథంలో నడిపించేందుకు జనసైనికులు చేస్తున్న కృషి అభినందించదగ్గ విషయమన్నారు. అనంతరం రత్నం అయ్యప్పకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి సభ్యులు పితాని బాలకృష్ణ , ముత్తా శశిధర్ , జిల్లాలోని వివిధ నియోజకవర్గాల పార్టీ ఇంఛార్జ్ లు , అధిక సంఖ్యలో క్రియాశీలక సభ్యులు , వీర మహిళలు , జనసైనికులు , స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ట్రై - ఓ- డెంట్ ఆసుపత్రి సేవలు అభినందనీయం



**కడియం మార్చి5(ప్రభాతవార్త):** ఉభయ గోదావరి జిల్లాలో అనేక ఉచిత డెంటల్ క్యాంపులు నిర్వహిస్తూ ఎందరో నిరుపేదలకు ఉచిత సేవలు అందిస్తున్న ట్రై-ఓ- డెంట్ ఆసుపత్రి అందిస్తున్న ఉచిత సేవలు అభినందనీయ మన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు. ఆదివారం కడియం సాయిబాబా గుడి వద్ద ఆసుపత్రి అధినేత డాక్టర్ అయ్యల భారతి నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఉచిత డెంటల్ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి 200 మందికి పైగా రోగులు విచ్చేసి ఉచితంగా వైద్య సేవలు పొందగా, వారి ఉచితంగా మందులు, పేస్టులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భారతి మాట్లాడుతూ, గుర్తించిన రోగులకు, మెరుగైన వైద్య సేవలను తమ ఆసుపత్రి ద్వారా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యల గోపి, కొత్తూరి బాల నాగేశ్వరరావు, మార్ని తమ్మయ్య, కొత్తూరు వేణు, మార్ని నారాయణరావు, గారపాటి తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వినియోగదారుల సమాఖ్య లదే



**అంబాజీపేట,మార్చి 05, ప్రభాతవార్త :** ఆహార పదార్థాలతో పాటు నిత్యావసర సరుకులు, పెట్రోలియం ఉత్పత్తులు వంటి వాటిలో జరుగుతున్న కల్తీల వలన జరిగే దుష్ఫలితాలను ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత స్థానిక వినియోగదారుల సమాఖ్య లదేనని జాతీయ వినియోగదారుల సమాఖ్య డైరెక్టర్ చదలవాడ హరిబాబు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పర్యటనలో భాగంగా అంబాజీపేటలోని కోనసీమ వినియోగదారుల సంఘాల సమాఖ్య కార్యాలయానికి ఆదివారం ఇచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రకాల నిత్యవసర సరుకులు, ఆహార పదార్థాలలో జరుగుతున్న కల్తీ వలన ప్రజలు అనారోగ్యాలు పాలవుతున్నారన్నారు. వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో ప్రతి గ్రామాల్లోనూ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. అనంతరం కోనసీమ కన్స్యూమర్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ (కోకోపెడ్)అధ్యక్ష, కార్యదర్శులు అరిగెల బలరామమూర్తి, ఆదిత్య కిరణ్ లు జాతీయ సమాఖ్య డైరెక్టర్ హరిబాబు, లాయర్ అనంత్, గోవిందరావులను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించారు.

## ఘనంగా శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ 6వ.వార్షికోత్సవం

**మామిడికుదురు.మార్చి05 ప్రభాతవార్త :** మామిడికుదురు మండలం లోని నగరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి,శ్రీ సీతారామస్వామి వార్ల దేవాలయాల 6వ.వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విఘ్నేశ్వరపూజ,పుణ్యాహవాచనం, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, శుభ్రహ్మణ్య స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజ,స్వామి వారికి సహస్రనామ పుష్ప పూజ తదితర పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు రామేశ్వరపు రాజారావు,అర్చకులు వాడపల్లి వెంకట రమణ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా జరిగాయి. పలువురు భక్త దంపతులు, భక్తులు, మహిళలు పూజల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం ప్రసాద వితరణ జరిగింది.



# ఓడలరేవులో డ్రైనేజీ సదుపాయం కల్పించాలని ఫిర్యాదు

**అల్లవరం, మార్చి 05, ప్రభాతవార్త:** ఓడలరేవు గ్రామంలో ఓఎన్జీసీ టెర్మినల్ నిర్మాణం వల్ల సహజసిద్ధంగా ఉన్నటువంటి పాళీలు పూర్తిగా కనుమరుగయ్యాయని, దీంతో ముంపునీరు సముద్రంలో కలిసే వ్యవస్థ టెర్మినల్ నిర్మాణంతో పోయి వర్షాకాలంలో కొబ్బరితోటలు, ఆవాస ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి విశ్వరూప్‌కు, జిల్లా కలెక్టర్ హిమాన్సుశుక్లాకు అగ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గతంలోనుంచి డ్రైయిన్ నిర్మాణం చేపడుతామని చెప్పిన ఓఎన్జీసీ ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదని, ఈపరిస్థితి వల్ల తోటలు ముంపుకు గురై జీవనాధారం కోల్పోతున్నట్లు వారు వాపోయారు. ఈ సమస్య పరిష్కరించకుంటే ఓఎన్జీసీ కార్యకలాపాలను అడ్డుకుంటామని వారు తెలిపారు. సర్పంచ్ మల్లాడి మంగాయమ్మ, చొల్లంగి రాధాకృష్ణ, మల్లాడి ఉమామహేశ్వరరావు మధుర కుమారస్వామి తదితరులు ఉన్నారు.

**బయటవ్యక్తులను తీసుకుంటున్నారని..**ఓడలరేవు ఓఎన్జీసీలోని డీఆర్ కంపెనీకు సంబందించి నిర్వహణ పోస్టులకు సంబందించి వేరే ప్రాంతాలకు చెందిన వారిని ఉద్యోగులుగా తీసుకుంటూ స్థానికులకు అన్యాయం చేస్తున్నారని మంత్రి విశ్వరూప్‌కు ఫిర్యాదు చేశారు. స్థానికతకు ప్రాధాన్యత ఇవ్వకుండా వేరే ప్రాంతానికి చెందిన వారికి పోస్టులు ఇవ్వడంతో స్థానిక యువత ఉపాధిని కోల్పోతున్నారని వారు తెలిపారు. సర్పంచ్‌తోపాటు గ్రామస్తులు పలువురు ఈ ఫిర్యాదు చేశారు.



# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్

**ముమ్మిడివరం మార్చి 5 ప్రభాతవార్త :** చెడు వ్యసనాలకు బానిసై అక్రమ మార్గంలో గంజాయి రవాణా చేస్తున్న ఆరుగురు యువకులను ముమ్మిడివరం పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 70 వేల విలువ గల 23 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు ఏజెన్సీ ప్రాంతమైన నర్సీపట్నం చుట్టుపక్కల నుండి గంజాయి రవాణా అవుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు ఈ నేపథ్యంలో ఆదివారం ముమ్మిడివరం మండలం అన్నం పల్లి అక్విడేట్టు వద్ద గంజాయి రవాణా జరుగుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై కే సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు అక్కడ గంజాయి ప్యాకెట్లు పంచుకుంటున్న నక్క మధు మాకే అబ్బులు కొండేపూడి సిద్ధార్థ కుమార్ మోకా చంటి మోకా శ్రీనివాసరావు పెనుమాల విజయ్ కుమార్ అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 23 కేజీల గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు



ముమ్మిడివరం తాసిల్దార్ ఎడ్ల రాంబాబు వీఆర్వోలు వి ఎస్ కిరణ్ వై రాధాకృష్ణ సమక్షంలో గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు వారి వద్ద నుండి నాలుగు మోటర్ సైకిల్స్ నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

## వాలంటీర్ ఔదార్యం

**కాట్రేనికోన మార్చి 5 ప్రభాతవార్త:** చేయవలసిన పని తనది కాకపోయినా ఒక అభాగ్యుడుకి అన్యాయం జరుగుతుందేమోనని ఆ వాలంటీర్ రాష్ట్రం కాని రాష్ట్రం వెళ్లి మరి పింఛను అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు రాజోలు మండలం శివకోడు గ్రామానికి చెందినబుడితి సూర్యారావు కు పక్షవాతం సోకింది రెండు నెలలు పెన్షన్ తీసుకోలేకపోయారు అక్కడ వాలంటీర్ అమ్మాయి కావటం , తను వెళ్ళటానికి ఇబ్బందులు ఎదురవటంతో ఆ బాధ్యతను కాట్రేనికోన మండలం నడవపల్లికి చెందిన ఉప్పలపాటి సూర్య సోమనాదం తన భుజాన వేసుకున్నాడు గత 3 నెలలు క్రితం నుండి తన లాగిన్ కు ట్రాన్స్ఫర్ చేపించి రెండు నెలలుగా హైదరాబాద్ వెళ్లి పెన్షన్ ఇస్తున్నాడు 3 నెలలు వరుసగా ఒక వ్యక్తి పెన్షన్ తీసుకోకపోతే తాత్కాలికంగా పెన్షన్ ఆగిపోతుంది అనే సదుద్దేశంతో మాత్రమే పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని సోమనాథ్ వివరించాడు.



## వెరికోస్ వెయిన్స్ పై ఉచిత వైద్య శిబిరం




**అమలాపురం, మార్చి 5,ప్రభాతవార్త :** ఎవిస్ హాస్పిటల్ సౌజన్యంతో అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జంపన సుమన్ వర్మ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ హాల్ నందు లింపిడియా,లెగ్ అల్సర్స్ వెరికోస్ వేయెన్స్ వ్యాధులపై ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.సుమారు 70మంది పేషెంట్ల కు వారి సమస్యలపై పరీక్షలు నిర్వహించారు.ఈశిబిరం లో మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ అనిల్ కుమార్ జైన్, కార్యదర్శి కాండ్రేగుల మల్లేశ్వరరావు, కోశాధికారి పంపన సూర్యతేజ,జోనల్ చైర్ పర్సన్ బూరగాయల శివరామకృష్ణ,ఐ విజన్ గ్రీటింగ్ కమిటీ చైర్ పర్సన్ యర్రమిల్లి విశ్వేశ్వరరావు,కాళ్ళకూరి సత్యనారాయణ, చిట్టిబాబు,శిష్ట శ్రీహరి,నంబూరి శ్రీనివాస్, భాస్కర రావు, ఉదయ్ భాస్కర్, బళ్ళ కృష్ణ మోహన్,చిక్కాల సతీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రాజా మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే గొల్లపల్లి



**యానం మార్చి 5, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం తూర్పుగోదావరి జిల్లా డిసిసిబి మాజీ ఛైర్మన్, ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ వరుపుల రాజా శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. రాజా మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మంచి వ్యక్తిని కోల్పోయామని అందరితో కలిసిపోయే వ్యక్తిని సందర్భంగా ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.

## టైపిస్ట్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా వెంకట్

**అమలాపురం, మార్చి 5,ప్రభాతవార్త :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కు రెవిన్యూ అవుట్ సోర్సింగ్ టైపిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు గా బి వెంకటేశ్వరరావు(వెంకట్)ను ఎన్నుకున్నారు. స్థానిక రెవెన్యూ అసోసియేషన్ భవనం లో నూతన కార్యవర్గంను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు సూరిబాబు సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగినది.నూతన కార్యవర్గ జిల్లా అధ్యక్షులు గా అమలాపురం ఆర్డిఓ కార్యాలయం టైపిస్ట్ బి. వెంకటేశ్వరరావు, సహా అధ్యక్షులు ఐ.సత్యదేవ్, జనరల్ సెక్రటరీ ఏ.భాస్కరరావు,ట్రెజరర్ ఏ ధర్మరాజు, వైస్ ప్రెసిడెంట్స్ టీ.దుర్గా ప్రసాద్, కె. రోజారమణి, ఆర్గనైజ్ సెక్రటరీ సిహెచ్ రాజేష్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ పి. మేరీకుమారి, జి. హరి ప్రసాద్, అమలాపురం డివిజన్ ఇంచార్జ యల్. రామకృష్ణ, కొత్తపేట డివిజన్ ఇంచార్జ్ యస్. సతీష్ కుమార్, సిహెచ్.సుధాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గంకు రాష్ట్ర రెవెన్యూ జేఏసి ఛైర్మన్ వి.ఎస్.దివాకర్ మరియు ఇతర టైపిస్టు అభినందనలు తెలియచేశారు.



## బిజెపితో దేశం తిరోగమనంలో పయనిస్తుంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయ భాస్కర రావు

**యు కొత్తపల్లి, మార్చి 5 (ప్రభాతవార్త) :** బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల కారణంగా దేశం తిరోగమనంలో పయనిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓలేటి రాయ భాస్కరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల చత్తీస్ ఘడ్ రాష్ట్రం రాయపూర్ లో జరిగిన 85వ కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాల్లో పాల్గొని సొంత గ్రామం కుతుకుడిమిల్లి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో దేశం అభివృద్ధి మార్గంలో కాకుండా తిరోగమనములో పయనిస్తుందని అన్నారు. నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్య, పేద,మధ్య తరగతి ప్రజానికం జీవించలేని స్థితికి తీసుకువచ్చింది. గ్యాస్,



పెట్రోలు ధరలు ఎప్పటికప్పుడు పెంచుకుంటూ పోవడంతో నిత్యవసర వస్తువులు కొనలేని స్థితిలో ప్రజలు ఉన్నారు. జరిగిన ప్లీనరీలో పలు తీర్మానాలు చేయడం జరిగిందని వివరించారు. వాటిలో బిజెపి, ఆర్ఎస్ఎస్ ల పై రాజీలేని పోరాటం, దేశం ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారానికి ఉమ్మడి కార్యాచరణ, బావ సారూప్య పార్టీలతో పొత్తులు, కుల గణన ఆధారంగా జన గణనకు డిమాండు, నిరుద్యోగం ధరల పెరుల పెరుగుదలపై ఆందోళన బాట, దేశీయ ఉత్పత్తిదారులకు మద్దతు, రైతులకు కనీస మద్దతు ధర కల్పించి రుణాల నుండి విముక్తి చేయడం వంటి ఇంకా అనేక తీర్మానాలు ప్లీనరీలో చేయడం జరిగిందన్నారు.

## వ్యసనాలను దూరం చేద్దాం... బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం

### పెద్దాపురం డి.ఎస్.పి మురళీమోహన్





**గండేపల్లి మార్చి 5 (ప్రభాతవార్త) :** సుదూర ప్రాంతాల నుండి విద్యనభ్యసించేందుకు వచ్చి చెడు వ్యసనాలకు లోనవుతున్న విద్యార్థులు వాటిని దూరం చేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పెద్దాపురం ఇన్చార్జి డి.ఎస్.పి సుంకర మురళీమోహన్ విద్యార్థులకు సూచించారు. కాకినాడ జిల్లా ఎస్.పి.ఎం. రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్.పి. పి. శ్రీనివాస్ సూచనల మేరకు పెద్దాపురం డిఎస్పీ మురళీ మోహన్ ఆధ్వర్యం లో ఆదిత్య, ప్రగతి ఇంజనీరింగ్ కాలేజీల లో చదువుతూ గండేపల్లి మండలం సూరంపాలెంలో ఉన్న 19 హాస్టల్స్ లను తనిఖీ చేసి స్టూడెంట్స్ కు కౌన్సిలింగ్ నిర్వహించారు.పెద్దాపురం డిఎస్పీ మాట్లాడుతు తల్లిదండ్రులు పిల్లల పై ఎన్నో ఆశలు పెట్టుకొని వ్యయ ప్రయాసలకోర్చి మిమ్ములను ఇక్కడ చదివిస్తున్నారని, దానిని దృష్టి లో పెట్టుకుని మీరంతా కష్ట పడి చదువుకుని మీ తల్లిదండ్రులకు కాలేజీకి మంచి పేరు తీసుకు రావాలని స్టూడెంట్స్ ఎవరూ మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళవద్దని కొంతమంది స్టూడెంట్స్ గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకున్నారని చెడు దోవ పట్టకుండా సక్రమమైన దారిలో నడిచి బాగా చదువుకోవాలని కాలేజి ల వద్ద గాని బయట గాని అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే పెద్దాపురం డిఎస్పీ 9490760768, జగ్గంపేట సిఐ 9440796529, గండేపల్లి ఎస్ఐ 9440904841, గాని ఎస్.ఇ.బి టోల్ ఫ్రీ నెంబర్ 14500 లకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని విద్యార్థులకు కౌన్సిలింగ్ చెసారు. ఈ కార్యక్రమం లో జగ్గంపేట సిఐ బి. సూర్య అప్పారావు, పెద్దాపురం ఎస్ఐ అబ్దుల్ నభి, గండేపల్లి ఎస్ఐ వై. గణేష్ కుమార్, జగ్గంపేట ఎస్ఐ విద్యా సాగర్, కిర్లంపూడి ఎస్ఐ రఘునాథ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్ధార్థలో ఉల్లాసం ఉత్సాహంగా విద్యార్థులు

### సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు

**కొత్తపేట మార్చ్05 ప్రభాతవార్త :** సిద్దార్థ జూనియర్ కళాశాలలో ఆదివారం ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఫెస్ట్ ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కట్టా నాగ మోహన్ ఆధ్వర్యంలో కళాశాల పరిపాలన అధికారి రెడ్డి సత్యనారాయణ నేతృత్వంలో ఫెస్ట్ ఉత్సవాన్ని ఆద్యాంతం అలరించే విధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్ మాట్లాడుతూ ఒత్తిడి లేని విద్యాబ్యాసం గురించి విద్యార్థులకు వివరించారు పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలి అనే దాని గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం అధ్యాపకులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు




మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## నాదెండ్ల ని సత్కరించిన జగ్గంపేట జనసేన శ్రేణులు

**గండేపల్లి మార్చి 5 (ప్రభాతవార్త) :** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా తూర్పుగోదావరి జిల్లాకు విచ్చేసిన జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ ను రాజమహేంద్రవరం షెల్టాన్ హెూటల్ లో జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్, కిర్లంపూడి మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజు, పాశెట్టి సతీష్, బీడీల రాజబాబు, గాది రాంబాబు, గ్రంది సుబ్రహమణ్యం,సత్తి సోమరాజు,పితాని వీరబాబు తదితరులు పూలమాలతో సత్కరించారు. జనసేన పార్టీ చేపట్టిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పి పి.ఎం.పి కార్యవర్గం ఎన్నిక

**కాట్రేనికోన మార్చి 5 ప్రభాతవార్త:** కాట్రేనికోన మండల ఆర్.ఎం.పి పిఎంపి కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు మండల అధ్యక్షునిగా బొమ్మిడి ధర్మారావు ఎన్నికయ్యారు ఉపాధ్యక్షునిగా గోసంగి సత్యనారాయణ సెక్రటరీగా మట్ట ఏడుకొండలు జాయింట్ సెక్రెటరీగా మీరా మహమ్మద్ ట్రెజరర్గా సురేష్ బాబు జాయింట్ ట్రెజరర్ గా పి.శ్రీనివాస్లను ఎన్నుకున్నారు నూతన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.



## ప్రమాద బీమా చెక్కుల అందజేత




**ముమ్మిడివరం మార్చి 5 ప్రభాతవార్త :** ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఇరువురు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విడుదల చేసిన ఐదు లక్షల చెక్కులను బాదిత కుటుంబాలకు ఆదివారం అందజేసినట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పితాని బాలకృష్ణ తెలిపారు ముమ్మిడివరం మండలం అనాతవరం గ్రామానికి చెందిన గేడ్డం శ్రీనివాసరావు కొమ్మనపల్లికి చెందిన పెద్దిరెడ్డి ఆదినారాయణ లో ఇటీవల ప్రమాదంలో మరణించిగా వారికి ఐదు లక్షల ప్రమాద బీమా చెక్కులు విడుదలయ్యాయి వీటిని జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ రాజమండ్రిలో ఆదివారం అందజేసినట్లు బాలకృష్ణ తెలిపారు

## వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**అంబాజీపేట,మార్చి 05, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8న స్థానిక స్త్రీల (మిస్సమ్మల), కంటి ఆస్పత్రిలో మహిళలకు ప్రత్యేక రాయితీలపై వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆస్పత్రి సీఈఓ ఎన్.ఆర్.కె. హెవార్డ్ రాజు చెప్పారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆస్పత్రికి వచ్చే మొదటి 50 మంది మహిళలకు ఒక్క రూపాయికే ఓపీ, అవసరమైన వారికి రూ.100లకే స్కానింగ్, దంత వైద్య విభాగంలో అన్ని రకాల ట్రీట్మెంట్లపై 25 శాతం తగ్గింపును ఇస్తామన్నారు. లీజర్ రైట్ ఐ కేర్ ఆస్పత్రిలోనూ మహిళలకు వైద్య సేవల్లో రాయితీ కల్పిస్తామన్నారు. 40 ఏళ్లు పైబడిన మహిళలకు వైద్య, ఆరోగ్య సూత్రాలు వివరిస్తామన్నారు. స్త్రీల ఆస్పత్రిలో సంతాన సాఫల్య, ప్రసూతి, చిన్న పిల్లల వైద్యంతో పాటు మధుమేహ విభాగం, స్కానింగ్సౌకర్యం తదితర ఉన్నాయని హెవార్డ్ రాజు తెలిపారు. వైద్యులు ఎస్.ఆర్.ఆర్.విజయశ్రీ, వి.శిరీషా,జయశ్రీ,జయరామ్ బాబు, కె.భరత్,ఎస్.షయినీ, హెర్నిన్ జెడిడా, వి.మనోహర్ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

**ముమ్మిడివరం మార్చి 5 ప్రభాతవార్త :** మోటార్ సైకిల్ పై వెళుతున్న వ్యక్తులు ఆగి ఉన్న లారీని వెనక నుండి ఢీకొట్టడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు అంబాజీపేట మండలం జి అగ్రహారానికి చెందిన దొంగ హరిప్రసాద్ కొప్పిశెట్టి శ్రీనివాసరావు మోటార్ సైకిల్ పై వెళ్లి శుభలేఖలు పంచి యానం నుండి నుండి తిరిగి వస్తుండగా ముమ్మిడివరం మండలం కోమానపల్లి జాతీయ రహదారి వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో వారు ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు గాయపడిన వారిని కాకినాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు ఈ మేరకు ముమ్మిడివరం ఎస్సై కే సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రశాంతంగా టైప్ రైటింగ్ పరీక్షలు



**అయినవిల్లి, మార్చి5 ( ప్రభాత వార్త ) :** రాష్ట్ర వ్యాప్తంగా స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ వారు ఇంగ్లీషు, తెలుగు భాషల్లో నిర్వహించిన టైప్ పరీక్షలు అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం లోని ముక్తేశ్వరంలో వైవీయస్ అండ్ బీఆర్ఎమ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగాయి. టైప్ లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలు దిగ్విజయంగా జరిగినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వై.కుమారస్వామి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టైప్ పరీక్షలకు అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా 115 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఆంధ్రప్రదేశ్ టైప్ రైటింగ్ అండ్ షార్ట్ హ్యాండ్ ఇన్స్టిట్యూట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తాతా సోమేశ్వరరావు మాట్లాడుతూ టైప్ రైటింగ్ నేర్చుకుని ఈ కోర్సుల్లో ఉత్తీర్ణులైన వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, విద్యార్థులు టైప్ రైటింగ్ పై కూడా దృష్టి సారించాలని సూచించారు. పాలిటెక్నిక్ కాలేజ్ చీఫ్ సూపరింటెండెంటు కె.గంగాధర్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయన్నారు.

## వక్ఫ్ బోర్డ్ భూమిని పరిరక్షించాలి

**ముమ్మిడివరం మార్చి 5 ప్రభాతవార్త :** ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో ఆక్రమణకు గురైన పీర్ల పంజా భూమి పరిరక్షణకు తక్షణం చర్యలు తీసుకోవాలని ముమ్మిడివరం లోని ముస్లింలు వక్ఫ్ పిబోర్డు చైర్మన్ షేక్ ఖాదర్ బాషా, రెవిన్యూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు ముమ్మిడివరంలో సర్వేనెంబర్ 922.83 లో 15 సెంట్లు భూమి పూర్వకాలం నుండి పీర్ల పంజా కబర్స్తాన్ ఉండేవని అయితే వక్ఫ్ బోర్డ్ కు చెందిన ఆ భూమిలో పీర్ల పంజా శిధిలో ఉండటంవల్ల ఖాళీ స్థలం కొందరు వ్యక్తులు ఆక్రమించుకుని ప్లాట్లుగా విభజించి విక్రయించేందుకు ప్రయత్నం చేస్తున్నారని దీనిపై నగర పంచాయతీ, సబ్ రిజిస్టార్, స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన ఏ విధమైన చర్యలు తీసుకోలేదని ఆ భూమిని ఆక్రమించుకున్న వారు విక్రయాలు జరిపేందుకు ప్రయత్నం చేస్తున్నారని దీనిపై తాము అడ్డు చెప్పగా ఆర్థిక అంగబలంతో తమపై దాడి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని మీర్జా మహమ్మద్ సాదిక్ హుస్సేన్ తో పాటు పలువురు ముస్లింలు రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఓ ఫిర్యాదు చేశారు వక్ఫ్ బోర్డుకి చెందిన ఈ భూమిని పరిరక్షించాలని వారు కోరుతున్నారు

## వరుపుల రాజా అకాల మృతి చాలా బాధాకరం

**రౌతులపూడి, మార్చి 5 ( ప్రభాతవార్త) :** జన హృదయ నేత వరుపుల రాజా గుండెపోటుతో అకాల మృతి చెందటం చాలా బాధాకరమని మండల టిడిపి అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ విషాద వదనాలతో ఆవేదనవ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలకు ఎంతో వెన్ను దన్నుగా రాజా నిలిచారన్నారు. కష్టకాలంలోనూ పార్టీకు అండగా ఉంటూ కార్యకర్తలను ముందుకు నడిపిస్తున్న మహోన్నత వ్యక్తి వరుపుల రాజా అని ఆయన కొనియాడారు. రాజా మరణ వార్త విని మండల టిడిపి శోకసంద్ర ములో మునిగింది. మండలంలో ఎంతోమందికి వైద్య శిబిరాలు ద్వారా కంటి పరీక్షలు, ఆపరేషన్లు, ఆరోగ్య పరీక్షలు చేయించిన ఆరోగ్య ప్రదాత వరుపుల రాజా అని ఆయన అన్నారు. అదేవిధంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి నోట్ పుస్తకాలు, నిరుద్యోగులకు ఉపాధి కల్పన, డ్రైవింగ్ లైసెన్స్ లు ఇప్పించిన ఘనత రాజాకుదక్కుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రాజా మృతి వార్త విని దిగ్రాబాంతి చెందామని మండల టిడిపి యువతఅధ్యక్షుడు పైలా అశోక్ కన్నీటి పర్వత మయ్యారు. రాజా మృతదేహాన్ని సందర్శించడానికి మండలం నుండినాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రతిపాడు తరలి వెళ్లారు. అక్కడనుండి పెద శంకర్ల పూడి కి నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు పైల సాంబశివరావు, జట్ల రాజా, ఈగల సత్తిబాబు, సింహాద్రి పెదబాబు, లెక్కల రాము, కోసూరి శ్రీనివాస్ వర్మ, సోమ రౌతు చంద్రమౌళి, నాగం రాము తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

### ఎమ్.వి.రామచంద్రారెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా

## గెలవాలనిలక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేకపూజలు

**కోరుకొండ మార్చి 5 (ప్రభాతవార్త) :** రాష్ట్రఅపుష్మ అధ్యక్షులుఎమ్.వి. రామచంద్రా రెడ్డి పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన అధిక మెజార్టీతో గెలవాలని కోరుతూ అపుస్మ తూర్పుగోదావరి జిల్లా జనరల్ సెక్రెటరీ పెనకటి శివాజీ, కోరుకొండ మండల ప్రెసిడెంట్ సెక్రటరీ సత్యం శ్రీనివాస్ వేగి వెంకటరమణ ట్రెజరర్ రామారావు కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు చేయించామన్నారు.చట్ట సభలలో ప్రైవేట్ స్కూల్స్ తరపున ప్రశ్నించే ఒక ప్లాట్ఫామ్ కావాలనే ఉద్దేశంతో కోరుకొండ మండలం తూర్పుగోదావరి జిల్లా తరపున ఈరోజు పూజలు జరిపించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల కరెస్పాండెంట్స్ పెనకటి గంగాధర్ రావు దుర్గాప్రసాద్,షన్ముఖి, అప్పన్న దొర, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారన్నారు.



# జనహృదయనేత రాజాకు ఘన నివాళులు

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హుటాహుటిన హెలికాప్టర్లో మధురపూడి చేరుకొని రోడ్డు మార్గం గుండా ప్రత్తిపాడు వచ్చి రాజా మృతదేహంపై పార్టీ జెండా కప్పి ఘన నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.రాజా మృతి పార్టీకి తీరని లోటని చంద్రబాబు తీవ్ర విచా రం వ్యక్తం చేశారు. రాజా భార్య సత్య ప్రభ, కుమార్తె మాధురి, కుమారుడు తర్షిత్, కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించి ఓదార్చారు. తన కుటుంబానికి అండగా ఉంటానని రాజా భార్యకు వెల్లడించారు. ప్రత్తిపాడు నుండి రాచపల్లి, వొమ్మింగి, ఉత్తరకంచి, లంపకలోవ, పెద్ద శంకర్ల పూడి కి రాజా పార్థివ దేహంతో అంతిమయాత్ర నిర్వహించారు. అంతిమయాత్రలో అడుగడుగునా ఆయన పార్థివ దేహంపై పూలు జల్లి కన్నీటి పర్వతమయ్యారు. ఆయనను మరువలేమంటూ ప్రతి ఒక్కరూ దుఃఖాన్ని విదిల్చారు. పెదశంకర్లపూడిలో ఆయన వ్యవసాయ క్షేత్రంలో రాజా చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు చేశారు.

**శోకసంద్రంలో నియోజవర్గ టిడిపి :** నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వరుపుల రాజా మరణ వార్త విని టీడీపీ శోక సంద్రం లో మునిగింది. రాజా చేసిన సేవలను కొనియాడుతూ దుఃఖాన్ని విదిల్చారు. నిత్యం ప్రజలతో సత్సంబంధాలు, పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సమస్యలపై శ్రమించడం, కార్యకర్తలు, పార్టీకి వెన్నుదన్నుగా నిలిచే వ్యక్తిని అనతి కాలంలోనే కోల్పోవడం చాలా బాధాకరమని నాయకులు, కార్యకర్తలు కన్నీటితో వెల్లడించారు. ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో ముందుండేవారన్నారు. కార్యకర్తకు ఏ ఒక్క సమస్య వచ్చినా ఆదుకునే వ్యక్తి రాజా అని పలువురు కొనియాడారు.

**మెడికల్ క్యాంపుల వైద్య దాత ఇకలేరు :** తన తండ్రి వరుపుల తమ్మారావు ఫౌండేషన్ ద్వారా ఎన్నో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వేల మందికి కంటిచూపు, ఆరోగ్య పరీక్షలు, ఆపరేషన్లు చేయించిన వైద్య దాత రాజాను ఇక చూడలేమంటూ నియోజకవర్గ ప్రజలు ఆవేదన వెలిబుచ్చారు. అంతేకాకుండా విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉచితంగా నోటు పుస్తకాలు, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించిన మహనీయుడు వరుపుల రాజా అన్నారు. ఏ ప్రమాదం వచ్చిన నగదు ఇచ్చి ఆదుకునే వ్యక్తి రాజాయే అన్నారు. ఇంటికి వెళ్ళిన మనిషికి ఆదరణ చూపి కడుపునిండా భోజనం పెట్టి పంపించే వ్యక్తి కూడా రాజా అన్నారు. అలాంటి వ్యక్తిని అనతి కాలంలోనే కోల్పోయామంటూ గుండెలు షోబిల్లారు.

**వరుపుల రాజా అజాతశత్రువు :** ఏ పార్టీలో ఉన్నా నాయకులు, కార్యకర్తలతో సన్నిహితంగా మెలిగే వ్యక్తి వరుపుల రాజా అని కాకినాడ ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యేలుకురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్, పెండెం దొరబాబు అన్నారు. చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమన్నారు. వరుపుల రాజా అజాతశత్రువు అని వారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారని ఎమ్మెల్యే కన్నబాబు పేర్కొన్నారు. రాజా చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ లాంఛనాలతో దహన సంస్కారాలు చేయమని సీఎం అధికారులకు ఆదేశించారన్నారు.

**రాజాపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది... చంద్రబాబు నాయుడు :** తెలుగుదేశం పార్టీకి బలమైన కేడర్ ఉన్న నియోజకవర్గం ప్రత్తిపాడు అని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీకి కష్టపడి పనిచేసే వ్యక్తి వరుపుల రాజా అని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ విధానాలను ఎండ కొడుతూ ముందుకెళున్న వ్యక్తి రాజా గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమన్నారు. 2019 ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓడినా కార్యకర్తలకు సేవ చేసే వ్యక్తి రాజాయే అని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజాపై 12 అక్రమ కేసులు బనాయించిందని చంద్రబాబు పేర్కొన్నారు. కేసుల ఒత్తుళ్లకు రాజా గురి కావడం జరిగిందన్నారు.దీంతోనే రాజా గుండెపోటు కు గురయ్యారని చంద్రబాబు వెల్లడించారు. ఆయన వెంట రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు మాజీ మంత్రి రామకృష్ణుడు పెద్దాపురం శాసనసభ్యులు చినరాజప్ప జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వర్మ యనమల కృష్ణుడు పాలనాటి శేషగిరి జిల్లా టిడిపి నాయకులు పర్వత సురేష్ టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు వెన్న శివ నియోజకవర్గ యువత అధ్యక్షులు కీర్తి సుభాష్ రౌతులపూడి మండలం పార్టీ అధ్యక్షులు అమరావతి సత్యనారాయణ శంకవరం పార్టీ అధ్యక్షులు బద్ది రామారావు ఉల్లి వీరభద్రరావు జగదీష్ ప్రభాకర్ రాంబాబు తదితరులు ఉన్నారు.

### ఎంజాయ్ కోసం (గంజాయికి)

# అలవాటు పడుతున్న యువత

**చాపకింద నీరులా..** అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా చాపకింద నీరులా గంజాయి దందా విస్తరిస్తోంది. యువతను టార్గెట్ చేసుకుని పలువురు యథేచ్ఛగా గంజాయి విక్రయాలు సాగిస్తున్నారు. రాజకీయ నాయకుల అవసరాలకు, గంజాయ్ రవాణాకు యువతను విచ్చలవిడిగా వాడుకుంటున్నారు. అమలాపురం, అయినవిల్లి, అంబాజీపేట, రావులపాలెం, అయినవిల్లి మండల కేంద్రాల్లో గంజాయి దందా సాగుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాల్లో కొంత మంది రౌడిషీటర్ల పేర్లు చెప్పుకుంటూ కొత్త బ్యాచ్‌లను తయారు చేసుకుంటున్నారు. కొంత మంది యువత గంజాయి మత్తులో గొడవలకు తెగబడుతున్నారు. రాత్రి 10 దాటితే విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతున్నారు. కొంతమంది యువకులు గంజాయ్‌ని సేవించిన తరువాత అమ్మకాలు కూడా జరుపుతున్నారు. కిలోల చొప్పున కొనుగోలు చేసి 10 -15 గ్రాముల ప్యాకెట్లుగా మార్చుతున్నారు. రూ.100 - 500 వరకు ఒక్కో ప్యాకెట్‌ను విక్రయిస్తున్నారు. జిల్లాకు పెద్ద ఎత్తున గంజాయి దిగుమతి అవుతున్నట్లు సమాచారం.

**విఫలమౌతున్న పోలీసులు..! :** నిషేధిత గంజాయి విక్రయాలపై పోలీసులు దృష్టి సారించట్లేదనే ఆరోపణలు ఉన్నాయి. గంజాయి విక్రయదారులు పట్టుబడిన ఘటనలు అనేకం. కానీ ఎక్కడి నుంచి గంజాయి సరఫరా అవుతుంది..? ఏ విధంగా సరఫరా అవుతుంది..? అనే విషయాలపై పోలీసులు దృష్టి సారించలేదని తెలుస్తోంది. అసలు సూత్రధారులను పట్టుకోవడంలో పోలీసులు విఫలమౌతున్నారు. గంజాయి రవాణా యథేచ్ఛగా సాగుతున్నా అడ్డుకట్ట వేయడంలో విఫలం చెందుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా పోలీసులు గంజాయి విక్రయాలను అరికట్టి యువత జీవితాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## శ్రీ సోమాలమ్మ దేవతను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ డా. మాధవీలత దంపతులు



ఈ సందర్భముగా ఆలయ కమిటీ, అర్చకులు కలెక్టర్ దంపతులకు స్వాగతం పలకడం జరిగింది. అనంతరం పూజారులు అర్చన చేసి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుండి 7 వ తేదీ వరకు శ్రీ సోమాలమ్మ దేవత జాతర మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నగర ప్రజలందరికీ అమ్మ వారు సుఖ సంతోషాలు, ఆయురారోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఉత్సవ ఏర్పాట్లకు సంబంధించి ఆలయ నిర్వహకులు భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, శానిటేషన్, సామియానా వంటి వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పౌర్ణమి రోజు మంగళవారం అమ్మవారి జాతర మహోత్సవం జరుగుతుందని, నగర ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని కోరుకున్నారు.

# ఆక్రమణల వల్లే ట్రాఫిక్ సమస్య

- ఆర్ అండ్ బీ రోడ్డు ఆక్రమణ జరిగిందంటున్న అధికారులు
- రాణా సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు



**గోకవరం, మర్చి 5ప్రభాత వార్త :** ప్రధాన రోడ్డును దర్జాగా ఆక్రమించుకున్నారు.. ఇష్టానుసారంగా నిర్మాణాలు చేసేసారు.. కొనుకున్న భూమి కంటే కబ్జా స్థలమే ఎక్కువగా కనిపిస్తుంది.. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి కట్టేసుకున్నారు అని అధికారులు చెపుతున్నారు.. కేవలం ట్రాఫిక్ సమస్యకు ప్రధాన సమస్య ఆక్రమణలే అని వివరిస్తున్నారు..జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ఎవరైనా ఫిర్యాదు చేస్తే తొలగిస్తారని, అప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని అధికారులు చెబుతున్నారు.. గోకవరంలో రాణా సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు ఆర్ అండ్ బీ రోడ్డు ఆక్రమణలకు గురైంది. రాణా సెంటర్ నుండి ఆంజనేయ స్వామివారి గుడి వరకు ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో వాహనాలు భారీగా నిలిచి పోతున్నాయి..అత్యవసర సేవలు అందించే 108 వాహనానికి దారి ఇవ్వడం లేదు..వివిధ రకాల పేషెంట్ లను తీసుకు వెళ్లే 108 వాహనం సైతం ట్రాఫిక్ లో ఇరుక్కుపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి..ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు అవస్థలు పడుతున్నారు. అధికారులు ఈ ట్రాఫిక్ లో ఇరుక్కుని చిరాకు పడుతున్నారు.. ఇంతమంది సమస్యలకు ఒకే ఒక కారణం ఆక్రమణలు అని చెపుతున్నారు. ఒక్కసారి రాణా దగ్గర నుండి ఆంజనేయ స్వామి గుడి వరకు చూస్తే ఎంత రోడ్డు ఆక్రమణకు గురైంది సులువుగా అర్థం అయిపోతుంది.. ఆర్ అండ్ బీ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు..ఇంత దారుణంగా ఆక్రమణలు జరుగుతూ ఉంటే నిమ్మకు నీరెత్తనట్లు ఉన్నారు.. ఈ శాఖ పని తీరు పై తీవ్ర విమర్శలు ఉన్నాయి..గోకవరంలో మిగతా శాఖల అధికారులను అడిగితే ఆర్ అండ్ బీ శాఖ అధికారులు లెటర్ ఇస్తే తక్షణం ఖాళీ చేయిస్తామని చెపుతున్నారు. గ్రామంలో ఎవరైనా సోమవారం రాజమండ్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన లో ఫిర్యాదు చేస్తే ఇంకా త్వరగా ఖాళీ చేయించడం జరుగుతుందని అధికారులు చెపుతున్నారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి రోడ్డు పైకి నిర్మాణాలు చేశారని అధికారులు చెబుతున్నారు.. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులు కల్పించుకుని చర్యలు చేపట్టాలి. రాణా సెంటర్లో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపించాలి.. అలాగే రోడ్డులో ఆక్రమణలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

**పిల్లి**

**వరుపుల రాజా మృతి పార్టీకి తీరని లోటు...**

సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన జగన్ ప్రజలపై వివిధ రకాల పన్నుల భారం మోపి నడ్డి విరిచారన్నారు. మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలు సంతోషంతో ఉంటారని, సమస్యలన్నీ పరిష్కారమవుతాయని 2024 స్థానిక ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పక్షాన నిలిచి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ బుంగా సింహాద్రి, పిల్లి రాముడు, యాసలపు విష్ణుమూర్తి, చీపురుపల్లి జయేంద్రబాబు, అనిమిరెడ్డి వెంకటరమణ, మల్లువలస విష్ణు చక్రం, పోతల గోవింద్, రాయుడు నాని, ముమ్మిడి అర్జునరావు, పంపన కన్నారావు, బొజ్జ భవానీ సాంబశివరావు, పెమ్మాడి శ్రీను, మాత అబ్బాయి, పేపకాయల సత్తిబాబు, గంజా జయ రాంబాబు, చల్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదికాలపు విద్యుత్తు చౌర్యానికి చెక్.!

అప్పటి నుంచి కోడూరుపాడు వద్ద ఆర్అండ్‌బీ రోడ్డుచెంతను నిలిపివేసిన కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు రాత్రివేళల్లో వాహనాలు కనిపించక రోడ్డు ప్రమాదాలు జరక్కుండా ఫ్లడ్ లైట్లును ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లడ్ లైట్లును వెలిగించేందుకు జనరేటర్ సదుపాయం కల్పించుకోవాల్సి ఉండగా స్థానిక విద్యుత్తు శాఖ అధికారుల సహకారంతో 230 వోల్ట్ హౌస్ లైన్లుకు అనధికారికంగా కనెక్షన్లు ఇచ్చి రాత్రివేళల్లో సుమారు పది ఫ్లడ్‌లైట్ల వరకు వెలిగిస్తున్నారు. ఇది గత ఏడాది కాలంగా నిరంతరాయంగా సాగిపోతుండగా స్థానిక విద్యుత్తు శాఖ అధికారుల దృష్టికి పలువురు తీసుకొచ్చినా పట్టించుకోలేదు. దీంతో ఈ వ్యవహారం విజిలెన్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో శనివారం సాయంత్రం అనధికారికంగా కనెక్షన్ తీసుకుని లైట్లు వెలిగించడం వారి కంటపడింది. ఓ ప్రయివేటు సంస్థకు చెందిన భారీ వాహనాల వద్ద బహిరంగంగా విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్నారని గుర్తించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన విజిలెన్స్ అధికారులు సదరు కాంట్రాక్టు సంస్థపై కేసు నమోదు చేసి అక్రమంగా పొందిన విద్యుత్తు కనెక్షన్లు తీయించేశారు. ఇన్నాళ్లు బహిరంగంగా విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్నా కనీసం పట్టించుకోని స్థానిక విద్యుత్తుశాఖ అధికారులపై కూడా చర్యలకోసం సిఫారసు చేస్తున్నట్లు సమాచారం.

**విజిలెన్స్ దెబ్బకు జనరేటర్లు ఏర్పాటు..**ఏడాది కాలంగా స్థానికంగా ముడుపులు చెల్లించి విద్యుత్తు చౌర్యానికి పాల్పడిన వైనం బట్టబయలుకాగా విజిలెన్స్ అధికారుల దెబ్బకు సదరు సంస్థ నిర్వాహకులు జనరేటర్లు ఏర్పాటు చేసుకుని భారీ వాహనాల వద్ద ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసుకున్నారు. రోడ్డు వైశాల్యతలో 70 శాతం ఆక్రమించిన భారీ వాహనాల వద్ద ఎంత లైట్లు ఏర్పాటు చేసినా ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదని, వాహనాలను వెంటనే అక్కడినుంచి తీయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**గత ఏడాదిగా పల్లకీను మోస్తూ..**

ఓ ప్రయివేటు సంస్థకు చెందిన భారీ వాహనాలుకు అనధికారికంగా విద్యుత్తు సమకూర్చడమే కాకుండా ఆసంస్థ ద్వారా భారీ వాహనాలను తరలించే బాద్యత భుజాన కెత్తుకుందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. వై.జంక్షన్ వద్దకు నిలిచిపోయిన వాహనాలను ప్రస్తుతం ఉన్న బెండమూర్లంక సెంటర్ వరకు చేర్చేందుకు విద్యుత్తుశాఖ అధికారులు ఇష్టారాజ్యంగా విద్యుత్తు సరఫరాను నిలిపివేశారని పలువురు ఆక్వా రైతులు ఆరోపించారు. రాత్రివేళలల్లో గుట్టుచప్పుడు కాకుండా విద్యుత్తు నిలిపివేసి పదుల సంఖ్యలో సిబ్బందిని ఏర్పాటు చేసి భారీ వాహనాలను తరలించేందుకు చాలా ముడుపులు చేతులు మారినట్లుకూడా అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇప్పుడు బెండమూర్లంక నుంచి ఓడలరేవుకు ఈ భారీ వాహనాలను చేర్చేందుకు ప్రయత్నాలు జరుపుతుండగా మద్యవర్తిత్వం వహిస్తున్న కొందరు పెద్దలు భారీగానే ముడుపుల వాటాలకోసం తాపత్రయ పడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే వాహనాలను తరలించే క్రమంలో అడ్డంకులను అధిరోహించేందుకు మేం బాద్యత తీసుకుంటాం అంటే మేము తీసుకుంటామని మరికొందరు ముందుకు రావడం గమనార్హం.

### అభివృద్ధి నిధులు వెనుకకు మళ్లడంపై ఆగ్రహం...

### పిడబ్ల్యుడి ఇంజనీర్ల వైఖరి

# మార్చుకోవాలి

సాగు, తాగు ఎద్దడినివారణకు చర్యలు: పుదుచ్చేరి ఎస్ఇ భాస్కరన్

**యానాం మార్చి5, ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాం లో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి గత బడ్జెట్లో కేటాయించిన కోట్లాది రూపాయిల నిధులు పనులు నిర్వహించకపోవడంతో అవి వెనుకకు మళ్లడంపై పుదుచ్చేరి పిడబ్ల్యుడి సూపరిండెంట్ ఇంజనీర్ భాస్కరన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక ఆర్ఎఒ ఛాంబర్లో సాగు, తాగునీటి ఎద్దడికి తీసుకోవాల్సిన అత్యవసర చర్యలు, పిడబ్ల్యుడి శాఖాపరంగా చేపట్టిన జరుగుతున్న పలు నిర్మాణాలపై ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్, పరిపాలన అధికారి మునిస్వామి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బడ్జెట్లో వివిధ అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయిలు నిధులు మంజూరుచేసినా పనులు చేయకుండా ఆ నిధులను వెనుకకు పంపడం ఏమిటని ఇంజనీర్లు భాస్కర్, నాగరాజు తదితరులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యంపై చర్యలుంటాయని హెచ్చరించారు. స్థానిక రాజకీయనాయకులు కొందరు అభివృద్ధి నిరోధకులుగా మారారని ప్రతి పనిని అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పనులు పూర్తి అయ్యేవరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుందరమూర్తిని యానాంలో ఉంచాలని ఆయన కోరారు. దీనికి స్పందించిన భాస్కరన్ పిడబ్ల్యుడి పరంగా చేసే ప్రతి పనిని స్థానిక శాసనసభ్యుడు, ఆర్ఎఒ దృష్టికి తీసుకుని వెళ్ళే చేయాలని స్పష్టంగా ఆదేశించారు. దరియాలతిప్ప ఆయకట్టు పరిధిలోని పంటపొలాలకు గత కొద్దిరోజులుగా సాగునీరు అందని పరిస్థితుల్లో పంటపొలాలు ఎండిపోతున్నాయని ఈ నేపధ్యంలో రైతులు ధర్నాకు దిగారని సమావేశంలో చర్చించారు. తక్షణం సాగునీటి ఎద్దడి నివారణతో పాటు ఈ వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లను ఆయన ఆదేశించారు. అనంతరం పిడబ్ల్యు పరంగా చేపట్టిన పనులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇంజనీర్లు అధికారులు పాల్గొన్నారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# మొటిమలు తగ్గించే టొమాటో..

**మన వంటింటోల్లో టొమాటోలు ఎప్పుడూ ఉంటాయి. వాటిని అవసరానికి తగినట్లుగా పప్పులో, కూరలో వేయడమే కాదు. అప్పుడప్పుడూ చర్మ సంరక్షణకూ ఉపయోగించండి. ఎందుకంటే..**

- కొందరి ముఖంపై చర్మగ్రంథులు కాస్త పెద్దగా కనిపిస్తాయి. ఓపెన్‌పోర్స్‌గా చెప్పే ఈ సమస్యకు టొమాటో మంచి పరిష్కారం రెండు చెంచాల టొమాటో రసంలో రెండు చుక్కల నిమ్మరసం, కాస్త తేనె కలిపి ముఖమంతా రాసుకోవాలి. పదిహేను నిమిషాలయ్యాక గోరుమెచ్చని నీళ్లతో కడిగేస్తే సరిపోతుంది.
- ఓ టొమాటోను గుజ్జుగా చేసి దానిలో రెండు చెంచాల కీరదోస రసం కలపాలి. దీన్ని ముఖానికి రాసుకుని ఇరవై నిమిషాల తరవాత కడిగేసి వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోఆలి. ఇలా రోజూ చేయడం వల్ల మొటిమలు తగ్గుముఖం పడతాయి. టొమాటోలో ఉండే కూలింగ్. యాస్ట్రింజెంట్ గుణాలు చర్మానికి సాంత్వన అందించి, అధిక జిడ్డును పీల్చుకుంటాయి. అలా మొటిమలు తగ్గుముఖం పడతాయి.
- ఎండ కారణంగా చర్మం కమిలిపోయినట్లు అయిపోయిందా. రెండు చెంచాల టొమాటో రసంలో నాలుగు చెంచాల మజ్జిగ, చెంచా పెసరపిండి, కాస్త తేనె కలపాలి. దీన్ని ముఖానికి రాసి, మృదువుగా మర్దన చేయాలి. పూర్తిగా ఆరిపోయాక కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే సమస్య అదుపులోకి వస్తుంది. అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మంపై పడకుండా ఉంటుంది.
- ముఖం నిర్జీవంగా మారిందా.. రెండు చెంచాల పెరుగులో సగం టొమాటో రసం, చెంచా నానబెట్టి రుబ్బిన బాదం పేస్ట్ కలిపి రాసుకోవాలి. ఇరవై నిమిషాల తరవాత గోరువెచ్చని నీళ్లతో కడిగేయాలి. పెరుగులోని పోషకాలు చర్మాన్ని బిగుతుగా మార్చి మెరిసేలా చేస్తే, టొమాటో ఉపశమనం అందించి, తాజాగా కనిపించేలా చేస్తుంది. బాదం చర్మాన్ని కాంతి మంతంగా మారుస్తుంది. ❑



# ఓ మహిళా వందనం

'యత్రనార్యస్తు పూజ్యంతే, రమంతే, తత్ర దేవతా' మనుస్మృతి శ్లోకం ప్రకారం స్త్రీలను ఉన్నత స్థానంలో ఉంచి గౌరవించారు. అంటే స్త్రీలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ దేవతలు సంతోషిస్తారు. స్త్రీ యొక్క గౌరవం మరియు దైవత్వం విలసిల్లుతుందని భావం. ఎక్కడ స్త్రీలను గౌరవించరో అక్కడ సత్కర్మలకు విలువ అనేది ఉండదు. మాతృదేవోభవ అని తల్లిని ప్రత్యక్షదైవంగా ప్రథమ ప్రాముఖ్యతను ఇచ్చారు మునులు. ఋగ్వేదంలోని దేవిసూక్తం స్త్రీని విశ్వశక్తిగా తెలియజేశారు. సీతను అపహరించి రావణుడు, ద్రౌపదిని అవమానించి కౌరవులు ఎలా పతనమయ్యారో మనకు విదితమే. అయినా ఈ నవనాగరిక సమాజంలో అన్ని చోట్ల స్త్రీలు ఎలా అవమానాల పాలవుతూ వేధింపబడుతున్నారో మన చూస్తున్నాం. అసలు స్త్రీల గురించి వేదాలు ఏమన్నాయో గమనిస్తే కొంతవరకైనా మన దృక్పథంలో మార్పు రావచ్చు. స్త్రీలు ధైర్యవంతులుగా ఉండాలి. ( యజుర్వేదం ) స్త్రీలు మంచి కీర్తి గడించాలి.(అధర్వణ వేదం స్త్రీలు పండితులవ్వాలి (అధర్వణ వేదం ( స్త్రీలు ఎప్పుడూ సంపదలతో సుఖంగా ఉండాలి. ( అధదర్వణ వేదం ) దేశపరిపాలన సామాజిక సంస్కరణలు ప్రభుత్వ కార్యకలాపాలను స్త్రీలు ముందుండి నడిపించాలి (ఋగ్వేదం ) ఓ స్త్రీలారా! పురుషులతో సమానంగానే మీకు ఈ మంత్రాలు ఇవ్వబడ్డాయి. మీ భావాల్లో సామరస్యం ఉండుగాక మీరు ఎంటువంటి వివక్ష చూపక, అందరికీ జ్ఞా నాన్ని పంచాలి. మీ మనసు చైతన్యం సమన్వయంతో పనిచేయాలి. నేను (ఋషి) పురుషులతో సమానంగా మీకు ఈ మంత్రాలను ఇవ్వడమేగాక వీటిని అర్థం చేసుకునే శక్తిని మీకు ప్రసాదిస్తున్నాను. ఇంత ఉన్నత స్థానాన్ని వేదాలు చాటి చెబుతున్నా స్త్రీలపై అత్యాచాలు, ఆమ్లదాడులు ఆత్మహత్య ప్రేరణలు ఇంకా సమాజంలో పెరిగి పోవడానికి కారణం చెడు దృక్పదమే కాకుండా క్రమశిక్షణారాహిత్యం అని కూడా చెప్పవచ్చు. నేటి సమాజంతో స్త్రీ పాత్ర ఎంతో ఉన్నతమైందిగా భావించవచ్చు. అక్కగా చెల్లిగా అమ్మగా, ఆలిగా, ఉద్యోగిని స్త్రీ పోషిస్తున్న పాత్ర ఎంత విలువైనదేకాక ఉదాత్తమైనది కూడా. అందుచేతనే ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం జరుపుకుంటారు. మొట్టమొదట ఈ రోజును అంతర్జాతీయ మహిళా శ్రామికదినోత్సవంగా జరిపేవారు. మహిళల ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో స్త్రీల పాత్ర గుర్తించి ఎంతో ఉన్నతమైన ఆలోచన్లు, ఆవిష్కరణకు వేదిక ఈ దినోత్సవం. అంతర్జాతీయ మహిళాదినోత్సవం ప్రపంచవ్యాప్తంగా వివిధ మార్గాలలో మహిళల విజయాలను జరుపుకోవడానికి మరియు ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది. మొదటి సారిగా ఫిబ్రవరి 28, 1909న న్యూయార్క్‌లో ఈ దినోత్సవం జరుపబడింది. కాని అనేక పోరాటాలు నినాదాల అనంతరం ఐక్యరాజ్యసమితి 1975లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరపటం ప్రారంభించడమే కాక ఆ సంవత్సరాన్ని అంతర్జాతీయ మహిళా సంవత్సరంగా ప్రకటించింది. ఇది ప్రపంచంలోని చాలా దేశాలలో ఏటా స్మారకంగా జరుపబడుతూ స్త్రీల హక్కులలో ఒక నిర్దిష్ట ప్రణాళిక లేదా సమస్యపై ఆధారపడి ఉంటుంది. పాశ్చాత్య దేశాలలో వేడుకలు తక్కువగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క 100వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 2011, మరాఛి 8న 100 కంటే ఎక్కువ దేశాలలో అనేక కార్యక్రమాలు జరగడమే కాక అమెరికా అధ్యక్షుడు తన దేశంలో మార్చి, 2011ని మహిళల చరిత్ర నెలగా ప్రకటించారు. 2023వ సంవత్సరంలో అధికారిక ఐక్యరాజ్యసమితి థీమ్ 'లింగ సమానత్వం కోసం ఆవిష్కరణ మరియు సాంకేతికగా ప్రకటించడం జరిగింది. సాంకేతికతను మహిళలకు చేరువచేయడానికి చేసే ప్రయత్నాల వల్ల మరింత సృజనాత్మక పరిష్కారాలు అందుబాటులోకి వస్తాయి. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించే ఆవిష్కరణకు ఎక్కువ ప్రోత్సాహాన్ని ఇవ్వడం ఈ సంవత్సరం ప్రాధ్యానత. ఏది ఏమైనా స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు సాగుతూ అభివృద్ధి ఫలాలను అందిస్తూ తమ ప్రాధాన్యతను చాటుకుంటాం ఇటు దేశానికి తమ తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెడుతుండటం శుభ పరిణామం. వారిలో నిత్య స్ఫూర్తిని కల్గించి విజయపథంవైపు అడుగులు వేయించే మహిళా శిరోమణులకు వందనం అభివందనం.



- కాయల నాగేంద్ర

## సోయా ఆలూ కూర్మా

**కావలసిన పదార్థాలు :** ఉల్లిగడ్డ ముక్కలు – రెండు కప్పులు, ఆలు గడ్డ ముక్కలు– కప్పు, సోయా చంక్స్–100 గ్రాములు, జీలకర్ర–అర స్పూను, పచ్చి మిర్చీ– రెండు, ధనియాల పొడి, ఆవాల పొడి–చెరో స్పూను, కారం, పసుపు–అర స్పూను, గరమ్ మసాలా పొడి–అరస్పూను, అల్లం వెల్లుల్లీ పేస్టు–అరస్పూను, మిరియాలు– పది, చెక్క–ఒకటి, పెరుగు–అరకప్పు, టొమాటో ప్యూరీ–కప్పు, ఉప్పు, నూనె, నీళ్లు – తగినంత.



**తయారు చేసే విధానం :** ముందుగా సోయాను ఉడికించి నీళ్లన్నిటినీ తొలగించి, నూనెలో వేయించి పెట్టుకోవాలి. అలాగే ఉల్లిని కూడా దోరగా వేయించి పక్కన పెట్టాలి. ఓ పాన్‌లో నూనె వేసి జీలకర్ర, చెక్క, పచ్చి మిర్చి, మిరియాలు వేయించాలి. అందులోనే అల్లం వెల్లుల్లి పేస్ట్ కూడా జత చేయాలి. రెండు నిమిషాల తరవాత టొమాటో ప్యూరీ, పొడులు వేసి బాగా కలపాలి. ఆ తరవాత పెరుగు కూడా వేయాలి. అన్ని పదార్థాలు బాగా కలిసిపోయాక సోయా, ఆలూ ముక్కలు వేసి ఉప్పు వేసి మూతపెట్టాలి. రెండు విజిల్స్ తరవాత స్టవ్ కట్టేస్తే సోయా బీన్ ఆలూ కూర్మా రెడీ. ❑









# దారప్పోగులే ఆభరణాలు

దుస్తులు సంప్రదాయమైనా, పాశ్చాత్యమైనా ఒక్కోదానికి ప్రత్యేకంగా నగలుంటాయి. అలాకాకుండా అన్నింటికీ సరిపోయేలా ఉంటే బాగుంటుంది కదా! అందుకే తయారయ్యాయి ఈ టస్సెల్ జ్యూవెల్లరీ. జుంకీల నుంచి గాజులు, బ్రాస్‌లెట్లు, నెక్‌లెస్‌లు ఇలా అన్నింటిలో ఒదిగిపోతున్నాయి. ఓసారి చూసేయండి. నచ్చితే ఆన్‌లైన్‌లో కొనుక్కోవచ్చు. కాస్త శ్రమ పడితే మీరే తయారుచేసుకోవచ్చు.











## అనారోగ్యాలను నివారించే..

- దానిమ్మ రసానికి ప్రధానమైన తొమ్మిది రకాల అనారోగ్యాలను నివారించే గుణం ఉంది. ప్రతిరోజూ ఒక గ్లాసు దానిమ్మరసం తాగినట్లయితే..
- ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ను నియంత్రించి ఆరోగ్యాన్ని కాపాడడనికి సహకరిస్తాయి. క్యాన్సర్ వంటి రోగాలను నివారిస్తాయి.
- రక్తనాళాలు, గుండె గదులు పటిష్టమవు తాయి. గుండె సంబంధిత రోగుల మీద చేసిన పరిశోధనలో ఈ విషయం స్పష్టమైంది. కరోనరీ హార్ట్ డిసీజ్ పేషెంటు మూడు నెలలపాటు రోజుకు 250 మి.లీ. దానిమ్మ రసం ఇచ్చినప్పుడు వారిలో రక్తనాళాల పనితీరు, రక్తప్రసరణ 17 శాతం వృద్ధి చెందినట్లు ఇటలీలోని హెల్త్ యూనివర్సిటీ నిర్ధారించింది.
- కీళ్ల మధ్య ఉండే జిగురు వయసు పై బడేకొద్దీ తగ్గుతుంటుంది. దాంతో ఆస్టియె ఆర్థరైటిస్ వంటి వ్యాధులు వస్తుంటాయి. దానిమ్మ రసం తీసుకుంటే జిగురు తగ్గకుండా ఉంటుంది.
- ప్రోస్టేట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. ఇందులో ఉండే శరీరానికి అవసరమైన రసాయనాలు క్యాన్సర్ నివారిణిగా పనిచేస్తాయి. ❑

## చెలి చిట్కా

ఇడ్లీలకి మినప్పప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి. ❑

## ఇందులో పోషకాలు మెండు

**రేగు** పళ్లలో పోషకాలు, ఔషధ గుణాలు ఎక్కువ. వీటిలో విటమిన్ సి,కె, పొటాషియం అధికం. వీటితో రోగనిరోధకశక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు వంటివి దూరమవుతాయి. ఒత్తిడిగా ఉన్నప్పుడు నాలుగు పండ్లు తింటే ఫలితం ఉంటుంది. రేగులోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతాయి. కాలేయం పని తీరును మెరుగుపరుస్తుంది. మనికి అవసరమయ్యే 24 రకాల అమైనో ఆమ్లాలలో 18 రేగులో లభిస్తాయట. వీటిల్లోని సుగుణాలు.. చర్మానికి మేలు చేస్తాయి. జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. మలబద్ధకం ఉండదు. ఆకలిని



పెంచుతుంది. నీరసంగా ఉన్నప్పుడు కొన్ని రేగు పళ్లు తిని చూడండి. వీటిల్లోని ఎనర్జీ బూస్టర్లు తక్షణ శక్తినిస్తాయి. పిల్లలకు చాలా మంచివి. మందమతులుగా ఉన్న పిల్లలచేత రోజూ కాసిన్ని రేగపండ్లు తినిపిస్తే బుద్ధి వికసిస్తుందట. ఈ చెట్టు ఆకులు, బెరడు, గింజల్లో కూడా ఔషధ గుణాలున్నాయి. ఆకు పసరును పండ్లకి పై పూతగా వాడితే త్వరగా తగ్గుతాయి. వీటిఓల్నఇ క్యాల్షియం పొటాషియం, ఫాస్పరస్, మెగ్నీషియం వంటి ఖనిజాలు కండరాలనూ, దంతాలనూఇ, ఎముకల్నీ దృఢంగా మారుస్తాయి. రక్తం శుద్ధి అవుతుంది. గొంతునొప్పిని, ఆస్తమా, కండరాల నొప్పిని తగ్గించే గుణం వీటిలో ఉంది. రేగు గింజలను పొడి చేసి నూనెతో కలిపి రాసుకుంటే కీళ్ల నొప్పులు తగ్గుతాయి.

**చెరకు గడలు...** దీనిలో గ్లూకోజ్ శాతం ఎక్కువ.



శరీరంలో తేమ కోల్పోయినప్పుడు డీ హైడ్రేట్ అవుతుంది. ఈ గడల్లో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఇనుము, మాంగనీసు ఉంటాయి. ప్రొటీన్లూ ఎక్కువే. మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లూ, మంట, నొప్పి వంటి సమస్యలతో బాదపడేవారు గ్లాసు చెరకు రసంలో కొద్దిగా నిమ్మరసం, కొబ్బరి నీళ్లూ కలిపి తీసుకోవడం మంచిది. ఇవి శరీరంలోని రకరకాల ఇన్ఫెక్షన్లతో పోరాడతాయి. రోగనిరోధకశక్తి పెరుగుతుంది. జీర్ణవ్యవస్థ కూడా శుభ్రపడుతుంది. ❑

# మోక్షానికి మార్గం

ధ్యాన్యం జీవన విధానంలో ఎన్నో వడిదుడుకుల నడుమ ముందుకు సాగిపోతుంటాడు. మరెన్నో సమస్య ల మధ్య సతమతమౌతుం టాడు. కలియుగ జీవితం యొక్క పరిమాణం మానసిక బలంపై ఒత్తిడి తెచ్చే విధంగా వుంటుంది. దీనికి తోడు శారీరక శ్రమతో అనేక రకాలు గా కూడా ఒక తాత్వికంగా మనిషిలో ప్రేరణ కలిగించి, ఆధ్యాత్మిక ఆలోచనలపైన మనిషిని కేంద్రీకరించడానికి దోహదపడుతుంది. ధ్యానమంటే తగ్గిపోతుంది. ఈ వత్తిడి నుంచి మనిషి ఉపశమనం పొందడం వలన, జ్ఞానం సిద్ధిస్తుంది. దీని వలన మనిషిలో క్రమశిక్షణ మెరుగు పడుతుంది. ఎప్పుడైతే మనిషి ధ్యానం వలన వీటన్నింటినీ పొందుతాడో అప్పుడు మంచి, చెడ్డ, సుఖం, దుఃఖం, కష్టం నష్టం వీటి యొక్క తేడాలను స్పష్టంగా తెలుసుకోగలుగుతాడు. అలా తెలిసి మసలుకున్నప్పుడు మనిషిలో మానవత్వం స్థిరత్వం పొందుతుంది. ఒక్క ధ్యాన్యం వలన భగవంతునిపై భక్తిభావం, చక్కటి మనో చింతన, పాప పుణ్యాల యొక్క తేడాలు మనిషికి అవగతం అవడం వలన పూజ్యనీయుడు అవుతాడు, ధ్యానమనేది ఒక సాధన, మనస్తిష్కానికి వ్యాయామం, జ్ఞాపకశక్తితోబాటు, దైవారాధన వలన మోక్షం లభిస్తుంది. మోక్షమనేది మంచి పరివర్తన నుంచి లభిస్తుంది. ఊపిరి క్రమపద్ధతిలో తీసుకోవడం వలన శరీరానికి అలసటతో బాటు, దేహం తేలిక బడుతుంది. పూర్వం మునులు, యోగులు, సిద్ధ గురువులు, ధ్యానం వలన దీర్ఘ ఆయుస్సును పొందారు, ఆరోగ్యాన్ని మెరుగు పరుచు కున్నారు వనం పలికే భగవంతుని ప్రతి శ్లోకంలోను మనకు తెలియకుండానే జిహ్వాకు వ్యాయామం జరుగుతుంది. అందులోని తాత్పర్యం వలన మనిషికి దైవసంకల్ప సిద్ధి చేకూరుతుంది. ధ్యామనేది అత్యంత శక్తివంతమైన ప్రక్రియ, ధాన్యం అనేక రకాలుగా చేస్తారు. ఉదయం సూర్య నమస్కారాలతో వివిధ భంగిమల్లో నిలుచుని, కూర్చుని, మరో విధంగా ఏకాంత ప్రదేశంలో నిశ్చింతగా కూర్చుని భగవంతున్ని ధ్యానిస్తూ, మానసిక ప్రశాంతతను పొందమే కాకుండా, శారీరక రుగ్మతల నుంచి కూడా విముక్తి పొందుతారు. ధ్యాన మనేది దైవారాధనలో ఒక ముఖ్య మైన ఘట్టం, దీని వలన మనిషికి అనేక ప్రయోజనాలు చేకూరడమే కాకుండా, మానవ జీవితానికి ఒక వెలుతురై సన్మార్గంలో నడిపిస్తూ, మనిషిని చక్కగా తీర్చిదిద్దుతుంది. ధ్యాన మంటే మోక్షానికి మార్గం వంటిది. చాలా పవిత్రమైనది, ఆచరణా యోగ్యమైనది. ❑

ఆధ్యాత్మికం

# ఆవిశగింజల జెల్‌తో..

**ఏదైనా వేడుకకు హాజరరు కావాలంటే అప్పటికప్పుడు ముఖాన్ని మెరిసేలా చేసే శక్తి ఆవిశగింజల జెల్‌లో ఉంది. ఇంట్లోనే నిమిషాల్లో తయారు చేసుకోగలిగే ఈ జెల్‌తో మ్యాజిక్ ఎలా చేయొచ్చో తెలుసుకుందాం.**

**తయారీ :** పావుకప్పు అవిశగింజలకు రెండు కప్పుల నీటిని కలిపి పదినిమిషాలు ఉండికించాలి. చాల్లారాక చిక్కగా వచ్చిన జెల్‌ను విడిగా వడకట్టి పొడి సీసాలో భద్ర పరచుకోవాలి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టుకుని వారం పాటు వినియోగించుకోవచ్చు.

**మొదటి దశలో ..** ముఖాన్ని శుభ్రపరచుకున్నాక రెండు చెంచాల ఆవిశ జెల్‌ను తీసుకుని, చెంచా తేనె/పాలు వేసి, అప్లై చేసి, మర్దన చేయాలి. తర్వాత చల్లనినీటితో కడిగేయాలి. దీంతో చర్మంపై మురికి పోతుంది.

**రెండో దశలో..** స్క్రబ్బింగ్ కోసం రెండు చెంచాల అవిశగింజ లను మిక్సీలో మెత్తగా పొడిగా చేయాలి. ఇందులో జెల్‌ను రెండు చెంచాలు వేసి పేస్టులా చేసుకొని ముఖానికి పట్టించాలి. మృదువుగా 5 నిమిషాలు మర్దనా చేసి కడిగేస్తే చాలు. చర్మ రంధ్రాల్లోని మురికి పోతుంది.

**మూడో దశలో ..** చర్మ రంధ్రాలను మూయడానికి ఓ గిన్నెలో చెంచా జెల్‌ను తీసుకోవాలి. దీనికి సమాన పరిమాణంలో గ్లిజరిన్/కలబంద గుజ్జు/రోజ్‌వాటర్‌ను కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మృదువుగా రాసి మద్దన చేయాలి. దీంతో చర్మం బిగుతుగా మారుతుంది.



**నాలుగువ దశలో..** రెండు చెంచాల గోధుమపిండికి సరిపడినంత జెల్ వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి అయిదు నుంచి పది నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత చేతివేళ్లను తడిచేఔసుకుని మృదువుగా మర్దనా చేసి, చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే మెరిసే మోము మీ సొంతమవుతుంది. నలుగురిలోనూ మిమ్మల్ని ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది. ❑

# బసవతారకరామ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం:1గా 'బ్రీత్' టైటిల్ పోస్టర్

నందమూరి జయకృష్ణ బసవతారక రామ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం1గా తన కుమారుడు చైతన్యకృష్ణను హీరోగా పరిచయంచేస్తూ వంశీకృష్ణ ఆకెళ్ల దర్శకత్వంలో ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రం టైటిల్ పోస్టర్‌ను నందమూరి కళ్యాణ్‌రామ్ లాంచ్ చేశారు. ఈచిత్రానికి బ్రీత్ అనే టైటిల్‌ను ఖరారుచేశారు.. ఈసందర భంగా



నందమూరి కళ్యాణ్‌రామ్ మాట్లాడారు. బసవతారక రామ క్రియేషన్స్‌పై ప్రొడక్షన్ నెం1 సినిమా బ్రీత్ టైటిల్‌ను లాంచ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాతో మా పెదనాన్న నందమూరి జయకృష్ణ గారు నిర్మాతగా పరిచయంఅవుతున్నారని అన్నారు. మా అన్నగారైన నందమూరి చైతన్యకృష్ణగారు ఈసినిమాతో హీరోగా అరంగేట్రం చేస్తున్నారని తెలిపారు. టైటిల్ పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉందని అన్నారు. ఇది ఎమోషనల్ థ్రిల్లర్‌గా ఉంటుందన్నారు. ఈచిత్రం ప్రేక్షకులం దరినీ అలరిస్తుందని అన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని పేర్కొన్నారు. నిర్మాత నందమూరి జయకృష్ణ మాట్లాడుతూ, బ్రీత్ ఎమోషనల్ థ్రిల్లర్ అన్నారు. చైతన్య ప్రధాన పాత్రలో నటించారని, సినిమా అద్భుతంగా వచ్చిందన్నారు. ఈచిత్రంలో చైతన్యకృష్ణకు జోడీగా వైదిక సెంజలియా నటించారు.. మార్క్ కె.రాబిన్ సంగీతం అందిస్తున్నారు.

# సినీరంగంలో తొలితరం కృష్ణుడు రఘురామయ్య

ఈల పాటలోని మాధుర్యాన్ని తెలుగు ప్రజలకు అందించిన తొలితరం కృష్ణుడు ఈలపాట రఘురామయ్య అని తెలంగాణ ఎమ్మెల్సీ, తొలిశాసన సభస్పీకర్ సిరికొండమధుసూదనాచారి అన్నారు.ఆదివారం బేగంపేటలోని కుందంబామ్‌లో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో జరిగిన ఈలపాట రఘురామయ్య 122వ జయంతి సభలో ఆయనముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భం




గా ఈలపాట రఘురామయ్య బాటలో ఈలపాట గాయనిగా విశేషాదరణ పొందిన ఈలపాట గాయనిని సత్కరించి ఈలగాన సరస్వతి బిరుదును ప్రదానంచేశారు. ఈసందర్భంగా మధుసూదనా చారి మాట్లాడారు.. ఈలపాట ఒక వినూత్న ప్రక్రియ అన్నారు. నేటితరం గాయనీగాయకులు రఘురామయ్య స్ఫూర్తితో ఈలపాట సాధన చేయటం సంతోకరమని అనానరు. ఈలపాట విశిష్టత ఈ తరానికి తెలియకపోవచ్చని, కానీ పాతతరంలో ఈలపాటకు ఎందరో అభిమానులు ఉన్నార న్నారు. సుప్రసిద్ధ రంగస్థల నటులు పద్యగాయకులు అక్కిరాజు సుందర రామ మూర్తి మాట్లాడుతూ రఘురామయ్య ఎంత గొప్ప గాయకుడో అందరికీ తెలుసనిఅన్నారు. ఆయన వేసిన కృష్ణ పాత్ర రంగస్థలంలో విశేష ఆదరణ సొంతంచేసుకుందన్నారు. ఎండోమెంట్స్ మాజీ జాయింట్ కమిషనర్ ఎల్.వెంకట్ చారీ, ఆకృతి సుధార్,విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మదన్‌మోహన్, పలువురు రంగస్థల నటీనటులు పాల్గొన్నారు.

# కృష్ణతత్వాన్ని అద్భుతంగా చాటేలా 'అరి'

పేపర్ బాయ్ చిత్రంతోప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో రూపొందిన కొత్తచిత్రం 'అరి'. ఆర్వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి , శేషు మారంరెడ్డి నిర్మిస్తున్నారు. అనసూయ భరద్వాజ్, సాయికుమార్, సుమన్, ఆమని, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాసరెడ్డి, చమ్మక్‌చంద్ర తదితరులు నటించారు. వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఆకట్టుకునే అంశాలతో రూపొందుతున్న సినిమా 'అరి'.. ఈచిత్రానికి




సంబంధించితాజాగా ప్రముఖ గాయని మంగ్లీ పాడిన తొలిపాటను విడుదల చేశారు. కాసర్ల శ్యామ్ గీతాన్నిరాశారు. అనూప్‌రూబెన్స్ సంగీతం అందించారు. శ్రీకృష్ణుడుపై సాగే అద్భుతమైన మెలోడీగా ఆకట్టుకుంటోంది.. ఈ గీతాన్ని తెలంగాణలోని మొదటి హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్ ప్రెసిడెంట్ సత్య గౌరవ్ చంద్రదాస్ చేతులమీదుగా ఈ పాటను రిలీజ్ చేశారు. ఈసందర్భంగా నటుడు సాయికుమార్ మాట్లాడారు.. పవిత్రమైన లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువుగారి చేతులమీదుగా ఈ పాటను విడుదలచేయటం చాలా సంతోషంగాఉందన్నారు. దర్శకుడు జయ శంకర్ మంచికాన్సెప్ట్‌తోవచ్చారన్నారు.. అరిషడ్వర్గాల నేపథ్యంలో తీసిన మా నిర్మాతలకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నానని అనానరు. ఈసినిమాలో తాను కూడ మంచిపాత్ర చేశానని అన్నారు. ప్రేక్షక దేవుళ్ల ఆశీస్సులతో ఈచిత్రం ఘనవిజయంసాధించాలని కోరుకుంటు న్నానని అన్నారు. కార్యక్రమంలో గేయ రచయిత కాసర్ల శ్యామ్, నిర్మాత శేషు మారంరెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ రాజీవ్‌నాయర్, నటి,యాంకర్ అంజలి, హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్ ప్రెసిడెంట్ సత్యగౌరవ్ చంద్రదాస్, దర్శకుడు జయశంకర్ మాట్లాడారు. ఈమూవీ ఇప్పటికేచిత్రీకరణ పూర్తిచేసు కుంది. మరిన్ని వివరాలను త్వరలోవెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# దర్శకుడు తేజ 'అహింస' రిలీజ్ డేట్


వెండితెరపై వైవిధ్యమైన ప్రేమకథలను ఆవిష్కరించి ఘన విజయాలను అందుకునన క్రియేటివ్ జీనియస్ డైరెక్టర్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్నయూత్‌ఫుల్ లవ్, యాక్షన్‌ఎంటర్‌టైనర్ అహింస మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. అలాగే ఆర్పీ పట్నాయక్ సంగీతం అందిస్తున్నారు. మేకర్స్ అహింస రిలీజ్ డేట్‌ను ప్రకటిం చారు. ఏప్రిల్ 7న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో సినిమాకు సంబంధించిన డిఫరెంట్ యాస్పెక్ట్స్ కన్పిస్తున్నాయి.. ప్రమోషన్లను త్వరలో ప్రారంభిస్తారు..






# 'మరోసారి తన స్పెషాలిటీ చాటుకున్న స్టార్‌హీరో

బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్.. ఆయన సాధించిన విజయాలు తెలిసిందే. తాజాగా సెల్ఫీ అనే సినిమాతో ప్రేక్షకులముందుకు వచ్చారు. ఇదిలా ఉండగా, చాలా రియాలిటీ షోల్లో అక్షయ్ పాల్గొంటారనే సంగతితెలిసిందే. తాజాగా ఓ కార్యక్రమంలో అక్షయ్‌కుమార్ డాన్స్ చేశారు. తాను స్టార్‌అనే అటిట్యూడ్ ఆయనలో ఎక్కడా కన్పించదు.. అంతేకాదు స్టేజ్‌పై డాన్స్ చేయా లని అడిగితే కాదనకుండా చేస్తా రు.అంతేకాదు తాజాగా ఆయన తన స్పెషాలిటీని మరోసారి నిరూపించు కున్నారు. ఎంటర్‌టైనర్స్ టూర్‌లో భాగంగా అమెరికా అట్లాంటాలో బాలీవుడ్ సెలబ్రిటీలు స్టేజ్ పెర్ఫామెన్స్ ఇచ్చారు. ఇందులో అక్షయ్ కూడ ఉన్నారు. నోరా ఫతేహితో కలిసి ఎరుపురంగు లెహంగా వేసుకుని స్టేజ్‌పై డాన్స్‌చేసి అందర్నీ ఆశ్చర్య పరిచారు.. దీనికి సంబంధించిన వీడియో ఇపుడు సోషల్‌మీడియలో వైరల్ అవుతోంది..



ఒకస్టార్ హీరో సింపుల్‌గా లేడీస్ డ్రెస్ వేసుకుని స్టేజ్‌పై డాన్స్‌చేయటం ఆసక్తికరం అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# నా పాత్రలో మంచి,చెడూ రెండూ ఉన్నాయి: రానా దగ్గుబాటి

బాబాయ్‌అబ్బాయి వెంకటేష్, రానా తొలిసారి కలిసి నటించిన వెబ్‌సిరీస్ రానానాయుడు.. గ్రిప్పింగ్ కథాంశం, హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు, పవర్‌హౌస్ పెర్ఫామెన్స్‌లు ఉన్న ఈసిరీస్ ఈనెల 10 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. ఈసిరీస్‌లో వెంకటేష్,రానా తండ్రీకొడు కులుగా నటిస్తున్నారు. ఇద్దరూ పోటీపోటీగా పాత్రలు చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌సిరీస్‌పై ఆసక్తి పెంచింది.. తాజాగా ఈసిరీస్‌లో తనపాత్ర గురించి విశేషాలను రా



నా పంచుకున్నారు. నేను సాధారణంగా గుడ్‌లేదా బ్యాడ్ పాత్రలను చేస్తుంటాను.. కానీ రానా పాత్రలో ఈరెండూ కలిసి ఉంటాయి.. రానా డార్క్‌లైఫ్ గడుపుతుంటాడు..కానీ తన కుటుంబాన్ని పోషించటానికి కూడ కష్టపడతాడు.. పేరు తప్పిస్తే, ఆ పాత్రతో నాకు పెద్దగా సారూప్యత లేదని అన్నారు.. రానాకు సంక్లిష్టమైన గతం ఉంది.. తను కోపాన్ని చాలా తీవ్రంగా ప్రదర్శిస్తాడు.. ఇది నాకు సవాలుగా అన్పించింది.. ఎందుకంటే నేను సాధారణంగా ప్రశాంతంగా ఉంటాను. అదృష్టవ శాత్తూ మా బాబాయ్, నాకు ఆఫ్‌స్క్రీన్ కూడ మంచి బాండింగ్‌ఉంది.. వైరం ఉన్న పాత్రలో మెప్పించటం ఒక సవాల్‌తో కూడుకున్నప్పటికీ మేం కేవలం రానా, నాగా పాత్రలు , వాటి మధ్య ఉండే ఆవేశం, భావోద్వేగాలపై దృష్టిపెట్టాం..' అంటూ రానా పేర్కొన్నారు.

# ఉపేంద్ర, కిచ్చా సుదీప్ 'కబ్జ' ట్రైలర్

బాలీవుడ్ షెహన్‌షా అమితాబ్ బచ్చన్ ఇండియన్ రియల్‌స్టార్ ఉపేంద్ర పాన్‌ఇండియా మూవీ కబ్జ. ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. తెలుగు, కన్నడ, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ట్రైలర్‌ను అమితాబ్‌విడుదలచేసి సినిమా సక్సెస్ కావాలనియూనిట్‌కు అభినందనలు తెలిపారు. కబ్జ పాన్‌ఇండియా మూవీగా మార్చి17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఆర్ చంద్రు దర్శక,నిర్మాణంలో సిద్దేశ్వర ఎంటర్‌ప్రైజెస్, ఆనంద్ మోషన్ పిక్చర్స్, ఇన్‌వెనియో అరిజన్, బ్యానర్‌పై కబ్జ చిత్రం రూపొందింది.. దీన్ని తెలుగులో ప్రముఖ నిర్మాత ఎన్.సుధాకర్



రెడ్డి సమర్పకుడిగా హీరో నితిన్ సొంత బ్యానర్స్ రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎన్ సినిమా స్ పతాకాలపై రిలీజ్ చేస్తున్నారు.. బిగ్‌బి అమితాబ్ బచ్చన్, కబ్జ ట్రైలర్‌ను చూసి ఇంప్రెస్ అయ్యా రు. సినిమాడైరెక్టర్ చంద్రుని కలవాలనుకుంటున్నానని అన్నారు.దీంతో దర్శకుడు ఆర్. చంద్రు ముంబై వెళ్లి అమితాబ్‌ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. అయిదు భాషల్లో ట్రైలర్‌ను అమి తాబ్ రిలీజ్ చేసి మేకింగ్ గురించి అప్రీషియేట్ చేశారు.. అన్ని భాషల నుంచి కబ్జ ట్రైలర్‌కు మంచి స ్పందన వస్తోంది.. ఈచిత్రంలో ఉపేంద్ర, సుదీప్, శివరాజ్‌కుమార్ నటించారు. 1960 కాలంలో జరిగిన అండర్ వరల్డ్ కథాంశంతో ఈచిత్రాన్నిరూపొందించారు. ఇందులో ఉపేంద్ర గ్యాంగ్‌స్టర్ పాత్రలో కన్పించనున్నారు.

# టైగర్ నాగేశ్వరరావు తాజా కబుర్లు

మాస్ మహారాజా రవితేజ తొలి పాన్‌ఇండియాచిత్రం టైగర్ నాగేశ్వరరావు.. ఈ ఏడాదివిడుదల కానున్న క్రేజీ ప్రాజెక్టుల్లో ఇదొకటి.. వంశీ దర్శకత్వంలో అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై నిర్మాత అభిషేక్ అగర్వాల్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలు, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 5 ఎకరాల స్థలంలో సినిమా కోసం స్టువర్టుపురం గ్రామాన్ని రూపొందించటానికి భారీ బడ్జెట్‌ను కేటాయించారు. కాగా



శనివారం రాత్రి వైజాగ్‌లోయూనిట్ చివరి షెడ్యూల్‌ను ప్రారంభించింది. చివరిషెడ్యూల్‌లోకోర్ టీమ్‌పై కీలక సన్నివేశాలనుచిత్రీకరిస్తున్నారు. సినిమా అనౌన్స్‌మెంట్ చేసినప్పటి నుంచి క్యూరియాసిటీ పెంచింది.. ఇప్పటికే విడుదలైన టైటిల్‌తోపాటుప్రీలుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. టైగర్ నాగేశ్వరరావు స్టూవర్టుపురంలోని గజదొంగ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతోంది.. 1970 నేపథ్యంలో సాగే కథ ఇది.. ఈ పవర్‌ఫుల్ పాత్ర పోషించేందుకు రవితేజ కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. ఇదివరకు ఎన్నడూచూడని విధంగా సరికొత్త బాడీ లాంగ్వేజ్, యాసతో అలరించ నున్నా రు. ఈసినిమాలో రవితేజ సరసన నూపుర్ సనన్ గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# హిల్ ఏరియా నేపథ్యంలో సాగే కథ

సంతోష్ శోభన్, మాళవిక నాయర్, రాజేంద్రప్రసాద్ , గౌతమి, రావు రమేష్, నరేష్ వికే, బివి నందినిరెడ్డి , స్వప్న సినిమా, క్రేజీ కాంబినేషన్‌లో అన్ని మంచి శకునములే.. అనే మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కోసం వీరంతా కలిసి పనిచేశారు. ఇప్పటికే విభిన్నమైన పాత్రలుచేసి తన ప్రతిభ చాటిన సంతోష్ శోభన్, నందిని రెడ్డి గతచిత్రం ఓ బేబీ బ్లాక్ బస్టర్ కాగా, స్వప్న సినిమాస్ ఎవడే సుబ్రహ్మణ్యం, మహానటి, సీతారామం వంటి క్లాసికల్ హిట్‌లను అందిం చింది. టీజర్‌ను విడుదల చేసిన యూనిట్ ప్రమో షన్స్‌ను ప్రారంభించింది.. సీతా రామం స్టార్ దుల్కర్ సల్మాన్ టీజర్‌ను విడుదల చేశారు. రెండు విభిన్నమైన, ప్లజంట్ కుటుం బాలను, వారిమధ్య అందమైన బృందాన్ని టీజర్ పరిచయం చేస్తుంది.. ఈనెల 78 సెకన్ల వీడియోలో భావోద్వేగాలతో కూడిన రోలర్ కోస్టర్ రైడ్‌లా ఉంది. హిల్ ఏరియా నేపథ్యంలో సాగే కథ ఇది.. విజువల్స్ బ్యూటిఫుల్‌గా ఉన్నాయి. సంతోష్ శోభన్, మాళవిక నాయర్ మెయిన్‌లీడ్ చాలా బాగుం ది.. రాజేంద్రప్రసాద్, రావు రమేష్, నరేష్, గౌతమి, షావుకారుజానకి ప్రజన్స్ కంప్లీట్ నెస్‌ను తీసుకొచ్చింది..ప్యూర్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌లుచేయటంలో పేరొందిన



నందిని రెడ్డి అందమైన భావోద్వే గాలతో కూడిన మరో బ్రీజీ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌తో ముందుకు వచ్చారు. సన్నీ కూర పాటి కెమెరా తీరు ఆకట్టు కుంది.. మిక్కీ జేమేయర్ సంగీతం అందించారు.. మిత్రవిందా మూవీస్ తో కలిసి ప్రియాంక దత్ చిత్రాన్ని నిర్మించారు. దావూద్ స్క్రీన్‌ప్లే అందించారు. సమ్మర్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్స్‌లో ఒకటిగా మే 18న సినిమా విడుదల చేస్తామని టీజర్ ద్వారా మేకర్స్ ప్రకటించారు.

# 'ఇఎంఐ ఈ అమ్మాయి' ట్రైలర్

ప్రపంచంలో అన్ని వస్తువులు ఇఎంఐలో దొరుకుతున్నాయి.. అలాగే అమ్మాయి కూడ ఇఎంఐలో దొరికితే ఎలా ఉంటుందనేదే ఇఎంఐ ఈ అమ్మాయి..అని మేకర్స్ తెలిపారు. దొంతు బుచ్చయ్య బమ్మిడి సంగీత సమర్పణలో శ్రీ అవదూత వెంకయ్యస్వామి ప్రొడక్షన్స్ పతాకంపై నోయల్‌సేన్, బిగ్‌బాస్ ఫేమ్ భానుశ్రీ, చమ్మక్‌చంద్ర, సత్తిపండు,ధనరాజ్ తిదతరులు నటిస్తున్నారు. దొంతు రమేష్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ డి.రమేష్ గౌడ్ ఈచిత్రాన్ని నిర్మించారు. అన్ని కార్యక్ర మాలు పూర్తిచేసుకుని ఈనెల 10న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది. దర్శకుడు నవీన్ మేడారం, అజయ్ స్వామాట్, గోపీ గణేష్, నిర్మాత బుర్రా ప్రశాంత్ గౌడ , హీరో నిమ్మల శ్రీరామ్, నటి సంగీత, నటి సంధ్య జనక్, జర్నలిస్టు



ప్రభు, నిర్మాత కీర్తి లత గౌడ్, నటుడు దిల్ రమేష్, సునాని సుధాకర్, గంగాధర్, నవీన్, క్రిష్, దర్శకుడు తండ్రి దొంతు బుచ్చియ్య, ఈస్ట్‌వెస్ ఎంటర్‌టైన్‌మెంట్ రాజీవ్, మోడల్ ఉదయశ్రీ, బింబిసారచైల్డ్ ఆర్టిస్టు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. చిత్రసమర్పకుడు దొంతు బుచ్చయ్య మాట్లాడుతూ, వివిధ దశల్లో అమ్మాయిలు ఎదుర్కొనే రకరకాల సమస్యలను కథాంశంగా తీసుకుని రూపొందించిన చిత్రమ న్నారు. సినిమా చేయటానికిన చాలా ఇబ్బంది పడ్డామని అన్నారు. అందరూ సపోర్ట్ చేయటంతో చాలా బాగా వచ్చిందన్నారు. ఈనెల10న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. దర్శకుడు దొంతు రమేష్ మాట్లాడుతూ, సినిమా చాలాబాగా వచ్చింద న్నారు. రాజీవ్, బుర్రా ప్రశాంత్‌గౌడ్ గార్లుచాలా సపోర్ట్‌చేశారన్నారు. అందరినీ ధన్యవాదాలు అని అన్నారు. కార్యక్రమంలో హీరో నోయల్, హీరోయిన్ భాను తదితరులుమాట్లాడారు.

# నాయకపోడ్ ఆదివాసీలకు భూమిహక్కు పత్రాలు ఇవ్వాలి

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌కి సిపిఎం విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** దండేపల్లి మండలం కోయపోచగూడెంలో అటవీ భూమిని సాగుచేసుకుంటున్న నాయకపోడ్ ఆదివాసీ కుటుంబాలకు భూమిహక్కు పత్రాలను ఇవ్వాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పి ఆశయ్యతోపాటు సాగుదారులు ఆదివారం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతిపత్రం సమర్పించారు. దండేపల్లి మండలం కోయపోచగూడెంలో 52 నాయకపోడ్ ఆదివాసీ కుటుంబాలు మాకులపేట శివారు సర్వే నంబర్ 25, 26లలోని 150 ఎకరాల విస్తీర్ణం గల భూమిని 2002 నుంచి సాగుచేసుకంటున్నారని.. అట్టి భూమిని సాగు చేయకూడదని అటవీ శాఖ అధికారులు పోలీసులతో కలిసి గ్రామంపై దాడి చేసి చిత్రహింసలకు గురిచేశారని వారు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అక్రమ కేసులు పెట్టారని.. మహిళలని కూడా చూడకుండా 12 మందిని ఆదిలాబాద్ జైలులో ఉంచారని ఆందోళన వ్యక్తం చేశారు. వారు జైలు నుంచి విడుదలైన తరువాత తిరిగి అదే భూమిని వారు సాగుచేస్తున్నారని సీపీఎం నాయకులు మంత్రికి వివరించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పోడుభూముల సర్వే చేసి హక్కు పత్రాలు పంపిణీ చేస్తామని సర్వేపనులు ప్రారంభించిందని.. అయితే ఆ సర్వేలో ఈ గ్రామాన్ని చేర్చలేదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ.. అక్కడే నివసిస్తున్న గిరిజనులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని నాయకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కాబట్టి మంత్రిగా జోక్యం చేసుకొని ఆ భూమిని సర్వే జాబితాలో చేర్చి వాస్తవ సాగుదారులకు పట్టాలు ఇప్పించేందుకు మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు తగు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా సీపీఎం నాయకులు, సాగుదారులు మంత్రిని కోరారు.

# పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న 100 మంది డిఎస్‌పిలు

వారికి ప్రమోషన్లు కల్పించండి

సిఎం కెసిఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేఖ

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 1996 సబ్‌ఇన్‌స్పెక్టర్ బ్యాచ్ వాళ్లు కొన్ని సంవత్సరాలుగా డిఎస్‌పి పదోన్నతల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి పదోన్నతలు కల్పించాలని సిఎం కెసిఆర్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కోరారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు లేఖ రాసారు. గత 26సంవత్సరాలుగా వీళ్లు ఎదురుచూస్తున్నారన్నారు. 26 సంవత్సరాలలో వీరికి కేవలం ఇన్‌స్పెక్టర్‌గా ఒక్కటే ప్రమోషన్ వచిందన్నారు. ఇన్‌స్పెక్టరన అయిన తరువాత వీరిలో కొందరికి మాత్రమే డిఎస్‌పిలుగా పదోన్నతులగా వచ్చాయన్నారు. ఇంకా 100మందికిపైగా డిఎస్‌పి పదోన్నతులుగా ఎదురుచూసున్నారన్నారు. మూడు సంవత్సరాలుగా డిఎస్‌పి ప్రమోషన్ కోసం వేచిచూస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ వీరికి పదోన్నతలు ఇవ్వాలని కోరుతున్నానన్నారు. ఈ అంశాన్ని ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సైతం ప్రస్తావించినట్లు తెలిపారు. ఈ అంశంపై సభలో మంత్రి మహమూద్ అలీ స్పందించి ఈ అంశాన్ని పరిశీలిస్తామని సిఎం దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారన్నారు. అందుకే నేను మీకు గుర్తు చేసేందుకు లేఖ రాస్తున్నానన్నారు. వీరి అభ్యర్థతను పరిశీలించి డిఎస్‌పిలుగా పదోన్నతులు ఇవ్వాలనికోరుతున్నానన్నారు.

# గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశానికి నోటిఫికేషన్

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** తెలంగాణలోని గురుకుల జూనియర్ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాలకు తెలంగాణ స్టేట్ రెసిడెన్షిల్ జూనియర్ కాలేజ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టిఎస్‌ఆర్జేసీ) సెట్-2023 నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 2,996 సీట్లు ఉండగా, ఇందులో ఎంపీసీలో 1,496 సీట్లు, బైపీజీలో 1,440 సీట్లు, ఎంఈసీలో 60 సీట్లు ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరగనున్న 10వ తరగతి పరీక్షల్లో మొదటి ప్రయత్నంలో ఉత్తీర్ణులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులకు చివరి తేదీ ఈ నెల 31వ తేదీ కాగా, ప్రవేశ పరీక్షను మే 6వ తేదీన నిర్వహించనుంది. ఈ ప్రవేశ పరీక్షను రాష్ట్రంలోని ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్, హైదరాబాద్, సంగారెడ్డి, సిద్ధిపేట్, మెదక్ జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు గురుకుల విద్యాలయాల సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

# రాష్ట్రంలో విద్యావిధానాన్ని జాతీయం చేయాలి

ప్రాథమికవిద్య నుంచి ఉన్నతవిద్య వరకు ఉచితంగా అందించాలి

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 5, ప్రభాతవార్త:** విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు ఫీజులను దండుకుంటున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విద్యా సంస్థలు ర్యాంకుల కోసం విద్యార్థులను మానసికంగా హింసించడం వల్లనే ప్రతి ఏడాది వందలాది మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అయిన సిఎం కెసిఆర్ గుండె కరగడం లేదని, చనిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులను పరామర్శించిన దాఖాలాలు లేవని ఆరోపించారు. ఆదివారం తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన బిసి విద్యార్థి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు కార్పోరేట్, ప్రైవేటు విద్యా సంస్థలతో కుమ్మక్కై భాగస్వామ్యులైనారని అందువల్లనే ఆ సంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. గత మూడేళ్ల నుంచి ప్రభుత్వం విద్యార్థుల ఫీజుల రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాట మాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థుల చదువులు మానేసి వేరే పనులు చేసుకుంటున్నారని, విద్యార్థులను చదువులకు దూరం చేసేందుకు బర్రెలు, గొర్రెలు, చేప పిల్లలు పంపిణి చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. విద్యను జాతీయం చేయాలని ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. వారంపదిరోజుల్లోగా ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే సహించేది లేదని సిఎం కుర్చి కోసం ఉద్యమిస్తామని జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. అనంతరం ఆయన తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గిడుగు మహేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సాయితేజను నియమించారు. వారం రోజుల్లో పూర్తి కార్యవర్గాన్ని ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, నాయకులు విక్రమ్‌గౌడ్, గుడూరు భాస్కర్, బడెసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం

బస్తీ దవాఖానాలు పేదల దోస్తీ దవాఖానాలు

ఆర్థిక, ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావు



బస్తీ దవాఖానను ప్రారంభిస్తున్న ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక, మార్చి 5, ప్రభాతవార్త:** మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి కోరిక మేరకు దుబ్బాక 100 పడకల ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట ఆర్థిక, ఆరోగ్య,వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం దుబ్బాక పట్టణంలో 16 వార్డులో వార్డు కౌన్సిలర్ దేవుని లలిత వార్డులో వంద పడకల ఆసుపత్రలో డయాలసిస్ సెంటర్‌తో పాటుగా రింగ్ రోడ్డు నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు. అలాగే రామ సముద్రం కట్టపై వీధి లైట్లు, బెస్తా సంఘం అభివృద్ధికి నిధులతో పాటుగా డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద బస్తీ దవాఖానను ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, ఫారుక్ హుస్సేన్, జెడ్పీ చైర్మన్ రోజాశర్మలతో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించే క్రమంలో ఆసుపత్రికి డయాలసీస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి కోరగా 100 పడకల ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ కు తగినా ఏర్పట్లు చేపిస్తాన్నాని మాట ఇచ్చాను, అదె మాట ప్రకారం ఈ రోజు డయాలసిస్ సెంటర్ ను ప్రారంభిచుకున్నామని తెలిపారు. కిడ్నీ సంబందిత వ్యాధులు ఉన్న రోగులు గతంలో కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వైద్యం కోసం వెల్లె వారిని నేటి నుండి కిడ్నీ సంబంధిత రోగుల సమస్యలు తీరుతాయన్నారు. డయాలసిస్ సెంటర్ డయాలసిస్ రోగులకు వరంగా మారిందన్నారు. డయాలసిస్ రోగులకు ఆసర పెన్షన్, ఉచిత బస్‌పాస్ అందిస్తున్న ఘనత కేవలం కేసిఆర్ సర్కార్‌దే నన్నారు. త్వరలో వంద పడకల ఆసుపత్రిలో రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. వంద పడకల ఆసుపత్రిలో రోగులకు మేరుగైన వైద్యం అందిస్తున్నట్లు మంత్రి కితాబు ఇచ్చారు. అన్ని వసతులుతో కూడిన వెజ్, నాన్ వెజ్ ఇంటిగ్రెటేడ్ మార్కెట్ పనులను వారంలో ప్రారంభిస్తామని వెల్లడించారు. తెలంగాణ సర్కార్ పేద ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా బస్తీదవాఖానాలను ఏర్పాటు చేసి 57 రకాల పరీక్షలు, 154 రకాల మందులని ఉచితంగా అందిస్తున్నది ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కాశీనంధం, మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ చింతల జ్యోతికృష్ణ, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్, ఏఈ పృద్వీరాజ్, ఎంపిడిఓ భాస్కర శర్మ, బిజెపి నాయకులు, బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# దివంగత సాయన్న సేవలు మరువలేనివి

● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మార్చి 5, ప్రభాతవార్త:** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే దివంగత మాజీ ఎమ్మెల్యే జి. సాయన్న ఆశయ సాధనకు కృషి చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం కంటోన్మెంట్‌లోని సిల్వర్ కాంపౌండ్‌లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే జి. సాయన్న విగ్రహాన్ని మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డిలు ఆవిష్కరించారు. సాయన్న 72వ జయంతి సందర్భంగా కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ఘనంగా సాయన్న జయంతి వేడుకలు జరుపుకోవాల్సిన సమయంలో ఆయన భౌతికంగా మనమధ్య లేకపోవడం చాలా భాదాకరమన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా 5 పర్యాయాలు పని చసిన సాయన్న నిరంతరం ప్రజల మధ్యనే ఉంటు సమస్యల పరిష్కారంతో పాటు నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యాక్రమంలో బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్, సాయన్న కుమార్తె నివేదిత, టీఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో పాల్గొన్న మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి తదితరులు

# మద్యం విక్రయాల్లో 20.11 శాతం వృద్ధి

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకూ మద్యం విక్రయాల్లో 20.11 శాతం వృద్ధి రేటు నమోదైంది. రాష్ట్రంలో గత ఏడాది ఏప్రిల్ నుండి ఈ ఏడాది ఫిబ్రవరి నెల వరకూ రికార్డు స్థాయిలో 28, 894 కోట్ల రూపాయల మేర మద్యం విక్రయాలు జరిగి నట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఇందులో లిక్కర్ వాటా 80 శాతం కాగా, బీర్ వాటా 20 శాతం గా ఉంది. గత ఏడాది ఇదే సమయానికి బీర్ల విక్ర యాలతో పోలిస్తే ఇప్పుడు 20 శాతం పెరుగుదల నమో దైంది. ఇప్పటివరకూ 3.50 కోట్ల లిక్కర్, 4.52 కోట్ల బాక్సుల బీర్లు అమ్ముడయ్యాయి. గత ఏడాది కాలంలో తెలంగాణలో 2,467.36 బల్క్ లీటర్ల బీర్‌ను సేవిం చడంతో తలసరి బీరు వినియోగం 6.99 శాతంగా రికార్డయింది.

# నిలిచిన పప్పు శనగ కొనుగోళ్లు

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పప్పు శనగ కొనుగోళ్లు నిలిచిపోయాయి. ప్రధానంగా మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వారం రోజులుగా జరుగుతున్న పప్పు శనగ కొనుగోళ్లు నిలిపివేశారు. మార్కెట్‌లో అలంపూర్, కలుగొట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఈ మేరకు అలంపూర్‌కు 5,900 క్వింటాళ్లు, కలుగొట్ల సహకార సంఘానికి 2,600 క్వింటాళ్లకు అనుమతులు రాగా శనివారం మధ్యాహ్నమే ఈ కోటా పూర్తయినట్లు అధికారులు ప్రకటించారు. కోటా పూర్తి కావడంతో అప్పటి నుండి పప్పు శనగ కొనుగోళ్లను నిలిపివేసినట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు.

## మరో రూ.1,000 కోట్ల అప్పునకు ఇండెంట్

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ మరో 1,000 కోట్ల రూపాయల మేర రుణం చేసేందుకు ఇండెంట్ పెట్టింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ రిజర్వ్ బ్యాంక్‌కు తెలిపింది. ఈ నెల 6వ తేదీన రిజర్వ్ బ్యాంక్ నిర్వహించే బహిరంగ వేలంలో సెక్యూరిటీ బాండ్లను తనఖా ద్వారా ఈ మొత్తాన్ని సమీకరించుకోనుంది. ఇందులో 500 కోట్ల రూపాయలు 11 ఏళ్ల కాలానికి, మరో 500 కోట్ల రూపాయలు 23 ఏళ్ల కాల పరిమితితోను రుణాన్ని సమకూర్చుకోనుంది.

# కృత్రిమ కండల కోసం హార్మోన్ ఇంజక్షన్లు

● హైదరాబాద్ జిల్లాలో అడ్డగోలు వ్యవహారాలు




కృత్రిమ కండల కోసం హార్మోన్ ఇంజక్షన్లు, ట్యాబ్లెట్లను విక్రయిస్తూ టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నేరగాళ్లు

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** నగరంలోని జింలు అక్రమాలకు కేరాఫ్‌గా మారాయి. జింలలో వ్యాయామం చేసేందుకు, దేహదారుడ్యం పెంచుకునేందుకు వచ్చే యువతకు కృత్రిమంగా కండలు పెరిగేందుకోసం నిర్వాహకులు హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను వాడుతున్న వైనాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు నేరగాళ్లు పట్టుబడగా వారి వద్ద నుంచి 180 హార్మోన్ ఇంజక్షన్లతో పాటు 1100 ట్యాబ్లెట్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి శుక్రవారం మీడియాకు వెల్లడించారు. వైజాగ్‌కు చెందిన దాల్‌సెట్టి ఓంప్రకాష్ (40) కొంతకాలంగా నగరంలోని సనత్‌నగర్‌లో వుం టూ ఫ్రీలాన్స్ జిం ట్రైనర్‌గా కొనసాగుతున్నాడు. కూకట్‌పల్లిలో జిం ట్రైనర్‌గా వుంటున్న ఇతను తన వృత్తిలో ఆశించిన మేరకు ఆదాయం రాకపోవడంతో పక్కదారి ప ట్టాడు. తన వద్ద జింలో శిక్షణకు వచ్చే వారికి కృత్రిమంగా కండలు పెంచుకునేందుకు హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను వాడాలని సూచించేవాడు. ఓంప్రకాష్ మాటలను కొంతమంది విశ్వసించి, వీటిని తమకు ఇవ్వాలని కోరేవారు. దీంతో హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను సమకూర్చుకునేందుకు ఓం ప్రకాష్ వైజాగ్‌కు చెందిన తన చిన్ననాటి స్నేహితుడు అవినాష్‌తో మాట్లాడాడు. అవినాష్ ఫార్మా రంగంలో వుండడం, అతను కూడా ఈ తరహా గోల్‌మాల్ వ్యాపారాలు చేస్తుండడంతో ఇద్దరి మధ్య డీల్ కుదిరింది. దీని తరువాత అవినాష్ హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను ఓం ప్రకాష్‌కు తక్కువ ధరకు ఇస్తుండగా దీనిని అతను ఎక్కువ ధరకు తన వద్దకు వచ్చే యువకులకు అమ్మేవాడు. ఇదే సమయంలో అంబర్‌పేట్‌కు చెందిన సరోడె నరేష్ (38)తోనూ ఓం ప్రకాష్ పరిచయం పెంచుకున్నాడు. ఇతని వద్ద నుంచి హార్మోన్‌లకు సంబంధించిన ట్యాబెట్లను కొనేవాడు. దీంతో పాటు చాంద్రాయణగుట్టకు చెందిన మరో జిం ట్రైనర్ సయ్యద్ ఫారుక్ (27)తోనూ ఓం ప్రకాష్ పరి చయం పెంచుకుని అతని వద్దకు వచ్చే యువకులకు హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను అమ్మసాగాడు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండ ల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలోని పోలీసు బృందం, సంజీవరెడ్డి నగర్ పోలీసులతో కలిసి గురువారం రాత్రి ఎస్‌ఆర్ నగర్ పరిధిలో దాడిచేయగా ఓం ప్రకాష్, నరేష్, సయ్యద్ ఫారుఖీలు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి హార్మోన్లకు సంబంధించి డురడెక్స్ 250 ఎంజి ఇంజక్షన్లు 120, సిజెట్ 250, ఎంజి ఇంజక్షన్లు 60, స్టాంబియర్ 10 ఎంజి ట్యాబెట్లు 500, ఎయిర్ క్లీన్ 40 ఎంజి మాత్రలు 500, డెబోలన్ 10 ఎంజి మాత్రలు 100 పట్టుబడ్డాయి. పట్టుబడ్డ నిందితులను త దుపరి విచారణ నిమిత్తం ఎస్‌ఆర్ నగర్ పోలీసులకు అప్పగించారు.

# ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు

నేటి సాయంత్రంలోపు పరీక్షా కేంద్రాల వివరాలు ఇవ్వాలి

డిఇఒలకు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఆదేశం

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న ఎస్ఎస్‌సీ పరీక్షా కేంద్రాల దగ్గర సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు జిల్లా విద్యాశాఖాధికారుల(డీఈవో)ను ఆదేశించారు. జిల్లాల్లో ఎన్ని పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారో తెలుపుతూ నేటి(సోమవారం) సాయంత్రం వరకు వివరాలను డైరక్టర్ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోని చీఫ్ సూపరింటెండెంట్ రూమ్‌లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలుగా గుర్తించిన వాటిలో సీఎస్ రూమ్‌లలో రెంటల్ పద్ధతిలో గానీ, పర్మినెంట్‌గా గానీ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్ని పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశారు.. వాటిలో ఇప్పటికే సీసీటీవీ కెమెరాలు ఉన్న పరీక్షా కేంద్రాలు ఎన్ని.. సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సిన కేంద్రాలు ఎన్ని అనే పూర్తి వివరాలను డైరక్టర్ కార్యాలయానికి సోమవారం సాయంత్రంలోగా పంపించాలన్నారు. డీఈవోలు పంపించే వివరాల ఆధారంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. అయితే ప్రైవేటు విద్యాసంస్థల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తే.. ఆయా పరీక్షా కేంద్రంలోని సీఎస్ రూమ్‌లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటును ప్రైవేటు విద్యా సంస్థలే ఏర్పాటు చేసేలా చూడాలని డీఈవోలను డైరక్టర్ ఆదేశించారు. ఈ ఏడాది ఏప్రిల్ 3 నుంచి 13 వరకు ఎస్ఎస్‌సీ పరీక్షలు జరగనున్నాయి. గత ఏడాది రాష్ట్రంలో 2861 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 2022-23లో జరిగిన పరీక్షలకు 5,09,275 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.

# శిక్ష తక్కువవుతుందని లొంగిపోయిన హరిహరకృష్ణ

నిందితుడిని మానసిక వైద్యునితో పరీక్షించే అవకాశం

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), మార్చి 5, ప్రభాతవార్త:** బిటెక్ విద్యార్థి నవీన్ హత్య కేసు నిందితుడు హరిహరకృష్ణ పక్కా ప్రణాళికతో హత్యచేసి సాక్ష్యాధారాలను మార్చే ప్రయత్నాలు చేసి చివరకు పోలీసులకు లొంగిపోయినట్లు కస్టడీలో వెల్లడించినట్లు సమాచారం. హత్య చేసిన అనంతరం పోలీసులకు స్వయంగా లొంగిపోతే శిక్ష తగ్గుతుందని, హత్య ప్రణాళిక కూడా పలు వీడియోలలో చూసి పథకం పన్ని హత్య చేసినట్లు తెలుస్తుంది. హరిహరకృష్ణ ఇచ్చే సమాధానాలతో పోలీసులే విస్తుపోయారు. ఇంత క్రూరంగా తన స్నేహితుడిని హత్య చేసినప్ప టికీ హరిహరకృష్ణలో ఎలాంటి పశ్చాతాపం లేకపోవడంతోపాటు మామూలుగా ఉండడంతో పోలీసులు మానసిక స్థితిని సైకాలజిస్ట్‌కు చూపించే ఆలోచనలో కూడా ఉన్నట్లు తెలుస్తుంది. హరిహరకృష్ణ హత్య జరిగిన అనంతరం ఖమ్మం, వరంగల్ తదితర ప్రాంతాలకు వెళ్లిరావ డంతో పోలీసులు ఆయా ప్రాంతాలకు హరిహరకృష్ణను తీసుకెళ్లి విచారించనున్నట్లు తెలుస్తుంది.

# అమ్మ అందరికీ స్ఫూర్తిదాయకం

'విజయలక్ష్మి శతకం' ఆవిష్కరణలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**గజ్వేల్, మార్చి 5, ప్రభాతవార్త:** కొవ్వొత్తి తాను కరుగుతూ లోకానికి వెలుగునిస్తుంది.. అమ్మ కూడా అంతే అని... కుటుంబానికి నిలువెత్తు ప్రేమ, ఆప్యాయత చూపుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్‌లో రాగ ఆర్ట్స్ అకాడమీలో హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్‌నారాయణ రచించిన రాయారావు విశ్వేశ్వర్‌రావు మాతృమూర్తి అయిన 'విజయలక్ష్మి శతకం' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్



యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు మాట్లాడుతూ అమ్మ గురించి మా ట్లాడేంత సాహిత్యం నా దగ్గర లేకపోవచ్చు కానీ అమ్మ అందరికీ ఆదర్శప్రాయురాలని పేర్కొ న్నారు. హాస్యబ్రహ్మ శంకర్‌నారాయణ విజయలక్ష్మి అమ్మ గురించి రాసిన పుస్తకంలో అందరికి అర్థమయ్యే రీతిలో.. 3వ తరగతి చదువుకున్న పిల్లలకు సైతం అర్థమయ్యే భాషలో రాయడం అభినందనీయమన్నారు. 7వ తరగతి వరకు చదువుకున్న విజయలక్ష్మి ఎన్నో కవితలు, సాహిత్యాలను రచించడం అభినందనీయమన్నారు.

విశ్వేశ్వరరావు అమ్మ గురించి పుస్తకాన్ని రాయించడం ఆయన గొప్పతనానికే నిదర్శనమన్నారు. రాబోయే రోజుల్లో విజయలక్ష్మి అమ్మ శతకం అందరికి స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు. హాస్యబ్రహ్మ డాక్టర్ శంకం్‌నారాయణ మాట్లాడుతూ గజ్వేల్ గడ్డ రుణం తీర్చుకోవడం కోసమే మాతృమూర్తి విజయలక్ష్మి శతకం రాసినట్లు తెలిపారు. అమ్మతనం కమ్మగా ఉంటుందని, ఇవే కాకుండా 21 శతకాలు రాశానని అందులో ఒక శతకం విజయలక్ష్మి అమ్మ గురించి రాయడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి విజయలక్ష్మి శతకం పుస్తకాలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షుడు రాయారావు విశ్వేశ్వర్‌రావు, ఆత్మీయ అతిథులు దేవునూరి రాజేశ్వర్‌రావు, దోర్బల బాలశేఖరశర్మ, ముత్యంపేట గౌరిశంకరశర్మ, లోక్‌సత్తా ఉభయ రాష్ట్రాల కన్వీనర్ బండారు రాంమోహన్‌రావు, రాజశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలి

● అక్టోబర్ 1న ఢిల్లీలో భారీ బహిరంగ సభ: స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్స్ స్కీం సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ అన్నారు. నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ జాతీయ కార్యవర్గ సమావేశం ఆదివారం ఉదయం ఢిల్లీలోని ఎన్‌డి తివారీ భవన్‌లోని యూత్ సెంటర్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ అక్టోబర్ 1న ఉద్యోగులతో ఢిల్లీలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఎన్నికలు జరుగనున్న హర్యానా, మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో సిపిఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంతోపాటు ఓట్‌ఫర్‌ఓ పి ఎస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. నాడు కా ంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం కూడా పిఎఫ్‌ఆర్‌డి ఏ చట్టాన్ని అమలు చేస్తూ ఉద్యోగుల సొమ్మును కార్పొరేట్ల పాలు చేస్తోందని ఆరోపించారు. ఇటీవల హర్యానాలో ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులపై లాఠీ చార్జీ చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈచర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్‌ఎం.ఓపిఎస్ దేశంలోని ప్రతి జిల్లాలో ఏప్రిల్ 16న పెన్షన్ రాజ్యాంగ మార్చ్‌ను నిర్వహించాలన్నారు. జూన్ 1 నుంచి పాత పెన్షన్ స్కీం జాతీయ ఉద్యమం క్విట్ ఇండియా రథయాత్రను దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నిర్వ హిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 1 నుండి ఆగస్టు 9 వరకు జాతీయ కార్యవర్గం పాత పెన్షన్ పునరుద్దరణ కోసం ఘంటి బజావో, పెన్షన్ దిలావో, ఎంపి, ఎంఎల్‌ఏ కార్యక్రమాలను అదే విధంగా అక్టోబర్ 1న వ తేదీన ఢిల్లీ రాంలీల మైదానంలో పెన్షన్ శంఖ్ నాద్ భారీ బహిరంగ సభను నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశానికి 22 రాష్ట్రాల అధ్యక్ష, కార్యదర్శులతోపాటు రైల్వే ఆర్డినెన్స్, పోస్టల్, సీపీడబ్ల్యూడీ తదితర శాఖల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రతినిధులు హాజరయ్యారు. తెలంగాణ సిపిఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్‌గౌడ్‌లతోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు విజయ్‌కుమార్ బందు, సుబ్జిత్‌సింగ్, దారివాల్, వితేష్ కండెల్కర్, పరమానంద దహేరియా, అమ్రిక్ సింగ్ పెమజోన్గజె తదితరులు పాల్గొన్నారు.




ఢిల్లీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్స్ స్కీం ప్రధాన కార్యదర్శి స్థితప్రజ్ఞ



# సానియా స్టార్ ఛాంపియన్: కెటిఆర్

## జర్నీ మొదలు పెట్టిన చోటే ముగించిన సానియా

## ఫేర్‌వెల్ మ్యాచ్‌లో టెన్నిస్ క్వీన్ కంటతడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** టెన్నిస్ క్రీడలో ఎందరో రాణించేందుకు ప్రేరణగా స్టార్ ఛాంపియన్ సానియా మీర్జా నిలిచారని రాష్ట్ర మున్సిపల్,ఐటీ,పరిశ్రమల శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. జనవరిలో టెన్నిస్ కేరియర్‌కు వీడ్కోలు పలికిన భారతీయ టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా కోరిక మేరకు హైదరాబాద్‌లో ఎల్‌బి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫేర్‌వెల్ మ్యాచ్ ఆదివారం సాయంత్రం ముగిసింది. కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా కెటిఆర్‌తో పాటు క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజర య్యారు. ఈ సందర్భంగా సానియా మీర్జాకు జ్ఞాపికను అందజేసి మంత్రి కెటిఆర్ మాట్లాడారు. అంతకు ముందు... తాను ఓనమాలు నేర్చుకొన్న ఎల్‌బీ స్టేడియంలో స్థానిక అభిమానుల కేరింతలు,చప్పట్ల మధ్య వీడ్కోలు మ్యాచ్‌లో హుషారుగా ఆడారు. మ్యాచ్ పూర్తయిన తర్వాత సానియా మీర్జా ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. 20 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో జరిగిన సంఘ టనలను గుర్తు చేసుకుంటూ కంటతడి పెట్టారు. కాగా, ఈ మ్యాచ్‌లో గతంలో తాను జోడీ కట్టిన గ్రాండ్స్లామ్ చాంపియన్లు రోహన్ బోపన్న,ఇ వాన్ డోడిగ్,మాటెక్ శాండ్స్,కారా బ్లాక్,మరియన్ బర్తోలీలతో సానియా పోటీ పడింది. తన ట్రేడ్ మార్క్ షాట్లతో అభిమానులను అలరించారు. సానియా చివరి మ్యాచ్ కావడంతో అభిమానులు పెద్ద సంఖ్యలో ఎల్బీ స్టేడియానికి తరలి వచ్చారు. చప్పుట్లు,కేరింతలతో సానియాను ఉత్సాహపరిచారు.

**ఇక భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దేందుకే నా సమయం..**

మ్యాచ్ అనంతరం సానియా మిర్జా మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. బ్యాడ్మింటన్ తరహాలో టెన్నిస్ లోనూ సమర్థమైన వ్యవస్థ నిర్మితం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఇక భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దం కోసం తన సమయాన్ని వెచ్చిస్తానని ఆమె చెప్పారు. వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు రావడానికి పాలనలో భాగస్వామిని కావాలనుకొంటున్నా, సినిమా రంగం వైపు అడుగులు వేయాలని అనుకోలేదని, బాలీవుడ్ అవకాశం వచ్చినా తిరస్కరించానని మిర్జా వెల్లడించారు. తన కుమారుడు ఇజాన్‌కు బ్యాడ్మింటన్ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. వింబుల్డన్ జూనియర్ ఛాంపియన్‌షిప్ నెగ్గి తొలిసారి ఇక్కడకు వచ్చినప్పు లభించిన అపూర్వ స్వాగతం తన జీవితంలో మరువలేని ఘట్టమని వివరించారు. సొంత గడ్డపై నన్ను ఎంతగానో అభిమానించే ఫాన్స్ మధ్య తుది మ్యాచ్‌తో కేరీర్‌కు వీడ్కోలు పలకాలని ఎంతగానో కోరకున్నా,గొప్ప ప్రయాణాన్ని పూర్తి చేసుకుని మొదలు పెట్టిన చోటికి వచ్చానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాట్స్ చైర్మన్ డాక్టర్ అంజనేయగౌడ్, క్రీడా శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్, టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ మహమ్మద్ అజరుద్దీన్, సిక్సర్ల కింగ్ యువరాజ్‌సింగ్, సీతారామం హీరో దుల్కర్ సల్మాన్‌తో పాటు పలువురు ప్రముఖులు ఈ మ్యాచ్ ప్రత్యక్షంగా వీక్షించారు.సానియా మీర్జా తల్లిదండ్రులు, చాముండేశ్వరినాథ్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగిన రెడ్ కార్పెట్ ఈవెంట్‌కు కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు, హీరోలు మహేశ్‌బాబు, అల్లు అర్జున్, ఎఆర్ రహమాన్, సురేష్ రైనా, జహీర్‌ఖాన్, ఇర్ఫాన్ పఠాన్‌తో పాటు మరికొందరు ప్రముఖులు హాజరయ్యారు.

# గుజరాత్ జెయింట్స్‌కు దడ పుట్టించిన లెఫ్ట్‌హ్యాండ్ బౌలర్ సైకా ఇషాక్!



**ముంబయి, మార్చి 5:** మహిళల ప్రీమియర్ లీగ్ తొలి మ్యాచ్‌లో ఓ అమ్మాయి అందరి దృష్టినీ ఆకట్టుకుంది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ జట్టుపై హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని ముంబయి ఇండియన్స్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 207 పరుగులు చేయగా, గుజరాత్ జెయింట్స్ 64 పరుగులకే కుప్పకూలింది. దాంతో, 143 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఘన విజయం అందుకుంది. గుజరాత్ జెయింట్స్‌ను తక్కువ పరుగులకే ఔట్ చేయడం వెనుక ముంబయి ఇండియన్స్ జట్టులోని బౌలర్ల కృషి కీలకమైంది. అందులోనూ ఓ అమ్మాయి బౌలింగ్ తీరు గుజరాత్ జెయింట్స్‌ను గడగడలాడించింది. ఆ అమ్మాయి పేరు సైకా ఇషాక్..3.1 ఓవర్లలో 11 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీసింది. దాంతో, ఎవరా సైకా ఇషాక్ అంటూ నెటిజన్లు వెతకడం ప్రారంభించారు.

సైకా ఇషాక్.. బెంగాల్‌లోని ఓ దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్, లెఫ్ట్‌హ్యాండ్ ఆర్థోడాక్స్ బౌలర్ అయిన 27 యేళ్ల ఇషాక్..టీమిండియా తరఫున ఇప్పటివరకూ ఆడలేదు. ఇండియా డి ఉమెన్, ట్రైల్ బ్లేజర్స్, బెంగాల్ అండర్ 19,బెంగాల్ అండర్ 23, ఇండియా ఎ ఉమెన్ జట్ల తరఫున ఆమె ఆడింది. 2022లో జరిగిన టి 20 ఛాలెంజ్ టవర్నమెంట్‌లో ట్రైల్ బ్లేజర్స్ తరఫున కూడా ఆమె ఆడింది. సీనియర్ ఉమెన్ టి 20లో బెంగాల్ తరఫున పంజాబ్‌తో ఆడినపుడు భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌తోపాటు యాస్తికాభాటియా వికెట్లను పడగొట్టిన రికార్డు ఆమెకుంది. 2021 డిసెంబర్ 24న ఇండియా సితో ఆడిన ఓ మ్యాచ్‌లో ఆమె తన సామర్థ్యాన్ని మొదటిసారి క్రికెట్ ప్రపంచానికి చూపింది. ఆ మ్యాచ్‌లో అమేలియా కెర్రీ, హేలీ మాథ్యూస్‌లాంటి అంతర్జాతీయ స్పిన్నర్లను కూడా ఇషాక్ ఫేడవుట్ చేసి సత్తా చాటింది. అంతేగాక, ఆ మ్యాచ్‌లో ఇషాక్ ఐదు ఫోర్లతో వేగంగా 24 పరుగులు చేసి అందరి దృష్టినీ ఆకర్షించింది. ఆ ఒక్క మ్యాచ్‌లో ప్రదర్శనతో ఇషాక్ రాత్రికి రాత్రే స్టార్‌గా అవతరించింది. ఇప్పుడు ముంబయి ఇండియన్స్ జట్టు కోసం ఆమెను రూ.10 లక్షలకు కొనుగోలు చేశారు.

# నాలుగో టెస్టుకూ ఆసీస్ కెప్టెన్ స్మితేనా..?



**అహ్మదాబాద్, మార్చి 5:** బోర్డర్..గావస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్..ఆస్ట్రేలియా జట్ల మధ్య నాలుగో టెస్ట్ ఈ నెల 9న అహ్మదాబాద్‌లో ప్రారంభం కానున్నది. ఇప్పటివరకూ జరిగిన మూడు టెస్టుల్లో.. వరుసగా రెండు టెస్టుల్లో టీమిండియా విజయం సాధించగా, ఇండోర్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో మాత్రం ఆసీస్ గెలిచింది. కాగా, నాలుగో టెస్ట్‌కు ఆసీస్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించేది ఎవరు అన్న దానిపై ఇంకా స్పష్టత రానప్పటికీ..మూడో టెస్ట్‌కు స్టాండిన్ కెప్టెన్‌గా వ్యవహరించిన స్టీవ్ స్మిత్‌పైనే మరోసారి ఆ బాధ్యత మోపనున్నట్లు భావిస్తున్నారు. ఆస్ట్రేలియా జట్టుకు రెగ్యులర్ కెప్టెన్ అయిన పాట్ కమిన్స్ రెండో టెస్ట్ తర్వాత స్వదేశానికి వెళ్లాడు. దాంతో, మూడో టెస్ట్‌కు స్మిత్ సారథ్యం వహించాడు. అనారోగ్యంతో బాధపడుతున్న తన తల్లిని చూసేందుకు కమిన్స్ సిడ్నీ వెళ్లాడు. కమిన్స్ ఇంకా అక్కడే ఉన్నాడు. దాంతో, నాలుగో టెస్ట్‌కు స్టీవ్ స్మిత్ మరోసారి స్టాండిన్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 9నుంచి 13 వరకు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో జరిగే నాలుగో టెస్ట్ కోసం ఇప్పటికే ఏర్పాట్లు సిద్ధం చేశారు.

**నాలుగో మ్యాచ్‌ని తిలకించనున్న ఇద్దరు ప్రధానులు**

తన సొంత రాష్ట్రంలో, అదీగాక తన పేరుతో నిర్మించిన స్టేడియంలో జరగనున్న మ్యాచ్‌ని తిలకించేందుకు ప్రధాని మోడీ హాజరు కానున్నట్లు చెబుతున్నారు. ఆ స్టేడియంలో ప్రధాని మోడీ.. క్రికెట్ మ్యాచ్‌ని తిలకించడం ఇదే మొదటిసారి కాగలదని కూడా అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఆయనతోపాటు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ కూడా నాలుగో మ్యాచ్‌ని తిలకించేదుకు రానున్నట్లు తెలుస్తోంది. మూడు రోజుల భారత పర్యటన కోసం మార్చి 8న ఆల్బనీస్ రానున్నారు. మార్చి 11న ఆయన భారత ప్రధాని మోడీతో కలిసి మ్యాచ్ తిలకించనున్నట్లు ఆస్ట్రేలియా ప్రభుత్వం శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. భారత, ఆస్ట్రేలియన్లకు క్రికెట్ పట్ల ఉన్న అనురక్తి, స్నేహం సుదీర్ఘమైనదని ఆ ప్రకటనలో గుర్తు చేశారు.

# రాయల్ ఛాలెంజర్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం

## 60 పరుగుల ఆధిక్యంతో గెలుపు.. 223 పరుగుల భారీ స్కోర్‌తో రికార్డు

## కెప్టెన్ మెగ్‌లానింగ్ 72, షఫాలీ వర్మ 84 పరుగులతో రాణింపు



**ముంబయి, మార్చి 5:** మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపిఎల్ 2023)లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 223 పరుగులు చేసింది. కెప్టెన్ మెగ్‌లానింగ్(43 బంతులకు 14 ఫోర్లతో 72 పరుగులు), షఫాలీ వర్మ(45 బంతులకు 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 84 పరుగులు) అర్ధ శతకాలతో జట్టును విజయ తీరాలకు చేర్చారు. ఈ భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 163 పరుగులకే పరిమితమైంది. రాయల్ జట్టులోని స్మృతి మంధాన(23 బంతులకు 5 ఫోర్లు, ఒక సిక్స్‌తో 35 పరుగులు),హీథర్ నైట్(34 పరుగులు), ఎల్లీస్ పెర్రీ(31 పరుగులు), మెగన్ స్కట్(30 పరుగులు) మాత్రమే చెప్పుకోదగిన స్కోర్ చేశారు.

ఢిల్లీ బౌలర్లలో తారా నోరీస్ ఐదు వికెట్లు, ఆలిస్ కాప్సే రెండు, శిఖాపాండే ఓ వికెట్ తీశారు. రాయల్ తరఫున బౌలింగ్‌లో హీథర్ చెప్పుకోదగిన ప్రతిభ కనబరిచింది. వరుస బౌండరీలతో విరుచుకుపడిన ఢిల్లీ బ్యాటర్లు షఫాలీ, మెగ్‌లానింగ్‌లను ఒకే ఓవర్‌లో ఔట్ చేయడం కొంత ఊరటనిచ్చింది. లానింగ్ క్లీన్‌బౌల్డ్ కాగా, షఫాలీ..వికెట్ కీపర్ రిచాఘోష్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారి పట్టింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేపట్టిన మెరిజన్నే 39 పరుగులు, జెమీమా 22 పరుగులతో రాణించారు. మొత్తమ్మీద ఢిల్లీ జట్టు 223 పరుగులతో ఓ రికార్డు నెలకొలిపింది. డబ్ల్యూపిఎల్ 2023కు సంబంధించి మొదటిరోజు 207 స్కోర్‌తో విజయం సాధించిన ముంబయి ఇండియన్స్‌కన్నా ఢిల్లీ క్యాపిటల్స్ అధిక స్కోర్ చేయడం గమనార్హం.

# విజయానికి వారెట్ బఫెట్ సూత్రాలు!

**ముంబై, ఫిబ్రవరి 5:** స్టాక్ మార్కెట్లో వారెన్ బఫెట్ అంటే తెలియని ఇన్వెస్టర్ ఉండరు. అంతటి గొప్ప వ్యక్తి, బిలియనీర్. ఆయన చెప్పే సూత్రాలను పాటిస్తూ, పెద్ద మొత్తంలో ఆర్జించే ట్రేడర్స్ ఉన్నారంటే ఆయన విలువేంటో అర్థం చేసుకోవచ్చు. యేడాదికోసారి ఇన్వెస్టర్లకు ఆయన సలహాలు ఇస్తుంటారు. ఓ లేఖ ద్వారా తన ఆలోచనలు, సూచనలను పంచుకుంటూ ఉంటారు. దానిపై మార్కెట్లో పెద్ద చర్చ నడుస్తుంది. పెట్టుబడిదారులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న వారెన్ బఫెట్ లేఖను వార్షిక నివేదికతో పాటు తన కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే విడుదల చేసింది. కోక్-కోలా, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ కంపెనీల్లో తన పెట్టుబడుల గురించి ఆయన అందులో పేర్కొన్నారు. 2.6 బిలియన్ డాలర్లను రెండు దశాబ్దాల్లో 47 బిలియన్లుగా ఎలా మార్చారో వివరించారు. 1994 ఆగస్టు నాటికి 400 మిలియన్ల కోక్-కోలా షేర్లను కొనుగోలు చేసి ఏడేళ్లు గడచినట్లు బఫెట్ చెప్పారు. అప్పటికి వాటి విలువ 1.3 బిలియన్ డాలర్లుగా ఉందని వెల్లడించారు. అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌లోనూ దాదాపు ఇదే మొత్తాన్ని పెట్టినట్లు తెలిపారు. అదే యేడాది కోక్-కోలా నుంచి 75 మిలియన్ డాలర్లను క్యాష్ డివిడెంట్ కింద అందుకున్నట్లు లేఖలో వెల్లడించారు. 2022 నాటికి ఆ డివిడెంట్ విలువ 704 మిలియన్ డాలర్లకు పెరిగినట్లు తెలిపారు. వయసు ఏ విధంగా పెరుగుతుందో అలాగే యేడాదికేడాది డివిడెండ్ కూడా పెరుగుతూ వచ్చినట్లు చెప్పారు. కేవలం తాము త్రైమాసికానికి ఒకసారి వస్తున్న ఆదాయాన్ని లెక్క వేసుకోవడం తప్ప, చేసింది ఏమీ లేదన్నారు. భవిష్యత్తులో ఈ షేర్ల విలువ ఎలా ఉంటుంది అనే విషయాన్ని పెట్టుబడి పెట్టక ముందు క్షుణ్ణంగా పరిశీలించి, విలువ పెరుగుతుందని ముందే ఊహించినట్లు వివరించారు. అమెరికన్ ఎక్స్‌ప్రెస్ విషయంలోనూ దాదాపు ఇదే విధంగా జరిగినట్లు బఫెట్ వెల్లడించారు.



1995లో దాదాపు 1.3 బిలియన్ డాలర్లతో షేర్లు కొన్నట్లు చెప్పారు. 41 మిలియన్ డాలర్ల నుంచి మొదలైన వార్షిక డివిడెండ్, 302 మిలియన్లకు పెరిగాయన్నారు. కొన్న విలువతో పోలిస్తే ఇది అంతపెద్ద మొత్తం కానప్పటికీ, స్టాక్ విలువ పెరగడంలో డివిడెండ్ల పాత్ర ఎంతో ఉందని గమనించాలని సూచించారు. ఈ సంవత్సరాంతానికి కోక్‌లో పెట్టుబడి విలువ 25 బిలియన్ డాలర్లు కాగా, అమెక్స్ విలువ 22 బిలియన్లకు చేరినట్లు పేర్కొన్నారు. వీటి నికర విలువ తన కంపెనీలో హోల్డింగ్స్‌లో దాదాపు 5శాతం ఉందని స్పష్టం చేశారు. అయితే ఇదే మొత్తాన్ని అమెక్స్, కోక్-కోలాలో కాకుండా 30యేళ్ల హై గ్రేడ్ బాండ్స్‌లో పెట్టినట్లయితే బెర్క్‌షైర్‌లో వాటి విలువ కేవలం 0.3శాతం మాత్రమే ఉండేదన్నారు. 1990లలో ఈ పని చేసి ఉంటే, 2022 నాటికి పెట్టుబడిగా పెట్టిన అదే 1.3 బిలియన్ డాలర్ల సంపద మాత్రమే మిగిలేదని చెప్పారు. అప్పటి లాగానే ఇప్పటికీ 80 మిలియన్ డాలర్ల వార్షిక ఆదాయం మాత్రమే పొందగలిగే వాడినని స్పష్టం చేశారు. కాబట్టి పెట్టుబడి పెట్టే ముందు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, షేర్ విలువ పెరుగుదలను అంచనా వేయాల్సిన అవసరంఉందని సూచించారు. అప్పుడే పెట్టిన ఇన్వెస్ట్‌మెంట్‌కు సరైన విలువ పొందవచ్చుని హితవు పలికారు.

# ఇకపై డిపాజిట్ల సేకరణ బ్యాంకులకు సవాలే

**ముంబై, మార్చి 5:** మార్జిన్లపై ఒత్తిడిపడకుండా డిపాజిట్లను సమీకరించుకోవడం బ్యాంకులకు సవాలేనని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ సంస్థ అభిప్రాయపడింది. రుణాలకు నిధుల కేటాయింపుల్లో కొత్త నమూనాకు మారుతుండడం కూడా వాటికి సవాలేనని పేర్కొంది. ఆర్థిక వ్యవస్థకు ఎంతో ముఖ్యమైన బ్యాంకింగ్ రంగంపై వచ్చే ఆర్థిక సంవత్సరానికి న్యూట్రల్ రేటింగ్ కొనసాగిస్తున్నట్లు తెలిపింది. బ్యాలన్స్ షీట్లు బలంగా ఉండడంతోపాటు రుణాలకు వ్యవస్థలో అధిక డిమాండ్, వడ్డీరేట్లలో స్థిరత్వంతో, 2023-24లో బ్యాంకుల ఆర్థిక కొలమానాలు మెరుగుపడతాయని అంచనా వేసింది. డిపాజిట్లలో వృద్ధి వచ్చేఆర్థిక సంవత్సరంలో 9-11 శాతం మధ్య ఉంటుందని పేర్కొంది. పోటీ వాతావరణంలో డిపాజిట్ల రేట్లను సవరించడం కొనసాగుతూనే ఉంటుందని, 2022 మార్చి నుంచి బ్యాంకులు రూ.5లక్షల కోట్ల నగదు లభ్యతను సాధించాయని తెలిపిది. 2022 డిసెంబరు నాటికి బ్యాంకింగ్ రంగంలో రుణాల వృద్ధి 18.8 శాతంగా ఉందని, కానీ డిపాజిట్లలో వృద్ధి 11.8శాతంగానే ఉండడం, నిధుల అవసరాలను తెలియచేస్తోందని పేర్కొంది. రుణాల వృద్ధి కంటే, డిపాజిట్ల రాక తక్కువగా ఉండడంతో, ఇది రేట్ల పెరుగుదలకు దారితీస్తుందని అంచనా వేసింది. ఆర్‌బిఐ రేట్ల సవరణతో అటు డిపాజిట్లు, ఇటు రుణాలపైనా 2శాతం మేరకు బ్యాంకులు పెంపును అమలు చేసినట్లు తెలిపింది. గతేడాది మే నుంచి ఆర్‌బిఐ రెపోరేటును 2.5శాతం మేర బ్యాంకులు పెంపును అమలు చేసినట్లు తెలిపింది. గతేడాది మే నుంచి ఆర్‌బిఐ రెపోరేటును 2.5శాతం మేర పెంచడం విదితమే. బ్యాంకులు తమ రుణ వితరణ డిమాండ్‌ను చేరుకునేందుకు అవి హోల్‌సేల్ డిపాజిట్లు, బల్క్ డిపాజిట్లపై ఆధారపడుతున్నట్లు వెల్లడించింది. సూక్ష్మ రుణ సంస్థలు కరోనా సమయంలో తగిలిన గట్టి ఎదురుదెబ్బ నుంచి బయటకు వచ్చాయని, ఇండియా రేటింగ్స్ మరో నివేదికలో పేర్కొంది. అయితే రానున్న 12-18 నెలల కాలంలో సూక్ష్మ రుణ పరిశ్రమ ముందు రెండు కీలక రిస్కులు ఉన్నట్లు ఇండియా రేటింగ్స్ నివేదిక తెలిపింది. ఇందులో ఒకటి ద్రవ్యోల్బణం కాగా, రెండవది ఎన్నికలకు సంబంధించి పరిణామాలని తెలిపింది. అయితే హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలకు గడ్డుకాలం ఎదురైంది. పెరుగుతున్న వడ్డీరేట్లు, ప్రాపర్టీ ధరలు గృహాల అందుబాటుపై ప్రభావం చూపిస్తోందఇ. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరంలో హెచ్‌డిఎఫ్‌సిల రుణాల వృద్ధి కొత తగ్గి 12.3 శాతానికి పరిమితం అవుతుందని ఇండియా రేటింగ్స్ తెలిపింది. ఇందుకు సంబంధించి ఓ నివేదికను విడుదలచేసింది. ఈ అంశాలకు తోడు పెరుగుతున్న ద్రవ్యోల్బణం కూడా రుణ గ్రహీతల నగదు ప్రవాహంపై ప్రభావం చూపిస్తున్నట్లు పేర్కొంది.

# రూ.5,700 కోట్ల నిధుల సేకరణకు గ్రీన్‌కో

**న్యూఢిల్లీ, మార్చి 5:** పునరుత్పాదక ఇంధన వనరుల రంగంలో ఉన్న హైదరాబాద్ కంపెనీ గ్రీన్‌కో రూ.5,700 కోట్ల నిధులను సమీకరించింది. సింగపూర్‌కు చెందిన జిఐసి, జపాన్ కంపెనీ ఒరిక్స్ కార్పొరేషన్, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీతో పాటు (ఎడిఐఎ) సంస్థ వ్యవస్థాపకులు అనిల్ చలమలశెట్టి, మహేష్ కొల్లి ఈ మొత్తాన్ని సమకూర్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ఈక్విటీ నిధులను 25 గిగావాట్అవర్ కంటే అధిక నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉండే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌లకు ఉపయోగిస్తామని గ్రీన్‌కో గ్రూప్ జెఎండి మహేష్ కొల్లి వెల్లడించారు. తాజాగా అందుకున్న పెట్టుబడిలో జిఐసి 51శాతం, ఒరిక్స్ 16, ఎడిఐఎ14, వ్యవస్థాపకులు 13శాతం సమకూరినట్లు తెలిపారు. పునరుత్పాదక ఇంధన వనరుల రంగంలో ప్రముఖ సంస్థల్లో ఒకటైన గ్రీన్‌కో గ్రూప్ ఖాతాలో భారత్ 15 రాష్ట్రాల్లో 7.5 గిగావాట్ల సామర్థ్యం గల సౌర, పవన, జల విద్యుత్ ప్రాజెక్టులు ఉన్నాయి.




# వాణిజ్యం

# 5 లక్షలపైన చెక్కులకు రీ-వెరిఫికేషన్ తప్పనిసరి: పిఎన్‌బి


**న్యూఢిల్లీ, మార్చి 5:** చెక్కులకు సంబంధించిన మోసాల నుంచి వినియోగదారులను రక్షించేందుకుగానూ ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి) రూ.5 లక్షల కంటే ఎక్కువ విలువైన మొత్తాల చెక్కులకు చెల్లింపులు చేసేందుకు, సదరు చెక్ ఇచ్చిన వ్యక్తి నుంచి కీలక వివరాల పునఃధ్రువీకరణ తప్పనిసరిఅని పిఎన్‌బి తెలిపింది. పాజిటివ్ పే సిస్టమ్ (పిపిఎస్)లో భాగంగా ఏప్రిల్ 5 నుంచి ఇది అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. అధిక విలువ కలిగిన చెక్కుల విషయంలో మోసాలు జరగకుండా బ్యాంకు ఖాతాదారులను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకు వెల్లడించింది. పిపిఎస్ సదుపాయాన్ని ఉపయోగించుకోవడంలో తుది నిర్ణయం ఖాతాదారుదే ఉంటుంది. కానీ రూ.5 లక్షలు లేదా అంతకు మించి విలువున్న చెక్కులకు పిపిఎస్ తప్పనిసరి చేయడంపై బ్యాంకులు నిర్ణయం తీసుకోవచ్చని ఆర్‌బిఐ మార్గదర్శకాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగానే గతేడాది మార్చిలో పిఎన్‌బి రూ.10 లక్షల కంటే ఎక్కువ విలువైన చెక్కులకు పిపిఎస్ విధానం తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా దీన్ని రూ.5 లక్షల కుపైగా చెక్కులకు అమలు చేస్తున్నట్లు తెలిపింది. ఈ విధానం వల్ల చెక్కుల చెల్లింపుల కోసం వినియోగదారులు బ్యాంకు అకౌంట్, చెక్‌నంబర్లు, చెక్‌ఆల్ఫా కోడ్, ఇష్యూ తేదీ, విలువ మొత్తం, ఎవరికి చెల్లింపులు చేయాలో సదరు వ్యక్తి పేరు వంటి వివరాలను తెలియచేయాలి. చెక్ క్లియరింగ్ కోసం పంపడానికి 24 గంటల ముందుగా ఈ వివరాలను బ్యాంకుకు తెలియచేయాల్సిఉంటుంది. ఇంటర్నెట్, మొబైల్, ఎస్‌ఎంఎస్ బ్యాంకింగ్,




లేదా అకౌంట్ ఉన్న బ్రాంచ్ ద్వారా వివరాలు ఇవ్వొచ్చు. ఎన్‌పిసిఐ రూపొందించిన ఈ పిపిఎస్ విధానం ద్వారా అధిక విలువైన చెక్ వివరాలను పునః ధృవీకరణ చేయడం ద్వారా బ్యాంకులు తమ వద్ద ఉన్న వివరాలతో సరిపోల్చుకున్న తర్వాతే చెక్ క్లియర్ చేసి చెల్లింపులు చేస్తాయి.

# ఆటోమొబైల్స్‌కు తీరని చిప్ సమస్యలు

**న్యూఢిల్లీ, మార్చి 5:** కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో వాహనాల పరిశ్రమకు మొదలైన సెమీ కండక్టర్ల కష్టాలు ఇంకా పూర్తిగా తీరలేదు. గతంతో పోలిస్తే తీవ్రత కొంత తగ్గినా ఇప్పటికీ చిప్‌ల కొరత వెన్నాడుతూనే ఉంది. దీంతో ఆర్డర్లు పుష్కలంగా ఉన్నా ఆటోమొబైల్ కంపెనీలు ఉత్పత్తిని పెంచుకోలేకపోతున్నాయి. ఫలితంగా పెండింగ్ ఆర్డర్లు పేరుకుపోతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక ఫలితాల వెల్లడి సందర్భంగా ఆటోమొబైల్ కంపెనీలు దాదాపుగా ఇవే విషయాలను ప్రస్తావించాయి. రెండో త్రైమాసికంతో పోలిస్తే మూడో త్రైమాసికంలో పరికరాల సరఫరాపరమైన సమస్య స్వల్పంగా పెరిగిందని మారుతీ సుజుకి ఇండియా (ఎంఎస్‌ఐఎల్) పేర్కొంది. మూడవ త్రైమాసికంలో దాదాపు 46వేల వాహనాలను ఉత్పత్తి చేయలేకపోయినట్లు తెలిపింది. ఎలక్ట్రానిక్ పరికరాల లభ్యతపై స్పష్టత లేకపోవడంతో ఉత్పత్తి ప్రణాళికలు వేసుకోవడం సవాలుగా మారిందని ఎంఎస్‌ఐఎల్ వివరించింది. దీనితో మూడు త్రైమాసికం ఆఖరు నాటికి 3,63,000 వాహనాల ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయ,ఇ వీటిలో 1,19,000 ఆర్డర్లు ఇటీవల ప్రవేశపెట్టిన మోడల్స్‌వే ఉన్నట్లు కంపెనీ పేర్కొంది. ఎంఅండ్‌ఎం కూడా దాదాపు ఇదే పరిస్థితి ఎదుర్కొంటోంది. కొత్తగా ఎలక్ట్రిక్‌వాహనాల తయారీ కోసం తెలంగాణ, మహారాష్ట్రలో దాదాపు రూ.11 వేల కోట్లతో పెట్టుబడి ప్రణాళికలను ప్రకటించినప్పటికీ ప్రస్తుతమున్న ప్లాంట్ల సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థల్లో ఆటంకాలే ఇందుకు కారణమని కంపెనీ ఈడీ రాజేశ్ జెజూరికర్ వెల్లడించారు. స్కార్పియో, ఎక్స్‌యుపి 700 వంటి వాహనాల తయారీలో దాదాపు 200 రకాల సెమీకండక్టర్ చిప్స్ అవసరమవుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఎంఅండ్‌ఎం వద్ద 2,66,000 వాహనాలకు ఆర్డర్లు ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.